**మంచిమాట**

తన ధన నష్టాన్ని,
తన మానసిక దురవస్థను,
తన ఇంట్లోని కలహాల్ని,
తనకు జరిగిన మోసాన్ని,
తాను పొందిన
అవమానాన్ని... నలుగురికీ
తెలియనివ్వకపోవడం
వివేకి లక్షణం.



నిజాల నిగ్గు తేల్చే

# చర్చ

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155



తెలంగాణ , సంపుటి : 28 సంచిక : 71 శనివారం, డిసెంబర్ 06, 2025 , పేజీలు - 12 వెల : 2/-


## భారత్,రష్యాల శాంతిమార్గం



- భారత్ ఎల్లప్పుడూ శాంతిపక్షమే
- దైత్యంతోనే రష్యా, ఉక్రెయిన్‌లు విభేదాల పరిష్కారం
- పుతిన్‌తో భేటీలో ప్రధాని మోడీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ,డిసెంబర్ 5 : శాంతిపక్షానే భారత్ నిలుస్తుందని, ఉక్రెయిన్ సంక్షోభాన్ని శాంతియుతంగా, చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు సహకరిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్ తో శుక్రవారం జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ప్రధాని పాల్గొన్నారు. మిగతా2లో...

## భారత్‌తో బంధం మరింత బలోపేతం

- భారత్-రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం
- ఇరుదేశాల మధ్య మరింత వాణిజ్య సహకారం
- అమెరికా ఆంక్షలు ఉన్నా చమురు రవాణా ఆగదు
- అణువిద్యుత్ తదితర రంగాల్లో సహకారం కొనసాగిస్తాం
- ఉగ్రవాదంపై పోరులో భారత్‌తో కలసి నడుస్తాం
- ఉక్రెయిన్‌తో యుద్ధంపై మోడీ సూచనలు స్వాగతిస్తున్నాం
- మోడీతో భేటీలో సంయుక్త మీడియా సమావేశంలో పుతిన్



2లో

## రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించిన ఆర్బీఐ



న్యూఢిల్లీ:డిసెంబర్ 5 : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇవాళ కీలక ప్రకటన చేసింది. రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. 5.5 శాతం నుంచి 5.25 శాతానికి రెపో రేటు తగ్గించారు. మూడు రోజుల పాటు సాగిన మానిటరీ పాలసీ కమిటీ మీటింగ్‌లో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. రెపో రేటు తగ్గింపు అంశాన్ని ఆయన ఇవాళ ప్రకటించారు. రెపో రేటు తగ్గించడం వల్ల .. మరింత చౌకగా రుణాలు పొందే అవకాశం ఉంటుంది. జూన్‌లో జరిగిన ఎంపీసీ మీటింగ్‌లో రెపో రేటును 6 శాతం నుంచి 5.5 శాతానికి తగ్గించారు.

## రాష్ట్రం కోసం ఎన్ని సార్లయినా ఢిల్లీ వెళతా...

- ప్రధానిని, కేంద్రమంత్రులను కలుస్తూనే ఉంటా... ● నిధులు, అనుమతుల కోసం సిఎంగా నా బాధ్యత
- నాకు ఓపిక ఉంది..కొట్లాడే దమ్ముంది ● నర్సంపేట సభలో సిఎం సంచలన వ్యాఖ్యలు



వరంగల్,డిసెంబర్ 5 : ఢిల్లీ పర్యటనలు, ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులను కలవడంపై ప్రతిపక్ష బీఆర్ఎస్ చేస్తోన్న విమర్శలను సీఎం రేవంత్ రెడ్డి గట్టిగా తిప్పికొట్టారు. సిఎంగా ఢిల్లీ వెళ్లి ప్రధానిని, మంత్రులను కలవడం ధర్మమని అన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా. ఎవరితోనైనా కొట్లాడుతా.. ఢిల్లీనైనా ఢీ కొడుతా. నిధులు తీసుకొస్తా. అడగాడనికి వెనుకాడను. రాకపోతే కొట్లాడటానికి అసలే భయపడను. కావలసిన నిధులు, రావలసిన అనుమతుల కోసం ప్రధానమంత్రి, కేంద్ర మంత్రుల వద్దకు వెళ్లి అడగడం ముఖ్యమంత్రిగా నా బాధ్యత అన్నారు. ఒకటికి వంద సార్లు తిరుగుతా. నాకు ఓపిక ఉంది. వయసుంది. విషయాన్ని వివరించే కనీస పరిజ్ఞానం నాకుందని సిఎం రేవంత్ అన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం వరంగల్ జిల్లా నర్సంపేట బహిరంగ సభలో మిగతా2లో...

## ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మా లక్ష్యం

- అర్బన్ ఏరియాల్లో కూడా బహుళ అంతస్థుల నివాసాలు
- హెల్త్ పాలసీపై కెటిఆర్‌వి అర్థం లేని విమర్శలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి



హైదరాబాద్,డిసెంబర్ 5 : తమ ప్రభుత్వం వచ్చాక పేదలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల అంశంపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు కేటాయించే బాధ్యత తీసుకున్నట్లు పేర్కొన్నారు. వచ్చే మూడేళ్లలో అర్బన్ ప్రాంతాల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం. ఇక్కడ జీ ప్లస్ త్రీ, జీ ప్లస్ ఫోర్ విధానంలో నిర్మిస్తాం. మధ్యతరగతి వర్గాలకూ మంజూరయ్యేలా చర్యలు చేపట్టాం. ప్రస్తుతం 3.82 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని పొంగులేటి తెలిపారు. రాష్ట్రంలో మూడు లక్షల ఇందిరమ్మ ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. త్వరలో లక్ష ఇళ్ల గృహప్రవేశానికి సిద్ధం అవుతాయని మిగతా2లో...

## హెల్త్ పాలసీపై తెలంగాణ హైకోర్టులో విచారణ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ



హైదరాబాద్,డిసెంబర్ 5 : హెల్త్ పాలసీపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. హెల్త్ పాలసీపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పిటిషన్లు దాఖలు చేశారు. 9,292 ఎకరాల మిగతా2లో...



## కొలిక్కి వస్తున్న ఇండిగో వ్యవహారం

పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు

న్యూఢిల్లీ,డిసెంబర్ 5 : ఇండిగో విమానాల సర్వీసుల రద్దు వ్యవహారం కొలిక్కి వస్తోందని పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. గత రెండు రోజులుగా రద్దయిన సర్వీసులు క్లియర్ మిగతా2లో...

## చంద్రబాబును కలిసిన మంత్రి కోమటిరెడ్డి

- గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వాన పత్రిక అందచేత



2లో



## కెసిఆర్‌తో ఏకగ్రీవ సర్పంచ్‌ల భేటీ

మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే అని వ్యాఖ్య

గజ్వేల్,డిసెంబర్ 5 :తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల జోష్ ఊపందుకుంది. తొలి విడత పోలింగ్ ఈ నెల 11న జరుగనున్నది. అయితే పలు గ్రామాల్లోని ప్రజలు తమ గ్రామం అభివృద్ధే లక్ష్యంగా సర్పంచ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్నారు. ఈ క్రమంలో ఎర్రవల్లి, నర్సన్నపేట గ్రామ పంచాయతీలకు సర్పంచ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ మిగతా2లో...

## విజయం ఇక లాంఛనమే...!

- ఏటూరు నాగారం ప్రజల గుండెల్లో
- వికసించిన గులాబీల పరిమళం ...
- ములుగు జిల్లా కు గుండె కాయ లాంటి స్థానం ఏటూరు నాగారం...
- ఉంగరం గుర్తుకు పెద్ద ఎత్తున ఓట్లు పడనున్నవి.
- వారి కుటుంబానికి గతం నుండే ప్రజాసేవ ట్యాగ్ లైన్
- కాకుల మర్రి శ్రీలతకు కానుంది లైఫ్ లైన్‌లి
- భర్త అడుగుజాడల్లోనే నడుస్తున్న శ్రీలత, ఆమెకు పెద్ద ఎత్తున ప్రజా ఆశీర్వాదం...
- అడుగడుగునా జన నీరాజనం...



వివరాలు 8లో

# భారత్,రష్యాల శాంతిమార్గం

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం ప్రధాని మాట్లాడుతూ, దేశాల సంక్షేమం శాంతి మార్గంలోనే ఉందని, దౌత్యం ద్వారానే రష్యా, ఉక్రెయిన్‌లు విభేదాలను పరిష్కరించుకుంటారనే నమ్మకం తనకు ఉందని చెప్పారు. భారత్, రష్యా కలిసి ప్రపంచాన్ని శాంతి మార్గంలో నడిపిద్దామని పుతిన్‌తో అన్నారు. ఉక్రెయిన్ సంక్షోభం మొదలైనప్పటి నుంచి పుతిన్ ప్రభుత్వం భారత్‌పై విశ్వాసం ఉంచి ప్రతి విషయాన్ని తమతో పంచుకుందని మోదీ అన్నారు. ఇరుదేశాల మధ్య నమ్మకం అనేది గొప్ప బలమని, ఇదే విషయాన్ని తాము పదేపదే చెబుతూ వచ్చామని, ప్రపంచానికి కూడా తెలియజేశామని అన్నారు. ఇటీవల కాలంలో గ్లోబల్ నేతలతో తాను ఎప్పుడు మాట్లాడినా ఇండియా తటస్థం కాదనీ, ఇండియాకు స్పష్టమైన వైఖరి ఉందని, శాంతియుతంగా జరిగే ఏ పరిష్కారానికైనా తమ మద్దతు ఉంటుందని చాలా స్పష్టంగా చెప్పామని మోదీ తెలిపారు. భారత్-రష్యా మధ్య భాగస్వామ్యానికి ఇంధన భద్రత అనేది బలమైన స్తంభం వంటిందని, పరస్పర లాభదాయక సహకారాన్ని తాము కొనసాగిస్తామని మోదీ చెప్పారు. సివిల్ న్యూక్లియర్ ఎనర్జీలో తమ భాగస్వామ్యం దశాబ్దాల నాటిదని, క్రిటికల్ మినిరల్స్ అంశంలోనూ పరస్పర సహకారం తప్పనిసరని అన్నారు. ఆర్థిక సహకారం పెంపునకు విజన్ 2023 డాక్యుమెంట్‌పై ఉభయదేశాలు సంతకం చేసినట్టు చెప్పారు. ఇండియా-రష్యా బిజినెస్ ఫోరంలోనూ ఈరోజు తామిరువురూ పాల్గొంటామని, ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాలను పటిష్టం చేసేందుకు ఇది వేదిక అవుతుందని తాము బలంగా నమ్ముతున్నామని చెప్పారు. కాగా, ఉక్రెయిన్‌తో శాంతియుత పరిష్కారానికి తాము పని చేస్తున్నట్టు పుతిన్ కూడా ప్రధాని మోదీకి తెలిపారు. కాగా, దీనికి ముందు పుతిన్‌కు రాష్ట్రపతి భవన్‌లో ఘన స్వాగతం పలికారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. తన పర్యటనలో భాగంగా రాజ్‌ఘాట్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి పుతిన్ నివాళులర్పించారు. మోడ్రన్ ఇండియా వ్యవస్థాపకుల్లో ఒకరిగా, గొప్ప ఫిలాసఫర్‌గా, మానవతావాదిగా మహాత్మాగాంధీ నిలిచారని, ప్రపంచ శాంతికి ఎనలేని కృషి చేశారని పుతిన్ అక్కడి విజిటర్స్ బుక్‌లో రాశారు. స్వేచ్ఛ, మంచితనం, మానవత్వంపై మహాత్మాగాంధీ ఆలోచన నేటికీ నిత్య నూతనమని గుర్తుచేసుకున్నారు.

# భారత్‌తో బంధం మరింత బలోపేతం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 5 :** టెర్రరిజా నికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో భారత్‌తో కలిసి నడుస్తామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. టెర్రరిజాన్ని పూర్తిగా నాశనం చేసేందుకు భారత్‌కు అండగా ఉంటామని స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ద్వైపాక్షిక శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ, పుతిన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ.. 'మోదీతో నిర్మాణాత్మక చర్చలు జరిగాయి. భారత్ ఆతిథ్యం ఎంతో సంతోషాన్నిచ్చింది. అనేక అంశాల్లో ఇరుదేశాల మధ్య అవగాహన కుదిరింది. విభిన్న అం శాలపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నాం. భారత్-రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం జరిగింది. ఇరుదేశాల మధ్య ట్రేడ్ మరింత పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆయిల్ సహా అన్ని రంగాల్లో సహకారం అందిస్తాం. ఉమ్మడి ప్రాజెక్టులు, సాంకేతిక అంశాల్లో పరస్పర సహకారం ఉంటుంది. సొంత కరెన్సీల్లో ఇరుదేశాల మధ్య వాణిజ్యం జరుగుతోంది. కొడంకుళం అణువిద్యుత్ ప్రాజెక్టుకు సహకరిస్తాం. విద్యుత్ రంగంలో ఖర్చు తగ్గింపునకు సాయం అందిస్తాం. భారత్‌తో కీలక ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. భారత్‌కు నిరంతరంగా ఇంధనాన్ని సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నాం' అని అన్నారు. భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందని అధ్యక్షుడు పుతిన్ తెలిపారు. వచ్చే ఏడాది భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందన్నారు. భారత్‌కు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తామన్నారు. ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ఆపటానికి ప్రధాని మోదీ ఎంతో ప్రయత్నిస్తున్నారని చెప్పారు. యుద్ధం ఆపే ప్లాన్ గురించి తనకు వివరించి చెప్పారని అన్నారు. అమెరికా లాంటి దేశాల నుంచి వాణిజ్య ఒత్తిడులు ఎదురైతున్నప్పటికీ .. భారత్- రష్యా మధ్య ఇంధన సరఫరా కొనసాగుతుందని స్పష్టం చేశారు. అంతే కాకుండా భారత్-రష్యా క్రమంగా చెల్లింపుల కోసం తమ జాతీయ కరెన్సీలను ఉపయోగించే దిశగా కదులుతున్నాయని.. దాదాపు 96 శాతం వాణిజ్య చెల్లింపులు జాతీయ కరెన్సీలలోనే జరుగుతున్నాయన్నారు. మీడియా సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ఉగ్రవాదంపై పోరుకు భారత్- రష్యా కలిసి నడుస్తాయన్నారు. ఇటీవల పహల్గాంలో జరిగిన దాడికి, గతేడాది రష్యా రాజధాని మాస్కో లోని క్రాకస్ సిటీ కాన్సర్ట్ హాల్‌లో జరిగిన దాడికి మూల కారణం ఉగ్రవాదమేనని అన్నారు. మానవత్వ విలువలపై చేస్తున్న ఈ ప్రత్యక్ష దాడులకు వ్యతిరేకంగా ఉగ్రవాదంపై పోరుకు ఇరుదేశాలు ఏకమైనట్లు తెలిపారు. భారత్, రష్యా, యూఎన్, జీ20, బ్రిక్స్ వేదికలు సన్నిహిత సహకారాన్ని కలిగి ఉన్నాయని.. ఈ వేదికలన్నింటిలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సహకారాన్ని కొనసాగిస్తామన్నారు.

# రాష్ట్రం కోసం ఎన్ని సార్లయినా ఢిల్లీ వెళతా...

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి మాట్లాడారు. కాకతీయ కాలం నుంచి ప్రపంచానికి పోరాట పంథాను చాటిచెప్పిన వరంగల్ గడ్డ, సమ్మక్క-సారలమ్మ, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, దాశరథి కృష్ణమాచార్యులు, కాళోజీ నారాయణ రావు, పీవీ నర్సింహరావు నుంచి తెలంగాణ మలిదశ ఉద్యమానికి నాయకత్వం వహించిన ప్రొ జయశంకర్ ప్రజా ప్రభుత్వానికి స్ఫూర్తిగా నిలుస్తారు. వారి స్ఫూర్తిగానే ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. నిరుపేదలు, దళిత, గిరిజన, ఆదివాసీ, మైనారిటీ పిల్లలు చదువుకుంటేనే భవిష్యత్తు ఉంటుంది. అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన చదువులు అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. తాతముత్తాల కాలం పది తరాలుగా వృత్తులు చేసుకుంటూ వచ్చినా బతుకులు మారలేదు. చదువొక్కటే మన బతుకుల్లో మార్పు తీసుకొస్తుంది. నిలబెడుతుంది. ప్రపంచంతో పోటీ పడేలా చేస్తుంది. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అనేక సామాజిక అంశాలను పరిగణలోకి తీసుకుని.. ఒకవైపు రైతులు, మరోవైపు మహిళలు, ఇంకోవైపు యువత కోసం కార్యక్రమాలు చేపట్టింది. యువత కోసం ఉద్యోగ నియాకాలు చేపట్టాం. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది లోపే 61 వేల ఉద్యోగాలిచ్చాం. ఇంకా 40 వేల ఉద్యోగాలిచ్చే ప్రక్రియ మొదలవుతుంది. అభివృద్ధిపథంలో సాగాలంటే ఎడ్యుకేషన్,ఇరిగేషన్,కమ్యునికేషన్ అత్యంత కీలకమని, ఆయా రంగాల్లో లక్ష్యాలను సాధించడానికి ఈ నెల 8, 9, తేదీల్లో ప్రపంచ స్థాయిలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నాం అని వివరించారు. హైదరాబాద్‌తో సమంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలి. పక్క రాష్ట్రాల్లో నాలుగైదు విమానాశ్రయాలుంటే, తెలంగాణలో ఒక్కటి మాత్రమే ఉంది. పదేండ్లలో వీటి గురించి పట్టించుకోలేదు. కనీసం రోడ్లు వేయలేదు. డిసెంబర్ ఆఖరునాటికి భూసేకరణ పూర్తి చేసి మార్చి 31 లోపు వరంగల్ విమానాశ్రయ పనులు ప్రారంభిస్తాం అన్నారు. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన సమ్మక్క, సారలమ్మ మందిరం అద్భుతంగా నిర్మాణమవుతోందని, అదే తరహాలో వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం. తాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం అన్నారు. రాష్ట్రంలో ప్రతి మారుమూల తండాకు రోడ్డు కనెక్టివిటీ ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, రాష్ట్రంలో ఏ గ్రామానికీ రోడ్డు లేదన్న మాట వినదలచుకోలేదని అన్నారు. రోడ్లు, భవనాల శాఖ, పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో 20 వేల కోట్లు వెచ్చించి రోడ్లు నిర్మిస్తున్నాం. ప్రతి గూడెం నుంచి మండల కేంద్రానికి, ప్రతి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి రెండు వరుసలు, జిల్లా కేంద్రం నుంచి రాజధానికి నాలుగు వరుసల రోడ్లు వేస్తున్నాం. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో మహిళాభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాం. ఉచిత బస్సు సౌకర్యం, సంఘాలకు వడ్డీ లేని రుణాలు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఉత్పత్తుల విక్రయానికి శిల్పారామంలో ఇందిరా మహిళా శక్తి బజార్, బస్సులకు యజమానులుగా.. ఇలా అనేక పథకాలు అమలు చేస్తున్నాం అన్నారు. ఇంటి ఆడబిడ్డకు చీరె పెట్టడం ఒక సంప్రదాయం. ఇంట్లో సొంత సోదరుడి తరహాలో ప్రతి ఏటా సారె పండుగ చేసుకోవాలని గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది ఆడబిడ్డలకు చీర అందిస్తున్నాం. రాష్ట్రంలో 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఆడబిడ్డకు చీరె చేరాలి. రాష్ట్రంలో ఏ ఒక్క ఆడబిడ్డ కూడా నాకు చీర రాలేదని అనొద్దు. గ్రామీణ ప్రాంతాల్లో పూర్తయ్యాక, మార్చిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణ, మున్సిపాలిటీల్లో చీరె అందజేస్తాం. ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తోందన్నారు.

# ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మా లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మూడు లక్షల ఇళ్లకు గృహప్రవేశం పూర్తి అవుతుందని వివరించారు. వచ్చే ఏప్రిల్ నాటికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం అవుతుందని చెప్పుకొచ్చారు. కోర్ అర్బన్ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం కూడా ప్రణాళిక సిద్ధమైందని వెల్లడించారు. గ్రౌండ్ ప్లస్ ఫోర్ బిల్డింగ్ నిర్మించి పేదలకు ఇచ్చే ప్రణాళికలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. త్వరలో అర్బన్ ప్రణాళిక ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఓ ఆర్ ఆర్‌కు ఆనుకుని నలువైపులా ఉన్న స్థలాల్లో ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఒక్కో చోట 10వేల ఇళ్లు నిర్మించి నో ప్రాఫిట్, నో లాస్ కింద మధ్యతరగతి ప్రజలకు ఇస్తామని వివరించారు. గ్లోబల్ సమ్మిట్‌లో ప్రణాళికలు ప్రకటిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గగత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ శాఖను నిర్వీర్యం చేసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హౌసింగ్ శాఖను తిరిగి తాము బలోపేతం చేశామని వివరించారు. గతంలో నిర్మించి మధ్యలో వదిలేసిన ఇళ్లకు కూడా ఇందిరమ్మ పథకం వర్తింపజేయాలని తాము ఆలోచిస్తున్నామని చెప్పుకొచ్చారు. రూరల్‌లో, అర్బన్‌లో ఇళ్ల స్థలం లేని నిరుపేదలకు కూడా త్వరలో శుభవార్త చెబుతామని పేర్కొన్నారు. ఒక విడతలోనే ఇళ్లు ఇచ్చి తాము చేతులు దులుపుకోమని చెప్పుకొచ్చారు. హిల్ట్‌పాలసీ పై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. హిల్ట్ పాలసీపై కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ అధికారంలోకి వస్తే హిల్ట్ పాలసీ రద్దు చేస్తామని అంటున్నారని... నోటికొచ్చినట్లుగా కేటీఆర్ మాట్లాడటం సరికాదని హితవు పలికారు. బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ అని.. వారి హయాంలో ఇష్టం వచ్చినట్లుగా చేశారని ఫైర్ అయ్యారు. తమ ప్రభుత్వం చాలా వినూత్న నిర్ణయాలు తీసుకుంటుందని.. కేసీఆర్ హయాంలో లాగా తాము చేయమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

# వివిధ రాష్ట్రాల్లో మంత్రుల పర్యటన

**గ్లోబల్ సమ్మిట్ ఆహ్వాన పత్రికలు అందచేత**

**హైదరాబాద్,డిసెంబర్ 5 :** ఈనెల 8,9 తేదీల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్-2047 గ్లోబల్ సమ్మిట్ కు హాజరవ్వాలని వివిధ రాష్ట్రాల్లో పర్యటించిన మంత్రులు ఆయా సిఎంలకు ఆహ్వానాలు అందించారు. డిప్యూటి సిఎం జా÷-ఖండ్ సిఎంను ఆహ్వానించారు. అలాగే జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను, తమిళనాడు సిఎం స్టాలిన్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా ఆహ్వానించారు. న్యూఢిల్లీలోని జమ్ముకశ్మీర్ హౌస్‌లో సీఎం ఒమర్ అబ్దుల్లాను శుక్రవారం మంత్రి ఉత్తమ్ కలిశారు. ఈ భేటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ముద్రించిన ఆహ్వాన పత్రికను జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాకు ఉత్తమ్ కుమార్ రెడ్డి అందజేశారు. అలాగే స్టాలన్‌కు కూడా పత్రికను అందించారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వృద్ధి లక్ష్యంగా తెలంగాణ భవిష్యత్తు సంకల్పంతో ముందుకు సాగుతుందని వివరించారు. దీనికి అనుగుణంగా అన్ని రంగాల వృద్ధి లక్ష్యాలు, అనుసరించే భవిష్యత్తు ప్రణాళికలను విశ్లేషించేలా తెలంగాణ రైజింగ్?-2047 విజన్? డాక్యుమెంట్ ను రూపొందించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. నీతి అయోగ్ సలహాలు సూచనలతో పాటు..

# హిల్ట్ పాలసీపై తెలంగాణ హైకోర్టులో విచారణ

(మొదటి పేజీ తరువాయి)

భూ కేటాయింపుల విషయంలో రూపొందించిన జీఓ నిబంధనలకు విరుద్ధంగా ఉందని హైకోర్టుకు ఆయన తెలిపారు. దీనిపై సీబీఐ లేదా ఈడీ దర్యాప్తు చేయించాలని పిటిషనర్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు ఉన్న రికార్డులను సీజ్ చేసి ఫోరెన్సిక్ ఆడిట్ చేయించాలని కోర్టుకు విన్నవించారు. పిటిషనర్ వాదనలు విన్న ధర్మాసనం.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. వెంటనే రిప్లై్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 29వ తేదీకి వాయిదా వేసింది హైకోర్టు.

# కొలిక్కి వస్తున్న ఇండిగో వ్యవహారం

(మొదటి పేజీ తరువాయి)

అయ్యాయని వెల్లడించారు. నేటి నుంచి ఎయిర్‌పోర్టుల్లో సాధారణ కార్యకలాపాలు ప్రారంభమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రద్దీ లేదా వేచి ఉండే పరిస్థితి ఉండదని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. వెంటనే మొదలుపెట్టగలిగే అన్ని కార్యకలాపాలను ప్రారంభించాలని ఇండిగోను ఆదేశించామని తెలిపారు. పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకురావడం తమ తక్షణ కర్తవ్యమని మంత్రి తెలిపారు. ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.్ల÷÷-లట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్ నిబంధనలు, షెడ్యూలింగ్ నెట్‌వర్క్‌ను తాము నిశితంగా పరిశీలిస్తున్నామన్నారు. అన్ని విమానయాన సంస్థలు నిబంధనలు సరిగా పాటిస్తున్నాయో, లేదో నిర్ధారిస్తామని తెలిపారు. ఈ మొత్తం వ్యవహారంలో ఎక్కడ, ఎలా తప్పు జరిగిందో తెలుసుకోవడానికి ఒక విచారణ కమిటీని ఏర్పాటు చేశామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. బాధ్యులైన వారిపై తప్పకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లలు, వృద్ధులు, పాలిచ్చే తల్లులు, వికలాంగులకు విమానయానంలో ప్రాధాన్యం ఇవ్వాలని అన్ని ఎయిర్‌పోర్ట్, ఎయిర్‌లైన్ ఆపరేటర్లను ఆదేశించినట్లు పేర్కొన్నారు.

# చంద్రబాబును కలిసిన మంత్రి కోమటిరెడ్డి

**అమరావతి,డిసెంబర్ 5 :** చంద్రబాబు విజన్‌కి తగ్గట్టు అమరావతి ఫ్యూచరిస్టిక్ క్యాపిటల్‌గా అభివృద్ధి చెందుతోందని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆహ్వానించేందుకు ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చిన కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. పవన్ కల్యాణ్‌పై అప్పటి పరిస్థితుల మేరకు వ్యాఖ్యలు చేశా.. ఇప్పుడు చంద్రబాబును ఆహ్వానించడానికి వచ్చా. రెండు రాష్ట్రాలు కలిసి ఉండాలి.. అదే స్నేహం కొనసాగాలి. చంద్రబాబు విజన్ 2020 అభివృద్ధికి ప్రతిరూపం హైదరాబాద్ అని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శుక్రవారం కలిశారు. ఉండవల్లిలో చంద్రబాబు నివాసంలో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సీఎం చంద్రబాబును ఆహ్వానించారు. అనంతరం ఇరు రాష్ట్రాలకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మీడియాతో మాట్లాడారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సీఎం చంద్రబాబును ఆహ్వానించేందుకు తాను అమరావతికి వచ్చానని తెలిపారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ ఏర్పాటయ్యాక పక్కనే రహేజా మైండ్ స్పేస్‌లో ఐదు లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని వివరించారు. బెంగళూరు తర్వాత హైదరాబాద్ ఐటీ రంగంలో రెండో స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రభుత్వం గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తోందని.. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల సీఎంలను ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు.ఇందులో భాగంగా ఏపీ ముఖ్యమంత్రి, సీనియర్ నేత చంద్రబాబు నాయుడును ఆహ్వానించేందుకు వచ్చానని తెలిపారు. సీఎం చంద్రబాబు తప్పకుండా సమ్మిట్‌కు హాజరవుతారనే తాము భావిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో కోకాపేట ఏరియాలో భూముల విలువ రూ.100 కోట్లు పలుకుతున్నాయని వివరించారు. అందుకే ఆదిభట్ల వద్ద ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తోందని తెలిపారు.

# కెసిఆర్‌తో ఏకగ్రీవ సర్పంచ్‌ల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

అధినేత కేసీఆర్ ను ఏకగ్రీవంగా ఎన్నికైన ఎర్రవల్లి, నర్సన్నపేట గ్రామ పంచాయతీల సర్పంచులు కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు.తనను కలిసిన గ్రామస్తులతో కేసీఆర్ మాట్లాడుతూ.. మనకు అన్ని కాలాలు అనుకూలంగా వుండవని అన్నారు. కొన్ని కొన్ని సమయాల్లో కష్టాలు వస్తాయి వాటికి వెరవకూడదన్నారు. మల్లా మన ప్రభుత్వమే వస్తుంది. తెలంగాణ పల్లెలకు తిరిగి మంచిరోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పుడిదాకా ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో అధైర్య పడొద్దన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అందించిన స్ఫూర్తితో స్వయంశక్తితో పల్లెలను అభివృద్ధి చేసుకుంటూ ముందుకు నడవాలని సూచించారు. ఇప్పుడు నూతనంగా ఎన్నికైతున్న సర్పంచులు గొప్ప ఆలోచనలతో తమ గ్రామాలను అభివృద్ధి చేసుకునేందుకు ప్రణాళికలు రచించుకోవాలన్నారు. గంగదేవిపల్లి లాంటి అభివృద్ధి చెందిన స్వయం సహాయక గ్రామాలను ఆదర్శంగా తీసుకొని, ప్రజల భాగస్వామ్యంతో కమిటీలు వేసుకొని, మన పని మనం చేసుకుంటూ, మన ప్లలె అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఎవరో ఏదో చేస్తారని ఏదో ఇస్తారని ఆశలు పెట్టుకొని ఆగం కావద్దని కేసీఆర్ తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అందించిన స్ఫూర్తితో తమ ప్లలెలను సామాజిక ఆర్థిక స్వయం సమృద్ధి కేంద్రాలుగా తీర్చి దిద్దుకోవాలని కేసీఆర్ కోరారు.

# సాయి ఈశ్వర్ మరణానాకి

(మొదటి పేజీ తరువాయి)

తట్టుకోలేకే ఈశ్వర్ ఆత్మాహుతి చేసుకున్నాడని తెలిపారు. పంచా యతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు కేవలం 17 శాతానికే కుదించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు వెన్నుపోటు పొడిచారని కేటీఆర్ మండిపడ్డారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యేనని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కూడా సాయి ఈశ్వర్ మరణానికి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కులగణనను మొదలుకుని న్యాయస్థానాల్లో నిలబడని జీవోల దాకా కాంగ్రెస్ ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా కామారెడ్డి డిక్లరేషన్‌కు సమాధి కట్టిందని కేటీఆర్ అన్నారు. బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ రెడ్డి ఆడిన రాక్షస రాజకీయ క్రీడలో తమ్ముడు సాయి ఈశ్వర్ బలైపోవడం తనను తీవ్రంగా కలిచివేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. బీసీ బిడ్డ ఆత్మబలిదానానికి కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీసీ సమాజం ఎన్నటికీ క్షమించదని తెలిపారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్య అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి అధికార దాహానికి బలైన ప్రాణం ఇది అని పేర్కొన్నారు. సాయి ఈశ్వర్ ఆత్మకు శాంతి కూరాలని ఆ దేవుడిని హరీశ్‌రావు ప్రార్థించారు. బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని, రూ. 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని బీఆర్ఎస్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని సాయి ఈశ్వర్ ఇటీవల ఆవేదన వ్యక్తం చేశారు.

# జిల్లాలో పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాపై చేపట్టిన ప్రత్యేక కార్యాచరణ

- వివరాలను వెల్లడించిన జిల్లా అదనపు కలెక్టర్
- డి వేణుగోపాల్






చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :జిల్లాలో పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాపై చేపట్టిన ప్రత్యేక కార్యాచరణ వివరాలను జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ శుక్రవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. అదనపు కలెక్టర్ వివరించిన ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాపై విశ్వసనీయ సమాచారంతో తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్ టాస్క్ ఫోర్స్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ అధికారులు 02.12.2025 న సాయంత్రం సుమారు 4:15 గంటల సమయంలో జి.సి.సి.ఎస్ మాండల్ లెవల్ స్టాక్ పాయింట్ (ఎంఎల్ఎస్ పాయింట్), పాల్వంచలో నిఘా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏపీ 20 ఏవి 1899 (బజాజ్ పల్సర్) నెంబర్ గల మోటార్ సైకిల్‌పై వచ్చిన యువకుడు త్వరలోనే స్టాక్ పాయింట్‌లోకి ప్రవేశించి, ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌చార్జ్ సత్యవతి మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్ బనోత్ క ృష?కుమార్‌కు పత్రాలు అందజేయగా, వారు కొంత సమాచారం నమోదు చేసి తిరిగి ఆయనకు అందించారు. ఈ పరిణామంపై అనుమానంతో అధికారులు ప్రధాన గేటు వద్ద అతడిని ఆపి విచారించగా, అతడి పేరు ప్రసాంత్ అని, ఆయన స్టేజ్ కాంట్రాక్టర్ ఎన్. శ్రీనివాస్‌కు అసిస్టెంట్‌గా పనిచేస్తున్నట్లు వెల్లడించాడు. ప్రసాంత్ వెల్లడించిన ప్రకారం, వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదామ్, మల్లారం నుండి సరఫరా కావాల్సిన పిడిఎస్ 'సన్న బియ్యం'ను, మోటార్ సైకిల్ ద్వారా ట్రాకింగ్ వ్యవస్థను మార్చి, లారీ నం. 5139కు సంబంధించిన ట్రక్ చిట్ నంబర్ 4346తో కలిసి జి.సి.సి. స్టాక్ పాయింట్‌కు తెచ్చి, అక్కడ ఎంఎల్ఎస్ పాయింట్ సిబ్బంది కలయికతో నకిలీ ఎంట్రీలు చేసి తిరిగి పంపారని నిర్ధారించారు. దీంతో అసలు లారీలో ఉన్న 600 సంచుల పిడిఎస్ బియ్యం (300 క్వింటాళ్లు) నల్లబజారుకు మళ్లించినట్లు తేలింది. ఈ వ్యవహారంలో ఎంఎల్ఎస్ పాయింట్ సిబ్బంది మరియు పిడిఎస్ డీలర్లు కలిసి పత్రాలలో తప్పుడు నమోదు చేసి ప్రభుత్వానికి భారీ ఆర్థిక నష్టం కలిగించారు. పంచనామా మరియు స్వీకార వాంగ్మూలాల ఆధారంగా ప్రసాంత్‌ను అదుపులోకి తీసుకున్నారు. స్టేజ్ కాంట్రాక్టర్‌ను కూడా గుర్తింపు. తదుపరి దర్యాప్తులో స్టేజ్‌కాంట్రాక్టర్ ఎన్. శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా, ఆయన తన భార్య ఎన్. సరోజా పేరుతో కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నారని, మణుగూరు చెందిన రైస్ మిల్లర్ నరహరి (ఎం/స్ రమ్యా రైస్ ట్రేడర్స్)కు పిడిఎస్ బియ్యం మళ్లించేందుకు ట్రాకింగ్ వ్యవస్థను మార్చి లారీలను అతని మిల్లుకు తరలించేవారని ఒప్పుకున్నారు. ప్రతి లారీకి రూ.50,000/- చొప్పున ఐదు మార్లు పంపినట్లు చెప్పారు. లారీ డ్రైవర్ అదుపులోకి, 5139 నెంబర్ గల లారీని నగిరిపేట అవుట్‌స్కర్ట్స్‌లో గుర్తించి, డ్రైవర్ అనిల్ కుమార్‌ను విచారించగా, రైస్ మిల్లర్ సూచనల మేరకు లారీ నిలిపివేసినట్లు అంగీకరించాడు. లారీ స్వాధీనం చేసుకుని పంచుల సమక్షంలో పిడిఎస్ బియ్యం రికవరీ చేశారు. ఎంఎల్ఎస్ స్టాక్ పాయింట్ సిబ్బంది, పిడిఎస్ డీలర్లు కూడా ప్రమేయం. తదుపరి దర్యాప్తులో ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌చార్జ్ సత్యవతి, డేటా ఎంట్రీ ఆపరేటర్ క ృష?కుమార్ ఇద్దరూ ఒప్పుకుని, హమాలి నాగ రాజు సహకారంతో పలు ఫేర్‌ప్రైస్ షాప్ డీలర్ల ఒత్తిడికి లోనై నకిలీ ఎంట్రీలు చేసినట్లు వెల్లడించారు. డీలర్లు పిడిఎస్ బియ్యం అందుకున్నట్లుగా బయోమెట్రిక్ సంతకాలు చేసి, అసలు బియ్యం మాత్రం పొందలేదని తేలింది. లారీకి నకిలీ రసీదుల కోసం ఎంఎల్ఎస్ సిబ్బంది లంచాలు కూడా స్వీకరించినట్లు విచారణలో తెలిసింది.ఆపరేషన్‌కు సంబంధించిన మొత్తం దర్యాప్తు వివరాలు దర్యాప్తులో ఇప్పటివరకు,పిడిఎస్ బియ్యం మళ్లింపులో ఒక మాఫియా రింగ్ పనిచేస్తున్నట్లు

భారీ స్థాయిలో ప్రభుత్వానికి, ప్రజలకు నష్టం జరిగిందని, ఈ వ్యవహారం క్రిమినల్ బ్రీచ్ ఆఫ్ ట్రస్ట్ (316(5)), మిస్‌చీఫ్ (324(3)), మోసం (318(5)), క్రిమినల్ కుట్ర (61(2) కింద నేరమని తగిన సాక్ష్యాలతో నిర్ధారించబడింది. అలాగే వారు ఎస్సెంటిల్ కామడిటీస్ యాక్ట్ 1955, తెలంగాణ స్టేట్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం (కంట్రోల్) ఆర్డర్ 2016 నిబంధనలను ఉల్లంఘించినట్లు స్పష్టమైంది.చట్టపరమైన చర్యలు,

ఈ వ్యవహారంపై సంబంధిత నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఫిర్యాదు నమోదు చేసాము. సంబంధిత చట్టాల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టబడను న్నాయి. ఈ సమావేశంలో డి సి ఓ ప్రేమ్ కుమార్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, అంజయ్య ఓ ఎస్ డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు: కరీంనగర్ సీపీ ఆధ్వర్యంలో పోలీసు అధికారులతో వీడియో కానారెన్స్

- పటిష్ట భద్రతకు ప్రత్యేక ప్రణాళిక






చర్చ :- బ్యూరో కరీంనగర్ :?గ్రామ పంచాయతీ ఎన్నికలను నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పటిష్ట చర్యలు చేపట్టింది. శుక్రవారం నాడు కమిషనరేట్ కార్యాలయంలోని కానారేన్స్ హాలులో పోలీస్ కమిషనర్ (సీపీ) గౌష్ ఆలం, కరీంనగర్ రూరల్, హుజురాబాద్ డివిజన్ లోని ఉన్నతాధికారులు, క్లస్టర్ ఇంచార్జిలు, రూట్ ఇంచార్జులు, గ్రామ పోలీసు అధికారుల ందరితో వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, ఎన్నికల బందోబస్తు ప్రణాళిక అమలుపై స్టేషన్ హౌస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికల సందర్భంగా అధికారులు చేయవలసిన మరియు చేయకూడని పనుల గురించి చిన్న హ్యాండ్‌బుక్‌లెట్‌ను తయారు చేసి అందరికీ అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ బుక్‌లెట్‌లో ఎన్నికల నియమావళి మరియు భద్రతా ప్రణాళికకు సంబంధించిన వివరాలు క్షుణంగా పొందుపరిచినట్లు సీపీ వెల్లడించారు.

రూట్లు, క్లస్టర్ల విభజన మరియు సిబ్బంది మోహరింపు

కమీషనరేట్ పరిధిలోని కరీంనగర్ రూరల్, హుజురాబాద్ డివిజన్లలోని 15 పోలీసు స్టేషన్ల పరిధిని పోలింగ్ కేంద్రాలకు అనుగుణంగా విభజించారు:

రూట్ల సంఖ్య: 104

క్లస్టర్ల సంఖ్య: 57

క్లస్టర్ ఇంచార్జిలు: 83 మంది అధికారులు

**గ్రామ పోలీసు అధికారులు:** క్షేత్రస్థాయిలో అన్ని గ్రామాలు కవర్ అయ్యేలా మొత్తం 309 మందిని నియమించారు.

బందోబస్తు పర్యవేక్షణ

ఎన్నికల ప్రారంభం అయ్యేవరకు క్షేత్రస్థాయిలో ?మొత్తం 508 మంది పోలీసు అధికారులు నిరంతరంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. పర్యవేక్షణ బాధ్యతలను

**ఉన్నతాధి. కారులకు అప్పగించారు:**

**పర్యవేక్షణ (ఏసీపీ స్థాయి):** 2 గురు ఏసీపీ స్థాయి అధికారులు

**పూర్తిస్థాయి పర్యవేక్షణ:** 4 ఇన్‌స్పెక్టర్లు

**క్షేత్రస్థాయి పర్యవేక్షణ:** 25 మంది ఇన్‌స్పెక్టర్లు మరియు స్టేషన్ల ఎస్సైలు

రౌడీ షీటర్లపై కఠిన చర్యలు

శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా ఉండేందుకు, కమిషనరేట్ పరిధిలోని రౌడీ షీటర్ల బైండోవర్‌లను పూర్తిగా పూర్తి చేశామని సీపీ తెలిపారు. వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంచేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు.

ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని సీపీ గౌష్ ఆలం గారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ , భీంరావు , ఏసీపీ లు శ్రీనివాస్ జి , వేణుగోపాల్ , వాసాల సతీష్ లతో పాటు ఇన్స్పెక్టర్లు ఇతర అధికారులు సిబ్బందిపాల్గొన్నారు.

# ఎన్నికల గుర్తు పత్రాలు ఆవిష్కరించిన - సిపిఐఎం ఎల్ మాసలైన్ పార్టీ రాష్ట్ర నాయకులు రంగారెడ్డి






చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :రామచంద్రవపేట, లచ్చిగూడెం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి లు కల్లూరి తిరుపతి రావు, సున్నం బేబీ నీ గెలిపించండి.

దుమ్ముగూడెం, రామచంద్ర పేట, లచ్చిగూడెం గ్రామాల్లో సిపిఐఎం ఎల్ మాసలైన్ పార్టీ గురువారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కెచ్చెల రంగారెడ్డి, రాష్ట్ర నాయకులు పాల్గొని మాట్లాడుతూ, తెలంగాణా రాష్ట్రంలో డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో మూడు విడతలుగా జరగనున్న గ్రామ పంచాయితీ ఎన్నికల్లో ఓటరు ప్రజలు స్వేఛగా, స్వతంత్రంగా, మనసూర్తిగా ఆలోచించి గ్రామాభివ ృద్ధికి, ప్రజా సంక్షేమం కోసం పనిచేసే, సేవా గుణంగల, విప్లవ పార్టీల, ప్రజాస్వామిక అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని, బడా బూర్జువా, ఫాసిస్టు పార్టీల ప్రజా వ్యతిరేక అభ్యర్థులను తిరస్కరించాలని సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) విజ్ఞప్తి చేస్తున్నది. అని ఆయన అన్నారు. గతంలో అధికారంలో వున్న బీఆర్ఎస్ ప్రభుత్వం గానీ, ప్రస్తుతం కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో వున్న బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలుగానీ పేదలకు ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, వివిధ పెన్షన్లు, పోడు భూముల పట్టాలు, రైతు, వివిధ కార్మికుల, నిరుద్యోగుల, అంతర్గత రోడ్ల సమస్యల పరిష్కారానికి ఏమి చేశారో ఓట్లు అడగటానికి వచ్చిన నాయకులను ప్రజలు ప్రశ్నించమని రంగారెడ్డి అన్నారు. దుమ్ము గూడెం మండలంలో రామచంద్రపేట, లచ్చగూడెం ,నారాయ ణరావుపేట అనేక గ్రామాలలో పోడుమూరు సమస్యలపై రోడ్ల సమస్యలపై పెన్షన్ల సమస్యపై రేషన్ కార్డులు మంచినీరు ఇతర అనేక సమస్యల మీద సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ అనేక పోరాటాలు చేసి విజయం సాధించిందని ఆయన గుర్తు చేశారు. ఇలాంటి పోరాటాలు చేసే సిపిఎంఎల్ మాస్ లేని పార్టీ అభ్యర్థిని గెలిపించుకొని మరిన్ని ప్రయోజనాలు పొందాలని ఓటర్ మహాసేనులను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు మునిగేలా శివ ప్రశాంత్, దుమ్ముగూడెం పార్టీ మండల కార్యదర్శి సాయన్న, సున్నం వీరభద్రం, మీడియం ముదరాజు, మీడియం కామయ్య, సోయం శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో... మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





నల్గొండ జిల్లా ప్రతినిధి చర్చ :గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిగారు తిప్పర్తి మండల కేంద్రంతో పాటు జొన్నలగడ్డ గూడెం గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. తిప్పర్తి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బద్దం రజిత-సుధీర్,

జొన్నలగడ్డ గూడెం సర్పంచ్ అభ్యర్థి నామిరెడ్డి అనురాధ- వెంకట్రాంరెడ్డిలతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతకుంట్ల రవీందర్ రెడ్డి, తిప్పర్తి మాజీ సర్పంచ్ లు మోష, రొట్టెల రమేష్, మాజీ ఎంపీటీసీలు కిన్నెర అంజి, ఎల్లయ్య, ఇండ్లూరు సర్పంచ్ అభ్యర్థి పాప కంటి సైదులు, సర్వారం సర్పంచ్ అభ్యర్థి మర్రి నరసయ్య, శిలార్మియా గూడెం సర్పంచ్ అభ్యర్థి కొత్తపల్లి శ్రీనివాస్, జంగి రెడ్డిగూడెం సర్పంచ్ అభ్యర్థి దాసరి జానయ్య, కాందార్ పల్లి సర్పంచ్ అభ్యర్థి కారే శ్రీరాములు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేగళ్ల నామినేషన్ కేంద్రాన్ని,ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన స్టాటిక్ సర్వేలేయన్స్ చెక్ పోస్టును సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు






చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి ప్రకారం జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పరిశీలించారు.రేగళ్ల గ్రామంలోని పంచాయతీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని శుక్రవారం ఎస్పీ సందర్శించారు. అక్కడ విధులలో ఉన్న పోలీస్ అధికారులు, ఎన్నికల అధికారులను నామినేషన్ ప్రక్రియ సరళిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇల్లందు క్రాస్ రోడ్డు వద్ద వాహన తనిఖీలు చేపడుతున్న స్టాటిక్ సర్వేలేయన్స్ చెక్పోస్టును సందర్శించారు.అక్కడ వాహన తనిఖీల వివరాల రిజిస్టర్ ను ఎస్పీ తనిఖీ చేశారు.ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా నగదు, మద్యం, మరే ఇతర వస్తువులను అక్రమ రవాణాకు ప్రయత్నించే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం కేసులు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ప్రతీ వాహనాన్ని క్షుణ?ంగా తనిఖీ చేసి,అట్టి వాహనాల వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన అన్ని చెక్పోస్టుల వద్ద నిత్యం వాహన తనిఖీలు చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు, లక్ష్మిదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# పారిశుద్ధ్య కార్మికులకు, విద్యార్థులకు ప్రత్యేక దంత వైద్య క్యాంపులు

- క్యాంపుల నిర్వహణకు ప్రణాళిక రూపొందించాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





చర్చ :- కరీంనగర్ : జిల్లాలోని పారిశుద్ధ్య కార్మికులు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక దంత వైద్య క్యాంపుల ద్వారా ఉచిత వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రభుత్వ దంత వైద్యుల బ ృందాన్ని ఆదేశించారు. ఇందుకు అవసరమైన ప్రణాళిక రూపొందించాలని తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్ లో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి దంత వైద్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్ కార్పొరేషన్, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల్లోని పారిశుద్ధ్య కార్మికులు, మల్టీ పర్పస్ వర్కర్లకు ప్రత్యేక క్యాంపు ద్వారా ఉచిత దంత వైద్య పరీక్షలు చేయాలని అన్నారు. కస్తూరిబా గాంధీ విద్యాలయాలు, మోడల్ స్కూల్, ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులందరికీ దశలవారీగా దంత వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. దంత సమస్యలు ఎక్కువగా ఉన్న వారిని గుర్తించి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో తదుపరి చికిత్స అందజేయాలని అన్నారు. ఇందుకోసం ఒక ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. క్యాంపుల నిర్వహణ, చికిత్స కోసం అవసరమైన దంత వైద్య సిబ్బందిని జిల్లాలోని వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల నుండి డిప్యూటేషన్ ద్వారా వినియోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ దంత వైద్యులు అందించిన సేవల ప్రగతి నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేశారు.సమావేశంలో ప్రభుత్వ దంత వైద్య అధికారులు రవి ప్రవీణ్ రెడ్డి, రణదీప్, ప్రవీణ్, రాజు, సతీష్ పాల్గొన్నారు.

# వలస కూలీల పిల్లలను గుర్తించండి

- ప్రతి ఒక్కరిని బడిలో చేర్పించాలి
- వారి చదువుకు అన్ని విధాలా చర్యలు
- ఇటుక బట్టీల యజమానులు సహకరించాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

చర్చ :- బ్యూరో కరీంనగర్ : జిల్లావ్యాప్తంగా వలస కూలీలు, కార్మికుల పిల్లలను గుర్తించి వారిని ప్రత్యేక పాఠశాలల్లో చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కానారేన్స్ హాల్లో మండల విద్యాధికారులు, ఇటుక బట్టీలు, పరిశ్రమల యజమానులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ సాధారణంగా వలస కూలీలు ఎక్కువగా పనిచేసే చోటే వర్క్ సైట్ స్కూళ్లు ప్రారంభిస్తారని తెలిపారు. కానీ పిల్లలకు పాఠశాల వాతావరణం ఉండాలనే ఉద్దేశంతో వారి కుటుంబాలకు సమీపంగా ఉన్న పాఠశాలల్లో ప్రత్యేక తరగతిలో బోధిస్తున్నామని అన్నారు.

ఇటుక బట్టీలు, పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల పిల్లలను గుర్తించి ఈ బడిలో చేర్పించాలని ఆదేశించారు. వారికి పోషకాహారం, దుస్తులు, పుస్తకాలు అందిస్తామని తెలిపారు. ఇటుక బట్టీల యజమానులు వారి సాయంగా పిల్లలకి రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు.

గత ఏడాది సుమారు 500 మంది వలస కూలీల పిల్లలను ఈ పాఠశాలల్లో చేర్పించి విద్య అందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ఏడాది మరింత శ్రద్ధతో ప్రత్యేక పాఠశాలలపై ద ృష్టి పెట్టాలని అన్నారు.

ప్రత్యేక పాఠశాలల్లో చేరిన వలస కార్మికుల పిల్లలకి ఇంగ్లీషులో బోధించాలని సూచించారు. భవిష్యత్తులో వారికి చదువు పట్ల శ్రద్ధ పెరిగి ఎక్కడికి వెళ్ళినా చదువుకునే ఉత్సాహం ఉండేలా తీర్చిదిద్దాలని సూచించారు. బడి బయట ఉన్న పిల్లలను కూడా గుర్తించి బడిలో చేర్పించాలని అన్నారు. ఇప్పటికే 185 మంది పిల్లలను గుర్తించినట్లు విద్యాధికారులు తెలిపారుపదవ తరగతి విద్యార్థులపై ద ృష్టి పెట్టాలి




పదవ తరగతి చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి నూరు శాతం ఫలితాలు వచ్చేలా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మండల విద్యాధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశం మందిరంలో మండల విద్యాధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పదవ తరగతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. ప్రత్యేక అధికారులు పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న స్పెషల్ క్లాస్ లను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు స్లిప్ టెస్టులు నిర్వహిస్తూ బోర్డు పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు.మండల విద్యాధికారులు వారానికి రెండు సార్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గ ృహాలను సందర్శించాలని ఆదేశించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలోని పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో కనీసం 20 మంది పిల్లల నమోదు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. అన్ని పాఠశాలలకు మధ్యాహ్న భోజనం వండేందుకు గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామని వాటిని విధిగా ఉపయోగించాలని పేర్కొన్నారు. స్నేహిత ఫిర్యాదుల పెట్టెలను ప్రతి పాఠశాలలో తప్పక నిర్వహించాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

## సుజాతనగర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సొసైటి చైర్మన్ మండె



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :**పిఏసిఎస్ కొత్తగూడెం అధ్యర్యంలో నిర్వహించబడుతున్న సుజాతనగర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు ప్రారంబించారు. ఈ సందర్భంగా మండె వీరహనుమంతరావు మాట్లతూ వరి ధాన్యం నకు ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు సన్నరకం నకు రూ 2389/- లు మరియు దోడ్డురకం ధాన్యం నకు రూ 2369/- ఉందని రైతులకు ప్రభుత్వం క్వింటాకు రూ 500/- బోనస్ గా సన్నరకాలకు ఇస్తుందని, కావున రైతులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధరతో పాటు బోనస్ కూడ పొందాలని అన్నారు. రైతులు సిబ్బందికి సహకరించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ రావు, ఏఓ నర్మధ, ఏఈఓ ప్రనుషా, సొసైటి డైరెక్టర్ కర్నాటకపు రాంచందర్, సెక్రటరి నడికట్టు వెంకట రమణ రెడ్డి, సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## సాయి ఈశ్వర చారిది ముమ్మాటికి ప్రభుత్వ హత్య

- కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం కామారెడ్డిలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి మాట తప్పడంతోనే సాయి ఈశ్వర చారి ఆత్మహత్య చేసుకున్నారు.
- ఈశ్వర చారి బలిదానం వృధాగాపోదు.
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం లేదని సాయి ఈశ్వర చారి ఆత్మబలిదానం తోనైన ఈ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకోవాలని వారు ప్రాణత్యాగం చేసుకున్నారు.
- ప్రభుత్వంలో ఉన్న బిసి మంత్రులు
- తక్షణమే రాజీనామా చేసి బయటకు రావాలి.
- గుంజపడుగు హరిప్రసాద్
- జిల్లా అధ్యక్షులు తెలంగాణ, జాగృతి కరీంనగర్




**చర్చ :- కరీంనగర్ :**ఈ రాష్ట్రంలో గత రెండు సంవత్సరాలుగా బీసీలపై జరుగుతున్న అరాచకాలతో అణచివేతలు ఈ ఆత్మహత్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. సాయి ఈశ్వర చారి మృతి చెందడం బాధాకరమైన విషయమని బిసిలపట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని. స్వతంత్రం వచ్చిన అప్పటినుండి ఇప్పటివరకు ఈ రెండు జాతీయ పార్టీలు బీసీలను మోసం చేస్తున్నే ఉన్నాయని 42 శాతం రిజర్వేషన్ పేరు మీద రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలను ఘోరంగా మోసం చేశారనిఅది తట్టుకోలేకనే సాయి ఈశ్వర చారి తమ ప్రాణాలను త్యాగం చేసినాడని వారు అన్నారు. బిసిలందరూ ఐక్య ఉద్యమాల ద్వారానే బిసి రిజర్వేషన్ సాధించుకుందాం కానీ బిసిలు ఎవరు తమ ప్రాణాలను కోల్పోవద్దని మనం ధైర్యంగా నిలబడితేనే 42 శాతం రిజర్వేషన్ సాధించుకోగలం సాయి ఈశ్వర చారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్ననాని జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

## ఆసుపత్రులను తనిఖీ చేసిన జిల్లా వైద్యాదికారి





**చర్చ,గోదావరిఖని:** గోదావరిఖని పట్టణంలో రెన్యూవల్ కోసం దరఖాస్తు చేసుకున్న సుగుణ డెంటల్ క్లినిక్, సత్య డెంటల్ క్లినిక్,జెమినీ నర్సింగ్ హెూమ్, శ్రీదేవి నర్సింగ్ హెూమ్, సురేఖ హాస్పిటల్ లో తనిఖీలు నిర్వహించారు..స్కానింగ్ సెంటర్లలో డేటా, ఫారంఎఫ్, సంబంధిత రికార్డులను పరిశీలించారు.గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చేయడం ప్రీ-కన్సెప్షన్ అండ్ ప్రీ-నాటల్ డయాగ్నోస్టిక్ టెక్నిక్స్ చట్టం 1994 ప్రకారం చట్టవిరుద్ధమన్నారు.అనంతరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని ఎస్ఎన్ సియులో నవజాత శిశువుల చికిత్స విధానాన్ని పరిశీలించారు. పిల్లల వైద్యులు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా రాజీవ్ ,నర్సింగ్ ఆఫీసర్ సువర, ల్యాబ్ ఇన్‌చార్జ్ శివ సిబ్బందితో కలిసి సంకల్ప్ కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, నవజాత శిశు మరణాలు తగ్గించడం ,తక్కువ బరువుతో పుట్టిన శిశువులు, నెలలు నిండక ముందే పుట్టిన శిశువులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యులు ,సిబ్బందికి సూచించారు. కంగారు మదర్ కేర్ విధానంపై తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం అడ్డకుంటపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ప్రతి మంగళవారం మహిళా ఆరోగ్య కేంద్రాన్ని నిర్వహించేందుకు సిబ్బంది కి అవసరమైన ప్రతిపాదనలను పంపనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా బి శ్రీరాములు, వైద్య అధికారి డా లక్ష్మీ భవానీ,డిప్యూటీ మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అట్టహాసంగా నామినేషన్ వేసిన కొండపల్లి వాసు




**చర్చ, సత్తుపల్లి:**కల్లూరుమండలం పేరు వంచ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా మాజీ ఎంపీటీసీ, ఖమ్మం జిల్లా ఎంపీటీసీ ఫోరం కన్వీనర్ కొండపల్లి వాసు శుక్రవారం అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. ఉదయం 11:40 గం. లకు ముగ్గు వెంకటాపురం గ్రామంలో గల నామినేషన్ కేంద్రంలో నామినేషన్ దాఖలు చేశారు. కొండపల్లి వాసు నామినేషన్ సందర్భంగా పెద్ద ఎత్తున పేరువంచ, ముగ్గు వెంకటాపురం గ్రామంలో తన అనుచరుల సుమారు 3 వందల మంది పాల్గొన్నారు. అంతేకాక కల్లూరు మండల వ్యాప్తంగా కొండపల్లి వాసు అనుచరులు,స్నేహితులు,శ్రేయోభిలాషులు తరలివచ్చారు.

# అంగన్వాడీల్లో విద్యతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

- శుక్రవారం సభలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి







**చర్చ :- బ్యూరో కరీంనగర్ :** అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య బోధించడంతో పాటు పిల్లల ఆరోగ్యం, పోషణపై అంగన్వాడీ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారిస్తారని, అందువల్ల అంగన్వాడిలో పిల్లలను చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అలుగునూర్ లోని కాకతీయ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన శుక్రవారం సభకు జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటపాటలతో కూడిన అంగన్వాడీ విద్య పిల్లల భవిష్యత్తుకు ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. అంగన్వాడీల్లో పిల్లల బరువులు, ఎత్తు కొలుస్తూ వారు పరిపూర? ఆరోగ్యంగా ఉండేలా చూస్తారని అన్నారు. పోషకాహారంతో పాటు ఆలనా పాలన చూసే అంగన్వాడి కేంద్రాలలో పిల్లలను చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ దవాఖానాలు, ఆరోగ్య కేంద్రాల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంటాయని, బీపీ, షుగర్ వంటి దీరకాలిక వ్యాధిగ్రస్తులు ఈ కేంద్రాల నుంచి ఉచితంగా మందులు స్వీకరించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలు 4 ఏ. ఎన్. సి పరీక్షలు చేయించుకోవాలని, ఎంతో ఖరీదైన టిఫా వంటి స్కానింగ్ సౌకర్యం కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య పరీక్షలు, ప్రసవాలు చేయించుకోవడం ద్వారా డబ్బు ఆదాతో పాటు ఆరోగ్యం బాగుంటుందని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, మెప్మా పీడీ స్వరూపారాణి, సిడిపిఓ శ్రీలత, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, డిహెచ్ఈడబ్ల్యూ కోఆర్డినేటర్ శ్రీలత, సఖి కేంద్రం అడ్మిన్ లక్ష్మి, మెప్మా డీఎంసీ శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

# బావుపేటను బంగారు బాట పట్టిస్తాం..

- గ్రామాన్ని దత్తత తీసుకుంటా..
- పారిశ్రామికంగా అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం..
- ఆ నలుగురి కబంధహస్తాల నుంచి గ్రామాన్ని కాపాడుతాం..
- గ్రామస్తులను అనేక రకాలుగా పట్టిపీడిస్తున్నారు..
- ఇక వాటన్నిటికీ చెల్లు చీటీ..
- దోపిడి వ్యవస్థకు
- చమర గీతం పాడండి..
- మా తండ్రి జగపతిరావు ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో బావుపేట అన్ని రంగాల్లో అభివృద్ధి..
- బావుపేటలో స్వఛమైన అవినీతి రహిత పాలన అందిస్తాం..
- గ్రామస్తులు దీకొండ రవీందర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి..
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు
- బావుపేటలో సర్పంచ్ అభ్యర్థి
- దీకొండ రవీందర్ కు మద్దతుగా రాజేందర్ రావు ఇంటింటా ప్రచారం..
- ఎన్నికల కార్యాలయం ప్రారంభం..
- గ్రామంలో వెలిచాలకు మహిళలు గ్రామ ప్రజలు మంగళ హారతులు డప్పు చప్పులతో అపూర్వ స్వాగతం..





**చర్చ :- కరీంనగర్ కొత్తపల్లి :**పారిశ్రామిక ప్రాంతానికి కేంద్ర బిందువైన బావుపేట గ్రామాన్ని ఇకపై బంగారు బాట పట్టిస్తామని గ్రామస్తులు దోపిడీ వ్యవస్థకు చమర గీతం పాడాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పిలుపునిచ్చారు. గ్రానైట్ పరిశ్రమల పరంగా వనరుల పరంగా అనేక మందికి ప్రయోజనం కలిగించే విధంగా బావుపేట గ్రామం ఉందని, కానీ ఆ ఫలాలు మాత్రం ప్రజలకు అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అవినీతి రహిత పాలన స్వఛమైన పాలన అందించేందుకు సర్పంచ్ అభ్యర్థి దీకొండ రవీందర్ ను గ్రామస్తులు భారీ మెజార్టీతో గెలిపించాలని రాజేందర్రావు కోరారు.

శుక్రవారం గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బావుపేట గ్రామ సర్పంచ్ గా పోటీ చేస్తున్న దీకొండ రవీందర్ కు మద్దతుగా.. కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించి ప్రచారం నిర్వహించారు. అంతకుముందు రాజేందర్రావుకు మహిళలు గ్రామస్తులు పూలదండలు వేసి మంగళ హారతులు డప్పు చప్పులతో అపూర్వ స్వాగతం పలికారు. తర్వాత రాజేందర్ రావు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. స్వఛమైన పాలన అందించేందుకు దీకొండ రవీందర్ కు గ్రామస్తులంతా ఓటు వేసి గెలిపించాలని కోరారు. వృద్ధులు మహిళలు గ్రామస్తులను ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించారు రాజేందర్ రావు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాజేందర్రావు మాట్లాడుతూ తన తండ్రి వెలిచాల జగపతిరావు కరీంనగర్ ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో బావుపేటను అన్ని రంగాల్లో తీర్చిదిద్దారని పేర్కొన్నారు. బావుపేట గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని కొందరు మచ్చ తెచ్చే పనులు చేపడుతున్నారని విమర్శించారు. బావుపేట గ్రామాన్ని పారిశ్రామికపరంగా ఎంతో అభివృద్ధి చేస్తామని గ్రామంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. కొంతమంది బావుపేట గ్రామాన్ని గుప్పిట్లో ఉంచుకొని కోట్లాది రూపాయల అక్రమంగా అర్జిస్తున్నారని ఆరోపించారు. గ్రామస్తులకు చెందాల్సిన ఫలాలను వారి గుప్పెట్లో పెట్టుకొని ఆటలాడుతున్నారని ఇకపై వారి ఆటలకు గ్రామస్తులు చమర గీతం పాడాలని కోరారు. గ్రామ ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతూ అక్రమాలకు పాల్పడుతూ దోపిడీ వ్యవస్థను ఏర్పరచుకొని కోట్లాది రూపాయలు దండుకుంటున్నారని మండిపడ్డారు. అక్రమార్కుల భరతం పట్టాలంటే.. దోపిడి వ్యవస్థకు అడ్డుకట్ట వేయాలంటే స్వఛమైన అవినీతిరహితమైన పాలన అందించేందుకు మీ ముందుకు వచ్చిన దీకొండ రవీందర్ ను గ్రామస్తులు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఆయనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రవీందర్ గెలుపుతో బావుపేట గ్రామాన్ని బంగారు బాట పట్టిస్తామని తాను పూచి ఇస్తున్నానని తాను ముందుండి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి అయ్యేలా చూస్తానని రాజేందర్ రావు హామీ ఇచ్చారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్నానని తెలిపారు. ప్రజలే తన కుటుంబమని ఏ ఆపద వచ్చినా ముందుంటానని రాజేందర్రావు పేర్కొన్నారు. దీకొండ రవీందర్ ను గ్రామస్తులు సర్పంచ్ గా గెలిపించాలని కోరారు. బావుపేట గ్రామాన్ని దత్తత తీసుకొని అవినీతి రహిత పాలన అందిస్తానని వెల్లడించారు.. గత పాలకులు బావుపేటను జేబు సంస్థ గా మార్చారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి దీకొండ రవీందరు పలువురు కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంవిఎన్ జీవితం అందరిక ఆదర్శం

- ప్రతియేటా ఉచిత మోకాలు చిప్ప ఆపరేషన్లు చేయడం అభినందనీయం
- ఐఎంఏ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లారావు
- ఆయన సూర్తిని కొనసాగించేందుకే సేవా కార్యక్రమాలు : డాక్టర్ మల్లు అరుణ్ రెడ్డి.
- సేవా కార్యకమాల్లో సత్యావతి హాస్పిటల్ భాగస్వామ్యం : డాక్టర్ రాం మనోహర్
- ఘనంగా మల్లు వెంకట నరసింహారెడ్డి వర్ధంతి
- ఎంవిఎన్ ట్రస్ట్ సేవలను వినియోగించుకోవాలి











**నల్గొండ జిల్లా ప్రతినిధి చర్చ డిసెంబర్ 5 :**తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ మల్లు వెంకట నరసింహారెడ్డి జీవితం అందరికీ ఆదర్శనీయమని, ఆయన అందించిన పోరాట సూర్తిని, మానవత విలువలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని లిఇండియన్ మెడికల్ అసోసియేషన్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లారావు, నీలగిరి ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రమేష్, మాజీ అధ్యక్షురాలు డాక్టర్ అనిత రాణి అన్నారు. శుక్రవారం నల్లగొండలోని సత్యావతి హాస్పిటల్ లో మల్లు వెంకట నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా ఆమె మనవడు, ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ మల్లు అరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణానికి చెందిన 94 సంవత్సరాల కంది సూర్యనారాయణ గారికి ఉచిత మోకాలు చిప్ప మార్పిడి ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం వి ఎన్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన డాక్టర్లు పుల్లారావు, రమేష్, అనిత రాణి మాట్లాడుతూ ఎం వి ఎన్ జీవితమంతా త్యాగాలమాయం అంటూ జీవితాంతం నిరుపేదల కోసం అభ్యున్నతి కోసం పరితపించారని గుర్తు చేశారు. ఆయన చరిత్రను మర్చిపోకుండా భవిష్యత్ తరాలకు అందించేందుకు ఆయన పేరుతో నిర్వహించే సేవా కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. ప్రతీ యేటా వర్ధంతి సందర్భంగా నిర్వహిస్తున్న ఉచిత మోకాలు మార్పిడి ఆపరేషన్ అభినయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని కోరారు. లిఎం వి ఎన్ మనవడు, ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు మల్లు అరుణ్ రెడ్డి మాట్లాడుతూసాయుధ పోరాట యోధుడు ఎం వి ఎన్ తన జీవితాన్ని అట్టడుగు వర్గాల కోసం ధరపోసిన గొప్ప నాయకుడు అన్నారు. గొప్ప వ్యక్తుల సూర్తిని ముందుకు తీసుకు పోయందుకు ఇలాంటి కార్యక్రమం దోహద పడతాయని భావిస్తున్నట్లు చెప్పారు. అందుకే ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్ లోనూ మరింత ముందుకు తీసుకుపోతామని, ఇందుకు సంపూర? సహకారం అందిస్తున్న సత్యవతి హాస్పిటల్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. సత్యావతి హాస్పిటల్ ఎండి డాక్టర్ రాంమనోహర్ మాట్లాడుతూలి మల్లు వెంకట నరసింహారెడ్డి సూర్తిగా ఎన్నో కార్యక్రమాలు ప్రతీ సంవత్సరం చేయడం చాలా సంతోషకరమన్నారు. అందులో మా సత్యవతి హాస్పిటల్ భాగస్వామ్యం కావడం ఇంకా సంతోషంగా ఉన్నదని, మేము కూడా అనేక సేవా కార్యక్రమల్లో పాల్గొంటున్నామని చెప్పారు. ఉచిత మెడికల్ క్యాంపు లు, నిరుపేదలకు ఉచిత సర్వీస్ కూడా అందిస్తున్నామని వివరించారు. ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం కార్యనిర్వాహక కార్యదర్శి పీ నర్సిరెడ్డి మాట్లాడుతూలి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రతినెల మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని అలాగే మల్లు వెంకట్ నరసింహ రెడ్డి వర్ధంతి సందర్భంగా పేద ప్రజలకు ఉచిత మోకాలు చిప్ప మార్పిడి నల్లగొండలోని సత్యవతి హాస్పిటల్ లో వారి మనవడు మల్లు అరుణ్ కుమార్ రెడ్డి చేస్తున్నారని చెప్పారు. డాక్టర్ అరుణ్ కి సత్యవతి హాస్పిటల్ యజమాన్యానికి ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. వైద్య సేవలు కాకుండా విద్యార్థులకు కరాటే ఉచిత కంప్యూటర్ శిక్షణ, మహిళలకు టైలరింగ్, క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. మా సంస్థ చేస్తున్న సేవలను ప్రజలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ పత్రిక విలేకరుల సమావేశంలో డాక్టర్ చైతన్య, డాక్టర్ సంపద, డాక్టర్ జానకి, సత్యవతి వైద్యశాల ఎండి సత్యనారాయణ, కంప్యూటర్ శిక్షణ కేంద్రం ప్యాకల్టీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయం ఇక లాంఛనమే

- ఏటూరు నాగారం ప్రజల గుండెల్లో వికసించిన గులాబీల పరిమళం
- ములుగు జిల్లా కు గుండె కాయ లాంటి స్థానం ఏటూరు నాగారం
- ఉంగరం గుర్తుకు పెద్ద ఎత్తున ఓట్లు పడనున్నవి.
- వారి కుటుంబానికి గతం నుండే ప్రజాసేవ ట్యాగ్ లైన్
- కాకుల మర్రి శ్రీలతకు కానుంది లైఫ్ లైన్‌లి
- భర్త అడుగుజాడల్లోనే నడుస్తున్న శ్రీలత, ఆమెకు పెద్ద ఎత్తున ప్రజా ఆశీర్వాదం
- అడుగడుగునా జన నీరాజనం









**చర్చ, ములుగుజిల్లా బ్యూరో డిసెంబర్ 4: (ఏటూరు నాగారం)** :ములుగు జిల్లాఏటూరు నాగారం మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికలు ఏకపక్షంగా సాగుతాయి అని స్థానికంగా చర్చ జరుగుతుంది. ఈ నేపథ్యంలోస్థానిక ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ నుంచి ఆ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు సతీమణి కాకుల మర్రి శ్రీలత ప్రజల అభీష్టం మేరకు సర్పంచ్ అభ్యర్థి గా నిలిచారు. మూడు దశాబ్దాల నుండి కాకుల మర్రి కుటుంబానికి ఏటూరునాగారం ప్రజలకు విడదీయలేని అనుబంధం ఉందని, ప్రజాసేవకే కాకులమర్రి కుటుంబం కట్టుబడి ఉందని మూడు తరాలు గా గ్రామంలో పలు పదవులకు వన్నెతెచ్చిన ఘన చరిత్ర ప్రజా ఆశీర్వాదం వారి వెన్నంటే ఉన్నాయని, అంతేకాకుండా, ప్రజలతో మమేకమై కాకులమర్రి కుటుంబం నడుచుకున్న తీరు ప్రజలు ఎవ్వరు మర్చిపోరు అని ఏటూరు నాగారం లో స్థానికంగా చర్చ సాగుతోంది.ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు కేవలం ప్రజల అభీష్ట మేరకే తన సతీమణిని ఏటూరు నాగారం గ్రామ సర్పంచిగా నిలబడ్డారని, మహిళ కు అందులో ప్రదానం గా జనరల్ అవకాశం ఉన్నందున బరిలో ఉంచినట్టు తెలిపారు.
అయితే స్థానికంగా వారి కుటుంబానికి పెద్ద ఎత్తున మద్దతు ఉందని తెలుస్తోంది. గ్రామంలోని అన్ని వర్గాల, అన్ని కులాల వారితో సాన్నిహిత్యమైన అనుబంధం పెన వేసుకుని ఉందని అన్ని వర్గాల ప్రజలకు కాకులమర్రి కుటుంబం సుపరిచితులే ప్రజల మద్దతు కూడా వారికే ఉందని తెలుస్తుంది.
ఏటూరు నాగారం రెవెన్యూ డివిజన్ గనుక ఈ ఎన్నికలు ప్రత్యేకమేములుగు జిల్లాలో రెవెన్యూ డివిజన్ ఏటూరు నాగారం గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ చొరవతోనే రెవెన్యూ డివిజన్ గా ఏర్పడిందనీ,అయితే ప్రస్తుతం ఆ క్రెడిట్ అంతా బిఆర్ఎస్ అభ్యర్థి కాకులమర్రి శ్రీలత కు కలిసొచ్చే అవకాశం కనిపిస్తుంది.రెవెన్యూ డివిజన్ అభివ ృద్ధి దాంతోపాటు గ్రామాభివ ృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ అభ్యర్థిపై నమ్మకం ఉంచి తనని గెలిపించే దిశగా ప్రజలు ఆలోచన చేస్తే రెవెన్యూ డివిజన్ గా ప్రకటించిన బిఆర్ఎస్ కు మరియు క్షేత్రస్థాయిలలో స్థానిక ప్రజలకు ఇది కలిసి వచ్చే అంశం.

అయితే ప్రజలంతా గులాబీ జెండా వైపే చూస్తున్నారని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు తన ప్రసంగాలలో తెలియజేస్తున్నారు. ఏటూరు నాగారం ప్రజలు ఈసారి అవకాశం ఇచ్చి టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ని "ఉంగరం" గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే ఆయన సతీమణి శ్రీలత సర్పంచ్ గా ఏటూర్ నాగారం అభివ ృద్ధి ఏ విధంగా జరుగుతుందో మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపిస్తామంటూ ప్రజలకు వాగ్దానమిస్తున్నారు.
ఏది ఏమైనా ఏటూరు నాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత గెలుపు తద్యంగా కనిపిస్తోంది. అధికార కాంగ్రెస్ పార్టీ లక్ష్మణ్ బాబు వంటి స్థానిక చరిష్మా కలిగిన నాయకున్ని ఎదుర్కోవాలంటే పెద్ద సవాలు గానే ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

### భర్త అడుగుజాడల్లోనే ప్రజాసేవలో శ్రీలత

తన భర్త బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులుగా వ్యవహరిస్తు ప్రజాసేవ చేస్తున్న ఈ తరుణంలో శ్రీలత కూడా ఆమె భర్త అడుగుజాడల్లోనే నడుస్తూ తన సొంత గ్రామ ప్రజలకు తన వంతుగా సేవ చేయాలని ద ృఢ నిశ్చయంతో రాజకీయరంగ ప్రవేశం చేశారు. సొంత పనులన్నింటినీ పక్కనపెట్టి ప్రజాసేవ కోసం నడుము కట్టారు. నేను మీ ఊరి బిడ్డనే ఆశీర్వదించండి అభివ ృద్ధి చేసి చూపిస్తానని, మా కుటుంబం పట్ల ఉన్న మీ నమ్మకాన్ని నిలబెడతానని వాగ్దానం చేస్తున్నారు.

### ప్రజా సేవలో కాకుల మర్రి కుటుంబం ఉమ్మడి రాష్ట్రంలో వివిధ హోదాల్లో సేవలు

కాకులమర్రి లక్ష్మణ్ బాబు పెదనాన్న అయిన కాకుల మర్రి విజయ రామారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట డీ జి పీ గా సి బీ ఐ డైరెక్టర్, గా మరియు రావణా శాఖ మంత్రిగా వివిధ హోదాల్లో సేవలందించారు.
అప్పటినుండే గ్రామంలో పలు అభివ ృద్ధి సేవా కార్యక్రమాలు చేశారు.

### గెలుపు లాంఛనమే

గ్రామం లో మొత్తం పన్నెండు వేల పైచిలుకు ఓటర్లు ఉన్నారు. వారిలో 80 శాతం మంది ప్రజలు స్థానిక ఎలక్షన్లలో కాకుల మర్రి కుటుంబానికి మద్దతు ఇస్తారని బలంగా నమ్ముతున్నారు లక్ష్మణ్ బాబు దంపతులు. ప్రజలు ఆశీర్వదించి అత్యంత భారీ మెజారిటీతో గెలిపిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.రానున్న రోజుల్లో ఎటునాగారం అభివ ృద్ధి చేయాలంటే అది మాతోనే సాధ్యం అంటూ ప్రజలంతా ప్రస్తుత రాజకీయాలను నిషితంగా గమనిస్తున్నారని, అభివ ృద్ధి చేసే "ఉంగరం "గుర్తు ను నమ్ముతున్నారని, ఎటునాగారం ప్రజలంతా తమ వైపే ఉన్నారంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కన్వీనర్ గా అంబటి జోజి రెడ్డి ఎన్నిక..




**చర్చ :- బ్యూరో కరీంనగర్** :ఆల్ ఇండియా పాడ్వర్ బ్లాక్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా కరీంనగర్ జిల్లాకు చెందిన అంబటి జోజి రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్ తెలిపారు.శుక్రవారం రోజు హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఈ నిర?యం తీసుకున్నట్టు తెలియజేశారు. సమావేశం అనంతరం మీడియాతో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం, సంస్థాగత విస్తరణ, మరియు రాబోయే రాజకీయ పరిస్థితులకు పార్టీ సిద్ధతపై ఈ సమావేశంలో సుదీరంగా చర్చ జరిగింది అని తెలియ జేశారు.ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కార్యకలాపాలను మరింత ప్రజలకు చేరువ చేయడానికి, సభ్యత్వాన్ని విస్తరించడానికి మరియు శక్తివంతమైన ప్రాతిపదికను ఏర్పరచడానికి పలు ముఖ్యమైన తీర్మానాలను రాష్ట్ర కమిటీ ఆమోదించారు. ముఖ్యంగా సభ్యత్వ పునరుద్ధరణ,లెవీ వసూలు కార్యక్రమం ప్రారంభం పార్టీ సిద్ధాంతాలపై నిబద్ధతతో పని చేసే మన్నించిన క్యాడర్ నిర్మాణం అవసరాన్ని ద ృష్టిలో ఉంచుకుని,సభ్యుల నుండి సభ్యత్వ పునరుద్ధరణ మరియు లెవీ వసూలు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలనే నిర?యం తీసుకున్నారు. ప్రతి జిల్లా, మండల స్థాయిలో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి,ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు మార్గదర్శకాలు రూపొందించబడనున్నాయి అని అన్నారు.పార్టీ సిద్ధాంతం,చరిత్ర, ఉద్యమ పరంపర, ప్రజా సమస్యలపై అధ్యయనం, ఉద్యమ నైపుణ్యాలు, నాయకత్వ నైపుణ్యాలు వంటి అంశాల్లో పార్టీ నాయకులకు శిక్షణ ఇవ్వడానికి 2026 జనవరి 31లోపు రాష్ట్రస్థాయి పార్టీ పాఠశాల నిర్వహించేందుకు నిర?యం తీసుకున్నారు.ఈ శిక్షణా శిబిరం ద్వారా కొత్త క్యాడర్ కు దిశానిర్దేశం, పాత క్యాడర్ కు పురోగతి స్ఫూర్తిని అందించడం లక్ష్యం గా పని చెయ్యాలి అని అన్నారు.సభ్యత్వ నమోదు మరియు పునరుద్ధరణ కార్యక్రమం పూర్తయిన అనంతరం, పార్టీ యొక్క తదుపరి కార్యాచరణ, సంస్థాగత విస్తరణ, నాయకత్వ బలపరిచే వ్యూహాలు,ఎన్నికల ప్రణాళిక వంటి అంశాలపై చర్చించడానికి ప్రత్యేక రాష్ట్ర సమావేశం నిర్వహించాలనే ముఖ్య తీర్మానం ఆమోదించబడింది అని అన్నారు.ప్రస్తుత రాష్ట్ర కమిటీ ఈ మొత్తం కార్యక్రమాలను పర్యవేక్షించనుంది సభ్యత్వ నమోదు నుంచి పార్టీ పాఠశాల నిర్వహణ వరకు,అన్ని సంస్థాగత చర్యలు సమన్వయం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా కామ్రేడ్ జోజి రెడ్డి బాధ్యతలు స్వీకరించనున్నారు.జిల్లాల మధ్య సమన్వయం, కార్యాచరణ వేగవంతం, పార్టీ సందేశాన్ని ప్రజలకు చేరవేయడం వంటి అంశాలు ఆయన పర్యవేక్షణలో కొనసాగుతాయి అని దేవరాజన్ తెలిపారు. సమావేశం ముగింపులో,ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్రంలోని సామాజిక, ఆర్థిక, రాజకీయ సమస్యలపై పోరాటాన్ని మరింత బలపరచాలని, ప్రజా సమస్యల కోసం శక్తివంతమైన ప్రత్యామ్నాయ రాజకీయ వేదికగా నిలవాలని అని అన్నారు.. మరియు తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా ఎన్నికైన అంబటి జోజి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సభ్యత్వం శ్రీకరణ పార్టీ నిర్మాణానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న
సమస్యల పైన నిరంతరం పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని నా నియమాకానికి సహకరించిన ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జాతీయ కమిటీ సభ్యు లకు, రాష్ట్ర కమిటీ మరియు జిల్లా కమిటీలకు పేరుపేరు క ృతజ్ఞతలు తెలిపారు...

# బీహెచ్ఈఎల్ 6 ఏసి సర్వీసులు

- డిపో మేనేజర్ ఊటుకూరి.సునీత



**చర్చ, సత్తుపల్లి**:సత్తుపల్లి నుండి బీహెచ్ఈఎల్ ప్రతిరోజు ఆరు ఏసి సర్వీసులను నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ఊటుకూరి. సునీత గారు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో సత్తుపల్లి నుండి ఏసీ సర్వీసులు ఉదయం ఒకటి రాత్రి ఒకటి మాత్రమే ఉండేవని అదనంగా నాలుగు సర్వీసులను నడుపుతున్నట్లు ఆమె ఈ సందర్భంగా తెలిపారు.సత్తుపల్లి నుండి బీహెచ్ఈఎల్ ఉదయం 7.45, 9.00, 10.00 గంటలకు... రాత్రి 9.00, 9.45, 10.30 గంటలకు ఏసీ బస్సులు ఉన్నట్లు ఆమె వివరించారు. అదేవిధంగా బీహెచ్ఈఎల్ నుండి సత్తుపల్లికిఉదయం 8.00, 9.00, 10.00 గంటలకు... రాత్రి 9.00, 10.00, 11.00 గంటలకు ఏసీ బస్సులు ఉన్నట్లు ఆమె తెలిపారు. సత్తుపల్లి నుండి బీహెచ్ఈఎల్ వయ.. నగర్, అమీర్పేట్ , కూకట్పల్లి, మియాపూర్ క్రాస్ రోడ్డు, లింగంపల్లి, ద్వారా బీహెచ్ఈఎల్ వెళుతుంది అని అన్నారు. సత్తుపల్లి నుండి బీహెచ్ఈఎల్ మరియు బీహెచ్ఈఎల్ నుండి సత్తుపల్లి ప్రయాణించే ప్రయాణికులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఈ సందర్భంగా కోరారు.

# విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అవసరం

- విద్యావేత్త లక్కినేని ప్రసాద్....
- ప్రముఖుల జీవిత చరిత్ర పుస్తకాలు అందజేత...



**చర్చ, సత్తుపల్లి**: ప్రఖ్యాతిగాంచిన భారతీయ సంస్కృతి, గొప్పతనం, భారత ప్రముఖుల చరిత్ర, మానవతా విలువలతో కూడిన ప్రముఖుల పుస్తకాలను ప్రముఖ విద్యావేత్త లక్కినేని ప్రసాద్ శుక్రవారం సత్తుపల్లి డివిజన్ లోని పాఠశాలల వారికి అంద జేశారు. పాఠశాలలకు అందజేసిన ఒక్కో బండిల్స్ లో 100 వరకు పుస్తకాలు ఉన్నాయి. భారతదేశ చరిత్రకు వన్నెతెచ్చిన మహనీయుల జీవితాలను సరళమైన భాషలో నేటి తరానికి తెలపడానికి ఈ పుస్తకాలు దోహదపడతాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. వీర వనిత రాణి రుద్రమదేవి, వేయి పడగలు అనే 1000 పేజీల నవలా రచయిత విశ్వనాథ సత్యనారాయణ,స్వాతంత్ర్యం నా జన్మ హక్కు అని చాటిన లోకమాన్య బాలగంగాధర్ తిలక్, భారతదేశపు ఉక్కుమనిషి స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ పటేల్, దేశంలో విద్యాభివ ృద్ధికి క ృషి చేసిన జ్యోతిరావు పూలే, బాల్య వివాహాల నిర్మూలన చేసిన కందుకూరి వీరేశలింగం, విజయనగర సామ్రాజ్యాన్ని పరిపాలించిన శ్రీక ృషదేవరాయలు, ఎళీళీషి పుంగవులు రమణ మహర్షి,భారత స్వాతంత్ర సాధన కోసం పోరాడిన విప్లవ వీరుడు వీర సవర్కర్, బ్రిటిష్ వారిపై పోరాటంలో 19 వీర మరణం పొందిన కుదిరంబోస్, చత్రపతి శివాజీ, అశోకుడు, చాణక్య, స్వామి రామానంద తీర్థ, బాలగంగాధర్ తిలక్ తదితర 60 మంది జీవిత చరిత్రలతో కూడిన పుస్తకాలతో పాటు భారతంలో చిన్న కథలు, మన వారసత్వం, మన ఆరోగ్యం మన చేతుల్లో, వేమన శతకం, క ృష? శతకం, సుమతి శతకం, భాస్కర శతకం, ఉజ్వల వైజ్ఞానిక పరంపర, 108 నిజాలతో కూడిన భారతీయ ప్రతిభ విశేషాలు తదితర పుస్తకాల పుస్తకాలతో కూడిన కిట్టును అందజేశారు. ఇవి విద్యార్థులకు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.

# పెళ్లికి 25 వేలు... కాన్పుకు 10 వేలు

- మహిళా కూలీలకు ఉచిత భీమా
- గ్రామస్థులకు రూ.100 బాండ్ పేపర్ రాసిచ్చిన సర్పంచ్ అభ్యర్థి
- సొంత నిధులతో హామీలు నెరవేరుస్తా ం కొండపల్లి వాసు...





**చర్చ, సత్తుపల్లి**: కల్లూరు మండలం, పేరువంచ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొండపల్లి శ్రీనివాసరావు (వాసు) గ్రామస్తుల పై వరాలు జల్లు కురిపిస్తున్నాడు. సర్పంచ్ గా గ్రామస్థులు తనను గెలిపిస్తే తన సొంత నిధులతో గ్రామస్థులకు తను చేపట్టబోయే ప్రజా సంక్షేమ కార్యక్రమాలను రూ.100 బాండ్ పేపర్ పై వ్రాసి ఇచ్చాడు. దీంతో కొండపల్లి శ్రీనివాసరావు వ్రాసి ఇచ్చిన బాండ్ పేపర్ బయటకు రావడంతో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. పేదింటి ఆడబిడ్డలకు రూ.25 వేలు పెళ్లి కానుక, పేదింటి గ ృహ ప్రవేశాలకు రూ.10 వేలు, పేదింటి ఆడబిడ్డల ప్రసవానికి (కాన్పుకు) రూ.10 వేలు, మిర్చి,ప్రత్తి, వ్యవసాయ పనులకు వెళ్ళే పేద మహిళలకు తన సొంత డబ్బుతో ఉచిత భీమా సౌకర్యం, అనారోగ్యం తో బాధ పడే వారికి రూ.5 వేలు ఆర్థిక సాయం చేస్తానంటూ తన సొంత మానిఫెస్టో ను రూ.100 బాండ్ పేపర్ పై గ్రామస్థులకు వ్రాసి ఇచ్చాడు.తన మద్దతుదారులతో కలిసి శుక్రవారం అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు.

# నేడే శ్రీ మహాశక్తి దేవాలయంలో అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం


- పడి పూజకు సర్వాంగ సుందరంగా ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయం
- కావేటి పరమేశ్వర్ గురుస్వామి ఆధ్వర్యంలో పడిపూజలి
- పడిపూజ మహోత్సవంలో పాల్గొననున్న కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్

**చర్చ :- కరీంనగర్** :కరీంనగర్ లోని ముగ్గురు అమ్మవార్లు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతిల మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో నేడు (శనివారం) సాయంత్రం 6 గంటలకు చేపట్టే శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవ వేడుకల కోసం ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి దివ్య ఆశీస్సులతో పడిపూజ కార్యక్రమాన్ని కావేటి పరమేశ్వర్ గురుస్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు విస్త ృత ఏర్పాట్లు చేశారు. పడిపూజ కార్యక్రమంలో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పాల్గొననున్నారు. పూజ అనంతరం స్వాములకు, వచ్చే భక్తుల కోసం ఎలాంటి లోటుపాట్లు లేకుండా అల్పాహారం ఏర్పాటు చేశారు. పడి పూజ నిర్వహించేందుకు దేవాలయంలో ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి పూలతో వైభవంగా అలంకరించారు. ఆలయాన్ని మరియు పరిసరాలను కూడా వివిధ పూలతో, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. మొదటగా వాస్తు పూజ, గణపతి, సుబ్రహ్మణ్య మరియు తదితర దేవత షోడశోపచార పూజ, అయ్యప్ప స్వామి ప్రాణప్రతిష్ఠ, పడి పూజ, అయ్యప్ప స్వామికి అభిషేకం, మంత్రపుష్పం తదితర క్రతువులతో పూజలు నిర్వహించనున్నారు.
స్వాములు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

### కావేటి పరమేశ్వర్ గురుస్వామి పడిపూజకు ఎంతో ప్రత్యేకత

### 36వ శబరిమల యాత్ర చేస్తున్న సందర్భంగా పరమేశ్వర్ గురుస్వామి గురించి

ఉమ్మడి కరీంనగర్ జిల్లానే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా అయ్యప్ప దీక్షలో ఎంతోమందికి మాల వేయించి, దీక్షకు సంబంధించిన నియమాలు, సందేహాలను నివ ృత్తి చేసే విషయంలో కావేటి పరమేశ్వర్ గురుస్వామికి ఎంతో గుర్తింపు ఉంది. భక్తులను ఆధ్యాత్మిక మార్గంలో నడిపించి, ఉన్నత స్థితికి చేర్చడంలో కావేటి పరమేశ్వర్ గురుస్వామి కీలక పాత్ర పోషించడంతో, అనేక మంది అయ్యప్ప స్వామి భక్తులు పరమేశ్వర్ గురుస్వామిని దైవ సమానులుగా భావిస్తుంటారు. శ్రీ అయ్యప్ప స్వామి దీక్ష, సమస్త భక్తజనుల ప్రయోజనాల కోసం చేస్తున్న క ృషికి జాతీయస్థాయిలో గుర్తింపు పొంది, ఇటీవలే అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభ 2025 సంవత్సరంకుగాను తెలంగాణ రాష్ట్రం నుండి పరమేశ్వర్ స్వామిని ఎంపికచేసి కాంచీపురంలో "అయ్యప్ప సేవ రత్న" అవార్డు ను కూడా అందించారు. కావేటి పరమేశ్వర్ గురుస్వామి



ఆధ్వర్యంలో చేపట్టే పడిపూజకు ఎంతో ప్రాధాన్యత, విశిష్టత, నిష', సమయపాలన, క్రమశిక్షణ ఉంటుంది. పూజచేసిన, ఇరుముడికట్టిన ఎలాంటి దక్షిణ తీసుకోకుండా 36 సంవత్సరాలుగా ఉచితంగానే సేవ చేయడం విశేషం. పేద, ధనిక భేదాలు లేకుండా ఏ స్వామి పిలిచినా తమ ఇంటికెళ్లి పూజ, భజన కార్యక్రమాలు చేస్తూ సేవ చేస్తుంటారు.
వ ృత్తిరీత్యా విశ్రాంత ఉపాధ్యాయుడు అయినా పరమేశ్వర స్వామి టీచర్ గా ఉన్న సమయంలో కూడా అటు స్కూలుకు, ఇటూ విద్యార్థులకు కూడా విద్యా బోధనలు నేర్పుతూ తనకు తోచిన విధంగా సేవ చేస్తూ వచ్చారు.పేద విద్యార్థుల చదువుకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదని తలచి పాఠశాలలకు తన మిత్రబ ృందం ద్వారా బెంచీలు, ఆర్వో ప్లాంట్, ప్రొజెక్టర్లు, అలాగే విద్యార్థులకు నోటు బుక్స్, టెక్స్ట్ బుక్స్ గైడ్స్, పెన్నులు కూడా అందించారు. ముఖ్యంగా పదవ తరగతి చదివే ప్రభుత్వ పాఠశాల పిల్లలకు ఉదయం మరియు సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహించి విద్యార్థులకు ఇబ్బందులు రాకుండా టిఫిన్లు మరియు స్నాక్స్ కూడా అందించి వారిని ప్రోత్సహించారు. అయ్యప్ప సేవా సమితి ఏర్పాటు చేసి ఎన్నో వేల పడిపూజలు భజనలు చేస్తూ అయ్యప్ప గురుస్వాములలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకొని నూతనంగా అయ్యప్ప మాల వేసుకొని కన్నె స్వాములకే కాకుండా వివిధ అయ్యప్ప భక్తులకు కూడా ఆదర్శంగా నిలిచారు. గతంలో అయ్యప్ప స్వామిని మరియు దీక్షాప రులను కించపరిచినప్పుడు కూడా అనేక నిరసన కార్యక్రమాలను కూడా స్వాములందరితో కలిసి నిర్వహించారు. కరీంనగర్ అయ్యప్ప దేవాలయంలో కూడా అయ్యప్ప స్వామికి లక్ష దీపార్చన, సహస్ర ఘటాభిషేకం, అయ్యప్ప స్వామి సప్తాహ నామస్మరణం లాంటి తదితర కార్యక్రమాలను అయ్యప్ప స్వామి దీక్ష పరుల సహాయ సహకారాలతో నిర్వహించారు. ఈ సంవత్సరం 36వ శబరిమల యాత్ర చేస్తున్నటువంటి పరమేశ్వర్ గురుస్వామి యావత్ అయ్యప్ప స్వాములకు ఆదర్శంగా నిలుస్తారు.

శనివారం,
డిసెంబర్ 06, 2025
చర్చ
తెలుగు దిన పత్రిక



## రక్తదానం మనిషి చేయగలిగే అత్యంత గొప్ప సేవ

- హెచ్డీఎఫ్సీ బ్యాంక్ మేనేజర్ శివప్రశాంత్
- హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్






చర్చ, కొత్తగూడెం, డిసెంబర్ 5 :రక్తదానం మనిషి చేయగలిగే అత్యంత గొప్ప సేవని హెచ్డీఎఫ్సీ బ్యాంక్ కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్ శివప్రశాంత్ అన్నారు. శుక్రవారం హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఆవరణలో మెగా బ్లడ్ డొనేషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ప్రతీ ఏటా బ్లడ్ డొనేషన్ కార్యక్రమం నిర్వహిస్తోందని అన్నారు. రక్తం ఇవ్వడం ద్వారా ఒకరి ప్రాణాన్ని కాపాడే అవకాశం లభిస్తుందని తెలిపారు. సమాజ హితం కోసం అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. హెచ్డీఎఫ్సీ బ్యాంక్ సామాజిక బాధ్యతలో భాగంగా ఇలాంటి సేవ కార్యక్రమాలను కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. తొలుత హెచ్డీఎఫ్సీ బ్యాంక్ కొత్తగూడెం బీఎం శివప్రశాంత్ స్వయంగా బ్లడ్ డొనేట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో హెచ్డీఎఫ్సీ బ్యాంక్ (ఆపరేషన్స్) మేనేజర్ కొత్త వంశీ, జి.మనోజ్ కుమార్, లెక్కల సంపత్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఆర్.ఎం. మేక శ్రీకాంత్, అగ్రి డిపార్ట్మెంట్ క్లస్టర్ హెడ్ కోటేశ్వరరావు, క్రెడిట్ కార్డ్ అసిస్టెంట్ మేనేజర్ యెర్రా లింగేష్, ట్రాక్టర్ లోన్స్ ఎస్ఎం అరుణ్ కుమార్, అగ్రి డిపార్ట్మెంట్ ఎస్ఓ ఉపేంద్ర, యెర్రా సర్వేష్, బ్యాంకు సిబ్బంది, స్వఛ్ఛంద సేవకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సర్పంచ్ బరిలో ట్రాన్స్ జెండర్



చర్చ,మంచిర్యాల: జైపూర్ మండలం వెంకట్రావు పల్లి పంచాయతీ సర్పంచి జనరల్ మహిళకు రిజర్వ్ కాగా అభ్యర్థిగా అదే గ్రామానికి చెందిన ట్రాన్స్ జెండర్ కుమ్మరి వైశాలి గురువారం నామినేషన్ వేశారు. వైశాలి గత అసెంబ్లీ ఎన్నికల్లో సైతం చెన్నూర్ నుంచి నామినేషన్ దాఖలు చేసి తర్వాత ఉపసంహరించుకున్నారు. మరి ఈ సారి సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉంటారా? ఉపసంహరించుకుంటారా అనేది ఆసక్తిగా మారింది.

## సిపిఐ అభ్యర్థులను గెలిపించండి

- సి పి ఐ శ్రేణులు



చర్చ, కొత్తగూడెం :ఈరోజు నామినేషన్ దాఖలు చేసిన బంగారుచెలక సిపిఐ అభ్యర్థి అనునిత్యం ప్రజల్లో ఉంటూ వారు కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ కష్టపడే వారిని గెలిపించాలని సిపిఐ అభ్యర్థులు విన్నవించారు. ఈ నెల 17న జరిగేటువంటి స్థానిక సంస్థ ఎన్నికల్లో సర్పంచ్ మరియు వార్డు మెంబర్లకు పట్టం కట్టాలని వారు కోరారు. అధికారం ఉన్నా లేకపోయినా అనునిత్యం ఏదో ఒక సమస్య మీద పోరాటం చేస్తూ సమస్యల పరిష్కారం కోసం పాటుపడేది కమ్యూనిస్టులు మాత్రమే అని అన్నారు. ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకుంటే మరింత సేవ చేసే అవకాశం ఉంటుందని స్థానిక సంస్థ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులను గెలిపించి పంచాయతీల అభివృద్ధి కోసం పాటు పాటుపడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు ధారా శ్రీనివాసరావు సొసైటీ డైరెక్టర్ కంఠం సత్యనారాయణ ఏఐవైఎఫ్ నాయకులు పారిపర్తి రాజు జోగరామయ్య బుచ్చయ్య వీరభద్రం సర్పంచ్ అభ్యర్థి మలకం ఉమామహేశ్వరి కంటెం మౌనిక పారిపత్తి మౌనిక సత్యవతి సమ్మక్క సాగర్ వసంతరావు వెంకన్న శంకర్ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్వఛ్ఛంద దినోత్సవం



చర్చ:- కోహెడ: మానవసేవయే మాధవసేవగా : అంతర్జాతీయ స్వఛ్ఛంద దినోత్సవ సందర్భంగా బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు ప్రముఖ స్వఛ్ఛంద సేవకులు వలస సుభాష్ చంద్రబోస్ ను తెలంగాణ యూత్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది ప్రముఖ సంఘ సేవకులు ముదిగంటి విషు?వర్ధన్ రెడ్డి ఘనంగా సన్మానం చేశారు డిసెంబర్ 5న. శుక్రవారం రోజు అంతర్జాతీయ స్వఛ్ఛంద దినోత్సవ సందర్భంగా బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు ప్రముఖ స్వఛ్ఛంద సేవకులు వలస సుభాష్ చంద్ర బోస్ గారిని ఈ సందర్భంగా కొంపెల్లిలో విషు? సదన్ లో ప్రముఖ సంఘ సేవకులు హైకోర్టు న్యాయవాది తెలంగాణ యూత్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు ముదిగంటి విషు?వర్ధన్ రెడ్డి

వలస సుభాష్ చంద్రబోస్ ను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ముదిగంటి విషు?వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మానవసేవయే మాధవ సేవగా గత రెండు దశాబ్దాలుగా స్వఛ్ఛంద సేవ చేస్తున్న నా ఆత్మీయ సోదర సమానులు వలస సుభాష్ చంద్ర బోస్ గారిని ఆయన అభినందించారు తన సంతోషంతో పాటు తన చుట్టూ ఉన్నవారు సంతోషాన్ని పంచేవారు నిజమైన సమాజ సేవకుడు అని అన్నారు ప్రతిఫలం ఆశించకుండా నలుగురికి సాయం చేసే గొప్ప మనసు ఉన్న మంచి మనిషి అని అన్నారు.

## సత్తుపల్లి కాంగ్రెస్ ప్రెస్ మీట్

- పంచాయతీ ఎన్నికల వేడి



చర్చ, సత్తుపల్లి:రాష్ట్ర పధవిలో ఉన్న నాయకుడు పార్టీకి వెన్నుపోటుసత్తుపల్లి కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో నేతలు ప్రెస్ మీట్ నిర్వహించి గ్రామపంచాయతీ అభ్యర్థుల జాబితా విడుదల చేశారు.ఈ సందర్భంగా ఒక రాష్ట్ర స్థాయి నాయకుడు రిబెల్ అభ్యర్థులకు మద్దతు ఇస్తూ పార్టీకి ద్రోహం చేస్తున్నాడని నేతలు తీవ్రమైన ఆరోపణలు చేశారు.నేతలు స్పష్టం చేస్తూ "పార్టీలో ఉండి పార్టీకి హాని చేసే వారికి భవిష్యత్తులో పదవి కూడా దక్కదు. పార్టీ నిర?యమే అంతిమం" అని హెచ్చరించారు.

## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకై అంకిత భావంతో పనిచేయాలి

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



చర్చ, పాల్వంచ : ఈనెల 14వ తేదీన జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీ అభ్యర్థుల గెలుపుకై అంకిత భావంతో పనిచేయాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.శుక్రవారం పాల్వంచ అయ్యప్ప నగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ కె సాధ్యం అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని రైతాంగం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న దన్నారు.2 లక్షల రైతు రుణమాఫీ,ఎకరానికి రూ//12వేల రైతు భరోసా,రైతు బీమా, సన్నధాన్యానికి క్వింటాకు రూ//500 బోనస్ వంటి పథకాలను చెపడుతున్నదన్నారు.మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం,200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రేషన్ కార్డుల పంపిణీ,ఇందిరమ్మ గృహాలు వంటి కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని కొత్వాల పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాలే జానకి రెడ్డి,మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య,మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్,నూకల రంగారావు, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు,ఆర్టిఏ మెంబర్ బాదర్ల జోషి,కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం,బద్ది కిషోర్, సాధం రామక ృషా?రావు,కాపర్తి వెంకటాచారి,పైడిపల్లి మహేష్,ఉండేటి శాంతి వర్ధన్,వై వెంకటేశ్వర్లు,తుమ్మల శివారెడ్డి,కొమరరాజు విజయ్,పిట్టల రాము, షేక్ చాంద్ పాషా,డిష్ నాగేశ్వరరావు,బత్తుల వెంకటేశ్వర్లు, ఆవుల మధు,వాసుమల్ల సుందర్రావు, సాంబయ్య, కటుకూరి శేఖర్,కొత్తపల్లి రవి, ధర్మసోత్ ఉపేందర్ అలెక్స్, నాయక్,అశోక్,బండి నాగరాజు,భాషా,చింతలచెరువు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హీలర్ సుగుణారావుకు ఘన సన్మానం

- అంతర్జాతీయ వాలంటీర్స్ డే సందర్భంగా ప్రకృతి వైద్యసేవలకు గుర్తింపు



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:అంతర్జాతీయ వాలంటీర్స్ డేను పురస్కరించుకుని, కొత్తగూడెంలోని స్థానిక ఎ.వి.ఎన్. ఫంక్షన్ హాల్లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ ప్రకృతి వైద్యులు, హీలర్ జి. సుగుణారావును ఘనంగా సన్మానించారు. ఏ.టి.ఐ.సి., ఎ.ఎ.ఎ.ఒ., ఐక్య తల్లిదండ్రుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహిం చారు. సన్మాన కార్యక్రమంలో సంస్థల నిర్వాహకులు మారుతి రత్నాకర్, లోగాని శ్రీనివాస్, మేకల జ్యోతిరాణి, వెంకటేశ్వర్లు, భిక్షపతి, బాలు, కమలారాణి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో గత 15 ఏళ్లుగా సుగుణారావు అందిస్తున్న సేవలను నిర్వాహకులు ప్రత్యేకంగా కొనియాడారు. సమాజ ఆరోగ్య పరిరక్షణలో ఆయన చేస్తున్న కృషి ఆదర్శనీయమని అభినందనలు తెలిపారు.

## కాకర్లపల్లి బరిలో కాంగ్రెస్ టిడిపి బలపర్చిన కూటమి సర్పంచ్ ఉప సర్పంచ్ అభ్యర్థులు



చర్చ, సత్తుపల్లి: సత్తుపల్లి మండలం కాకర్లపల్లి పంచాయతీ లో కాంగ్రెస్ పార్టీ మరియు తెలుగుదేశం పార్టీ పొత్తు నేపథ్యంలో కాకర్లపల్లి పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చల్లారి వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పమ్మి రాము మరియు వార్డ్ మెంబర్స్ నామినేషన్ కార్యక్రమం జరిగింది.భారీ ర్యాలీ లో పాల్గొన్నారు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ .ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ని, తెలుగుదేశం పార్టీ ఉప సర్పంచ్ అభ్యర్థి ని భారీ మెజారిటీ తో గెలిపించాలి అని కాకర్లపల్లి ప్రజలను కోరారు డాక్టర్ మట్టా దయానంద్ .ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్,సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు,కాకర్లపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు...

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో హుస్నాబాద్ యువకులు



చర్చ:- హుస్నాబాద్:ఈ నెల 5 వ తేదీ నుండి 7 వ తేదీ వరకు మహబూబ్ నగర్ లో జరుగుతున్న 51 వ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలుర కబడ్డీ పోటీలలో హుస్నాబాద్ యువకులు గడిపే సిద్ధూ, నన్నే సాయి ప్రణయ్, గుళ్ళ రణిల్ మరియు గుళ్ళ అభిలాష్ పాల్గొంటున్నట్లు కోచ్ మడక కృష్ణ తెలిపారు. వీరు సిద్దిపేట జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో చూపిన ప్రతిభను గుర్తించి సిద్దిపేట జిల్లా జట్టుకు ఎంపిక చచేసినట్లు సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ శివ కుమార్ తెలియజేశారు. వీరి ఎంపిక పట్ల రాష్ట్ర రోడ్ రవాణా మరియు బి సి వెలేరే శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సిద్దిపేట జిల్లా గ్రంథాలయం చైర్మన్ కేడేమ్ లింగమూర్తి డి వై ఎస్ ఓ జంగపల్లి బివెంకట నర్సయ్య కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు సంతోష్ గుప్త , అంతర్జాతీయ క్రీడాకారుడు గంగాదరీ మల్లేష్ , సీనియర్ క్రీడాకారులు గద్దల రమేష్ , పిడి ఆర్ శ్రీనివాస్ క్రీడాకారులను అభినందించారు.

## పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



చర్చ,బెల్లంపల్లి:గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహిం చేందుకు నెన్నల ఎస్సై ప్రసాద్ ఆధ్వర్యంలో నెన్నల, మైలారం గ్రామాలలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అక్రమాలు జరిగినా, డబ్బు పంపిణీ, బెదిరింపులు, ఓటర్లను ప్రలోబాలకు గురిచేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో శాంతి భద్రత కాపాడేందుకు ప్రత్యేకంగా ఫ్లాగ్ మార్చ్, పెట్రోలింగ్ చేస్తున్నట్టు తెలిపారు. ఓటు హక్కు విలువైందని అన్నారు. ప్రజలు స్వేచ్ఛగా వారి ఓటు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో సీఐ హనుక్, తాళ్ళ గురిజాల ,నెన్నల ఎస్ ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్లో కవిత పర్యటన

- కుత్బుల్లాపూర్ కాదు... కబ్జాలాపుర్..
- ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ప్రాతినిథ్యం వహిస్తున్న కుత్బుల్లాపూర్ లో 100 పడకల ఆసుపత్రి కూడా నిర్మించాలేరా...
- జగద్గిరిగుట్ట బస్సు డిపో, మెడికల్ కాలేజీ ఏర్పాటు కలేనా...
- కబ్జాలపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేవా...
- పరికి చెరువు కబ్జాపై నోరు విప్పని హైడ్రా రంగనాథ్
- కుత్బుల్లాపూర్ లో జనం బాటలో కల్వకుంట్ల కవిత ఫైర్..





చర్చ, కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ ను కాస్త కబ్జాలాపూర్ గా పేరు మారిస్తే బాగుటుందేమోనని ఇక్కడి కబ్జాలు చూస్తే అర్థం అవుతుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. జనం బాటలో భాగంగా శుక్రవారం శాపూర్ నగర్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి ఆసుపత్రి సిబ్బంది, రోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గాజులరా మారంలో గల పరికి చెరువును, సూరారం లోని లింగం చెరువును పరిశీలించి చెరువు అక్రమణలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. మల్లంపేటలో జాగృతి లోకి నూతనంగా చేరిన వారికి ఆమె కండువా కప్పి జాగృతి లోకి ఆహ్వానించారు. చర్చి గాగిల్లాపూర్ లో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను జాగృతి నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ... 60 ఎకరాల్లో విస్తరించి ఉండాల్సిన పరికి చెరువు సగానికి పైగా కబ్జా కావడంపై ఆందోళన వ్యక్తం చేశారు. 62 ఎకరాలు ఉంటే ఇప్పుడు మాత్రం 16 ఎకరాలకు కుదించుకుపోయిందని చుట్టు పక్కల వాళ్లు చెరువు పరిరక్షణ కోసం ఎన్నో కేసులు పెట్టారని తెలిసిందని అగ్రహం వ్యక్తం చేసింది. పొలిటికల్ మేనేజ్ మెంట్ చేస్తూ చెరువు తినేశారని ఈ కబ్జా ల తతంగం లో అన్ని పార్టీల వాళ్ళు ఉన్నారన్నారంది.ఇప్పటికీ కూడా ఇక్కడ నిర్మాణంలో ఉన్న ఇళ్ల పహానీలు చూస్తే ఎఫ్టీఎల్ లో ఉన్నట్లు చూపిస్తున్నాయని, ఎఫ్టీఎల్ లో ఉన్నప్పటికీ నిర్మాణాలకు ఎలా అనుమతిస్తున్నారని ఇది గతపాలకుల, అధికారుల అలసత్వం అని ఏద్దేవా చేసింది.? ఎఫ్టీఎల్ అని రాసి ఉన్న రాళ్లను కూడా రియల్ ఎస్టేట్ మాఫియా భయం లేకుండా తీసేసిందని,హైడ్రా కమిషనర్ కచ్చితంగా దీనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇక్కడి ఎమ్మెల్యే గతంలో టీడీపీ లో ఉండి బీఆర్ఎస్ లోకి వచ్చారు. రేపు ఎక్కడ ఉంటారో తెలియదన్నారు. ఆయన అండదండలతోనే చెరువుల కబ్జాలు జరిగయన్నారు. పేదవాళ్ల ఇళ్లే కాదు, పెద్ద వాళ్ల ఇళ్లను కూడా కూల్చేస్తామని మెసేజ్ ఇవ్వాలన్నారు. గత ఎన్నికల్లో జగద్గిరిగుట్ట బస్సు డిపో ను ఏర్పాటు చేస్తామని హామీనిచ్చిన ప్రజాప్రతినిధులకు ఇప్పటి వరకు ఏర్పాటు చేసే సోయిలేదా అని ఆగ్రహం వ్యక్తం చేసింది. మెడికల్ కాలేజీ మంజూరైన దానిని ఏర్పాటు చేసే దమ్ము కూడా ఇక్కడి నాయకులకు లేదా అని ప్రశ్నించారు. కుత్బుల్లాపూర్ లో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ లను ప్రభుత్వం వెంటనే పూర్తి చేసి పేదలకు అందజేయాలని డిమాండ్ చేసింది. ప్రజల పక్షానే జాగృతి పోరాటం చేస్తుందని... పేదలకు న్యాయం చేయకుండా మోసం చేస్తే తాట తీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాగృతి బీసీ రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, రాష్ట్ర నాయకులు ఇస్మాయిల్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రాగిడి వెంకటరామిరెడ్డి, అధికార ప్రతినిధి పడాల మనోజ్, శీలం వీరేందర్, సీతారాం, సంధ్యారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ దళాల దినోత్సవం సందర్భంగా పతాక నిధికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తొలి విరాళం





చర్చ, భద్రాద్రి కొత్తగూడెం : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సాయుధ దళాల దినోత్సవ పతాక నిధి కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ తొలి విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రక్షణలో అహర్నిశలు శ్రమిస్తున్న సైనికుల కోసం పతాక నిధికి ప్రతి పౌరుడు తన వంతు సహకారం అందించడం దేశభక్తి, సామాజిక బాధ్యతకు ప్రతీక అని తెలిపారు.కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ సరిహద్దుల్లో ప్రతికూల పరిస్థితుల్లో సేవలు అందిస్తున్న భారత సైన్యం, నౌకాదళం, వాయుసేన సిబ్బంది త్యాగాలను ప్రతి భారతీయుడు గౌరవించాలని అన్నారు. వీరి కుటుంబాల సంక్షేమం కోసం పతాక నిధి వినియోగించబడుతుందని పేర్కొంటూ జిల్లా ప్రజలు, విద్యాసంస్థలు, పారిశ్రామిక వర్గాలు, వ్యాపారవేత్తలు, స్వఛ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమంలో పాల్గొని విరాళాలు అందించాలని పిలుపునిచ్చారు.దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీరజవాన్ల కుటుంబాల పట్ల సమాజం అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. పతాక నిధి ద్వారా వీరమరణం పొందిన సైనికుల కుటుంబాలకు, సేవలలో గాయపడిన రక్షణ సిబ్బందికి ఆర్థిక సహాయం అందించబడుతుందని వివరించారు. ప్రతి సంవత్సరం సాయుధ దళాల దినోత్సవం సందర్భంగా ఈ నిధి సేకరణ ద్వారా దేశ రక్షణ వ్యవస్థ పట్ల ప్రజల సమగ్రత, ఐక్యత మరింత బలపడుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా సైనిక వెలేరే అధికారి ఎం చంద్రశేఖర్, వింగ్ కమాండర్ రిటైర్డ్ సురేందర్, ఆర్మీ రిటైర్డ్ సుభాని, కృష?మూర్తి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం మనిషి చేయగలిగే అత్యంత గొప్ప సేవ

- హెచ్డీఎఫ్సీ బ్యాంక్ మేనేజర్ శివప్రశాంత్
- హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్





చర్చ, కొత్తగూడెం, డిసెంబర్ 5 రక్తదానం మనిషి చేయగలిగే అత్యంత గొప్ప సేవని హెచ్డీఎఫ్సీ బ్యాంక్ కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్ శివప్రశాంత్ అన్నారు. శుక్రవారం హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఆవరణలో మెగా బ్లడ్ డొనేషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ప్రతీ ఏటా బ్లడ్ డొనేషన్ కార్యక్రమం నిర్వహిస్తోందని అన్నారు. రక్తం ఇవ్వడం ద్వారా ఒకరి ప్రాణాన్ని కాపాడే అవకాశం లభిస్తుందని తెలిపారు. సమాజహితం కోసం అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. హెచ్డీఎఫ్సీ బ్యాంక్ సామాజిక బాధ్యతలో భాగంగా ఇలాంటి సేవ కార్యక్రమాలను కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. తొలుత హెచ్డీఎఫ్సీ బ్యాంక్ కొత్తగూడెం బీఎం శివప్రశాంత్ స్వయంగా బ్లడ్ డొనేట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో హెచ్డీఎఫ్సీ బ్యాంక్ (ఆపరేషన్స్) మేనేజర్ కొత్త వంశీ, జి.మనోజ్ కుమార్, లెక్కల సంపత్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఆర్.ఎం. మేక శ్రీకాంత్, అగ్రి డిపార్ట్మెంట్ క్లస్టర్ హెడ్ కోటేశ్వరరావు, క్రెడిట్ కార్డ్ అసిస్టెంట్ మేనేజర్ యెర్రా లింగేష్, ట్రాక్టర్ లోన్స్ ఎస్ఎం అరుణ్ కుమార్, అగ్రి డిపార్ట్మెంట్ ఎస్ఓ ఉపేంద్ర, యెర్రా సర్వేష్, బ్యాంకు సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# చెన్నూరు పట్టణంలో క్షుద్ర పూజల కలకలం...



చర్చ,చెన్నూరు:పట్టణంలోని కొత్తగూడెం కాలనీలో క్షుద్ర పూజ కలకలం రేగింది.మాదాస్ సంపత్ గౌడ్ ఇంటి ఆవరణలో గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజులు చేసినట్లు తెలుస్తోంది. ఎరుపు రంగు కలిగిన వస్త్రంలో అక్షింతలు, బొమ్మ,పసుపు,కుంకుమ వదిలి వెళ్ళారు. ఉదయాన్నే వీటిని చూసిన కుటుంబ సభ్యులు బయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనపై ఇంటి యజమాని పోలీసులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు.

# లక్ష కోట్ల ప్రభుత్వ ఆస్తులను రక్షించడమే ధ్యేయం

- సమాజంలో ఉన్న ట్యూమర్లను తొలగిస్తున్నాం..
- ఆక్రమణదారుల నుంచి ప్రభుత్వ ఆస్తులు రక్షిస్తున్నాం
- హైడ్రా కమిషనర్ రంగనాథ్



హైదరాబాద్: శస్త్రచికిత్సలు చేసే వైద్యుల కంటే తాము ఏమాత్రం తక్కువ కాదని, వ్యాధులకు వైద్యులు చికిత్స చేస్తుంటే, సమాజంలో ఉన్న ట్యూమర్లను తాము తొలగిస్తున్నామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్అన్నారు. ఆక్రమణదారుల నుంచి ప్రభుత్వ ఆస్తులను రక్షిస్తున్నామన్నారు. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ 12వ వార్షికోత్సవాన్ని గురువారం హోటల్ దసపల్లాలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ..15 నెలల కాలంలో 60 వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను, భూములను హైడ్రా రక్షించిందన్నారు. 2026లో లక్ష కోట్ల ప్రభుత్వ ఆస్తులను రక్షించడమే ధ్యేయంగా పనిచేసామన్నారు. ప్రభుత్వ ఆస్తులను తిరిగి తెచ్చుకోవడం ఒక ఫీల్ గుడ్ ఫ్యాక్టర్ అన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చినబాబు సుంకపల్లి మాట్లాడుతూ 2026 ఫిబ్రవరి నుంచి ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ చేయడానికి మేఘాలయ,త్రిపుర రాష్ట్ర ప్రభుత్వాలతో అవగాహన ఒప్పందం చేసుకున్నామన్నారు. అనంతరం ఫౌండేషన్ స్పాన్సర్లు, సహాయకులకు రంగనాథ్ జ్ఞాపికలు అందజేశారు. వార్షిక జనరల్ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బ్రిటీష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ శైలేంద్ర కుమార్ జోషి తదితరులు మాట్లాడారు.

# ఏసిబి వలలో పంచాయతి కార్యదర్శి...



చర్చ,బెల్లంపల్లి: కన్నెపల్లి పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న గొల్లపల్లి రాజ్ కుమార్ ఇందిరమ్మ ఇంటి బిల్లు ఇప్పించడం కోసం లబ్ధిదారుడి నుంచి రూ.10వేలు లంచం డిమాండ్ చేశాడు. అంత డబ్బు ఇచ్చుకోలేమని బాధితుడు రూ.5 వేలు ఇవ్వడానికి సిద్ధపడ్డారు.ఏసిబి అధికారులను ఆశ్రయించాడు. శుక్రవారం సాయంత్రం బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తాలో బాధితుని వద్ద నుంచి రూ.5వేలు లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు చిక్కాడు. అధికారులు లంచం డిమాండ్ చేస్తే ఎలాంటి భయం లేకుండా ఏసీబీకి ఫిర్యాదు చేయాలని డిఎస్పి మధు పేర్కొన్నారు.

# నీలాద్రి అర్బన్ పార్కు
# వన్యప్రాణుల వేటగాళ్లు అరెస్టు, రిమాండ్





చర్చ, సత్తుపల్లి: సత్తుపల్లి అటవీ ప్రాంతంలో అక్రమ వేటకార్యకలాపాలుజరుగుతున్నాయనే విశ్వసనీయ సమాచారం ఆధారంగా, జిల్లా టాస్క్ ఫోర్స్ మరియు సత్తుపల్లి అటవీ శాఖ అధికారులు డిఎఫ్ ఒ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఐఎఫ్ ఎస్ అండ్ ఎఫ్ డిఒ మంజుల,ఎసిఎఫ్ నేతృత్వంలో సంయుక్తంగా ప్రత్యేక దాడి నిర్వహించారు.ఈ దాడులలో, అధికారులు నేరస్థులను గుర్తించి అరెస్టు చేశారు, అక్రమ వేటకు సంబంధించిన కీలక ఆధారాలను పొందారు.

**అరెస్టు మరియు కేసుల నమోదు**

ఈ కేసులో ఇప్పటికే ఇద్దరు నిందితులను 01.12.2025 న ఎ.1) పంతంగి గోపీకృష్ణ, తండ్రి వేంకటేశ్వర రావు, ఎ.3) సొంటి శ్రీరామ్ ప్రసాద్, తండ్రి నారాయణ లను అరెస్టు చేసి, రిమాండ్కు తరలించారు. మిగితా ఇద్దరినీ శుక్రవారం రోజు 05.12.2025 న అరెస్టు చేసి, అరెస్టు చేసిన నిందితులను సత్తుపల్లి ఎఫ్డిఒ కార్యాలయంలో హాజరుపరిచి, చట్టపరమైన విధానాల ప్రకారం కోర్టులో హాజరుపరిచారు .

ఎ.2) మెచ్చా రఘు, తండ్రి మెచ్చా నాగేశ్వరరావు
ఎ.4) కుంజా భరత్, తండ్రి మహేష్ లను

ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అండ్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్, సత్తుపల్లి ఆదేశాల మేరకు నిందితులను 05.12.2025 న రిమాండ్కు తరలించారు.

టిజి ఫారెస్ట్ యాక్ట్-1967, వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్-1972లోని సంబంధిత విభాగాల కింద నిందితులపై కేసులు నమోదు చేయబడ్డాయి.అటవీ శాఖ సిబ్బంది మరియు టాస్క్ఫోర్స్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**డిఎఫ్ఓ విజ్ఞప్తి**

అక్రమ వేట, అడవి జంతువులను చంపడం మరియు అటవీ వనరులను నాశనం చేయడం వంటి చర్యలపై అటవీ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఐఎఫ్ఎస్, ఖమ్మం తెలిపారు.

అటవీ ప్రాంతాల్లో ఇలాంటి అనుమానాస్పద లేదా చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే అటవీ శాఖకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పందిళ్ళ సర్పంచ్ గా నామినేషన్ వేసిన తోడేటి రమేష్ గౌడ్





చర్చ:- హుస్నాబాద్: పందిళ్ళ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా గ్రామ సర్పంచిగా శుక్రవారం రోజున నామినేషన్ వేసిన తోడేటి రమేష్ మీ విశ్వాసంతో ఒకసారి సేవ చేసే అవకాశం లభించింది.ఆ అవకాశాన్ని వృథా చేయకుండా,ప్రతి రోజు ప్రజల మధ్యే ఉండి పనిచేశాను. నాయకత్వం అంటే కేవలం హామీలు కాదుప్రజల ముందుంటూ సమస్యల్ని పరిష్కరించడమే.అదే మార్గంలో నడిచాను. సేవలో సాగిన ప్రయాణం అభివృద్ధిగా మిగిలిందిగ్రామం ప్రతి వీధిలో వెలుగులు వెలిగాయితాగునీరు లేని ఇళ్లకు నీటి ప్రవాహం చేరిందిచెత్త, కాలుష్యానికి చెక్ చెప్పి శుభ్రతను పెంచాంప్రతి కుటుంబం సంతోషంలో భాగస్వాముల మయ్యాంమీ అభినందనలే మా బలంమీ చిరునవ్వులే మా విజయంపందిళ్ళ ఒకప్పుడు వెనకబడిన గ్రామంఇప్పుడు చుట్టుపక్కలకు ఆదర్శంగా నిలుస్తోంది.ఇదే మనం కలిసి సాధించిన విజయంకానీ అభివృద్ధి అక్కడితో ఆగిపోవడం సరికాదు మన గ్రామం ఇంకా ముందుకు దూసుకెళ్లాలిమన పిల్లలు మంచి భవిష్యత్తు పొందాలి యువత ఉద్యోగాలు దక్కాలి వృద్ధులకు మరింత ఆదరణ చేరాలి పందిళ్ళ ప్రగతిని దేశంలో నిలబెట్టే లక్ష్యంఅదే నా తదుపరి ప్రయాణంఅందుకే మళ్లీ మీ ముందుకొస్తున్నాను, మీ మద్దతు ను అందించి ఆశీర్వదించండి.

# 1,800 ఎకరాలు నిషేధిత జాబితాలో చేర్చిన ప్రభుత్వం



హైదరాబాద్:22ఏ జాబితా.. దీని గురించి సామాన్యులకు పెద్దగా తెలియకపోవచ్చు కానీ.. భూముల క్రయవిక్రయాలు జరిపేవారికి 22ఏ జాబితా గురించి బాగా తెలుసు. ప్రభుత్వ నిషేధిత భూములు ఈ జాబితాలో ఉంటాయి. ఒక్కసారి భూములు ఈ జాబితాలో చేరితే వాటిని అమ్మడం, కొనడం చేయలేము. ఇదిలా ఉంటే తాజాగా తెలంగాణ ప్రభుత్వం సంచలన నిరయం తీసుకుంది. ఒకటి, రెండు కాదు.. ఏకంగా 1800 ఎకరాల భూమిని నిషేధిత జాబితా(22ఏ)లో చేరుస్తూ ఆదేశాలు జారీ చేసింది.హైదరాబాద్ నగరంలోని శేరిలింగంపల్లి మండలంలో ఉన్న గోపన్పల్లి రెవెన్యూ గ్రామంలోని 1,800 ఎకరాల భూము లను ప్రభుత్వం నిషేధిత జాబితా (22ఏ)లోకి చేర్చింది. తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకే ప్రభుత్వం ఈ నిర?యం తీసుకుంది. కోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వ భూముల జాబితాను ఆన్లైన్లో పొందుపరిచే ప్రక్రియలో భాగంగానే ప్రభుత్వం ఈ నిర?యం తీసుకుంది. మొత్తం ఈ గ్రామంలో గల భూమిలోని దాదాపు 3వ వంతు భూమిని.. నిషేధిత జాబితాలోకి చేర్చడం సంచలనంగా మారింది.గత 20 సంవత్సరాలుగా.. ఇక్కడ వెలిసిన కాలనీలు, అపార్ట్మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలు ఉన్న భూమి కూడా ఈ జాబితాలో చేరడంతో వీటి యజమానులు, ఈ భూముల మీద బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్నవారు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.ఈ భూములకు సంబంధించి రంగా రెడ్డి జిల్లా అధికారులు.. భూ పరిపాలనా ప్రధాన కమిషనర్కు లేఖ రాసి.. గోపల్పల్లిలోని 18 సర్వే నంబర్లను 22ఏ జాబితాలో చేర్చాలని కోరారు. దీంతో, ఆ భూముల్లో లావాదేవీలను నిలిపివేయాలని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఐజీఆర్ఎస్ పోర్టల్లో ఈ జాబితాను పొందుపరిచారు. ఈ భూముల విలువ సుమారు 27 వేల కోట్ల రూపాయలకు పైమాటే అంటున్నారు.ఈ నిషేధిత సర్వే నంబర్లలో చేర్చిన భూముల్లో వందలాది ఐటీ కంపెనీలు, ఎకరాల్లో గేటెడ్ కమ్యూనిటీలు, కాలనీలతో పాటుగా అనేక ప్రముఖ సంస్థలు ఉన్నాయి. ఇక్కడ మరో ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. ప్రభుత్వం పలు ఉద్యోగ శాఖలు, ప్రైవేటు సంస్థలకు కేటాయించిన భూములు ఈ నిషేధిత జాబితాలో చేర్చడం గందరగోళంగా మారింది.గోపన్పల్లిలోని 18 వేర్వేరు సర్వే నంబర్లలోని భూములను నిషేధిత జాబితాలో చేర్చారు. రెవెన్యూ రికార్డులలో వీటిని ప్రభుత్వ స్థలంగా పేర్కొన్నారు. ద్రేవాదాయ శాఖ, లావాణి పట్టాలు కూడా ఉన్నాయి. రెండు రోజుల క్రితమే శేరిలింగంపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి ఈ జాబితా చేరింది. దీంతో ఈ సర్వే నంబర్లలో రిజిస్ట్రేషన్లను నిలిపివేసినట్లు సబ్ రిజిస్ట్రార్ తెలిపారు.గోపన్పల్లి రెవెన్యూ గ్రామం.. ఐటీ కారిడార్లో భాగంగా ఉంది. ఈ ప్రాంతంలో ఇప్పటికే టీసీఎస్ కంపెనీ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. పైగా ఈ గ్రామం ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట్కు సమీపంలో ఉండటంతో ఇక్కడ భూముల విలువ విపరీతంగా పెరిగింది. ఈ ప్రాంతంలో సగటున ఎకరం ధర రూ.150 కోట్లు అనుకుంటే... మొత్తం 1,800 ఎకరాల విలువ బహిరంగ మార్కెట్లో రూ.27 వేల కోట్ల పైమాటే అని అంచనా వేస్తున్నారు.

# కారులో రూ.4 కోట్ల హవాలా నగదు - పక్కా సమాచారంతో సీజ్

హైదరాబాద్ :హైదరాబాదనగరంలోని శామీర్పేటలో భారీగా హవాలా నగదును బోయిన్పల్లి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శామీర్ పేట పరిధిలో కారులో భారీగా హవాలా సొమ్ము తరలిస్తున్నారనే సమాచారంపై పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలోనే ఓ కారులో టైర్లు, సీట్ల కింద రూ.4 కోట్ల హవాలా నగదును గుర్తించారు. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.ఈ సొమ్ము ఎక్కడిది? ఎక్కడికి తరలిస్తున్నారు? అనే అంశాలపై పోలీసులు విచారణ చేపట్టారు. నిజామాబాద్? నుంచి నగదును హైదరాబాద్?కు తరలిస్తుండగా ఈ సొమ్మును పట్టుకున్నారు. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి ఎన్నికల కోడ్? అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నగదును తరలించే వ్యక్తులపై పోలీసులు నిఘా పెట్టారు.

# రికార్డ్ బ్రేక్ నాలుగు రోజుల్లో రూ. 600 కోట్ల సేల్స్



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో చలి వాతావరణం జనాల్ని ముప్పుతిప్పలు పెడుతుతోంది. ఉదయం, రాత్రి వేళల్లో ఉషో?గ్రతలు భారీగా పడిపోతున్నాయి. అయితే, చలి వాతావరణంలోనూ మద్యం ప్రియులు వెనక్కుతగ్గటం లేదు. చిల్డ్ బీర్లు తాగి ఎంజాయ్ చేస్తున్నారు. నాలుగు రోజుల్లోనే 5.89 లక్షల కేసుల బీర్లు అమ్ముడయ్యాయి. గత ఏడాది నాలుగు రోజుల్లో 4.26 లక్షల కేసుల బీర్లు మాత్రమే అమ్ముడయ్యాయి. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది లిక్కర్ సేల్స్ 107 శాతం పెరిగాయి.ఇక, తెలంగాణ వ్యాప్తంగా మద్యం సేల్స్ రికార్డును బ్రేక్ చేశాయి. నాలుగు రోజుల్లోనే దాదాపు 600 కోట్ల రూపాయల మద్యం సేల్స్ జరిగాయి. డిసెంబర్ 1వ తేదీనుంచి 4వ తేదీ రాత్రి వరకు 578.86 కోట్ల మద్యం సేల్స్ జరిగాయి.రెండేళ్లలో 71వేల కోట్ల అమ్మకాలు.2023-25 పాత మద్యం పాలసీ గడువు ఆదివారంతో ముగిసింది. ఈ రెండేళ్లలో మద్యం అమ్మకాలు ఊహిం చని విధంగా పెరిగాయి. గత రెండేళ్లలో 724 లక్షల కేసుల లిక్కర్, 960 లక్షల కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి.పాతపాలసీ ప్రారంభమైన 2023 డిసెంబర ులో ఏకంగా రూ.4,297 కోట్ల వ్యాపారం జరిగింది. అనంతరం 2024 జనవరి నుంచి డిసెంబరు వరకు రూ.37,485 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. ఈ ఏడాది జనవరి నుంచి నవంబరు వరకు రూ.29,766 కోట్ల అమ్మకాలు జరిగాయి.

# పళనిలో తెలుగు భక్తుడిపై దాడి అయ్యప్పల ధర్నా



**హైదరాబాద్:** శబరిమల యాత్రలోభాగంగా తమిళనాడులోని పళని సుబ్రమణ్య స్వామి దర్శనానికి వెళ్లిన ఓ తెలుగు భక్తుడిపై దాడి ఉద్రిక్తతకు దారితీసింది. బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ అయ్యప్ప స్వాములు ధర్నాకు దిగారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అయ్యప్ప స్వాముల బృందం శబరిమల దర్శనానికి వెళ్తున్నది. ఈక్రమంలో మార్గమధ్యంలో పళనిలోని సుబ్రమణ్య స్వామి ఆలయానికి చేరుకున్నారు. ఓ భక్తుడు సమీప దుకాణంలో వాటర్ బాటిల్, కూల్‌డ్రింక్స్ కొనుగోలు చేయడానికి వెళ్లారు. అయితే ఎంఆర్‌పీ () రూ.30గా ఉండగా.. దుకాణుదారుడు రూ.40 డిమాండ్ చేశాడు. అదేంటని నిలదీయగా.. తమిళంలో తిట్టడం మొదలుపెట్టాడు. గాజు సీసాతో అయ్యప్ప భక్తుడిపై దాడి చేశాడు. దీంతో బాధితుడి తలకు తీవ్ర రక్తగాయమైంది.అంతటితో ఆగకుండా మెడలో దండ తెంపివేశాడు. విషయం తెలుసుకున్న తోటి అయ్యప్ప భక్తులు ఒక్కొక్కరుగా ఘటనాస్థలికి చేరుకున్నారు. దాడికిపాల్పడిన దుకాణుదారుడిని నిలదీశారు. ఈ క్రమంలో స్థానికులు ఆ వ్యాపారికి అండగా నిలిచి, అయ్యప్పలతో వాగ్వాదానికి దిగారు. ఆ వ్యాపారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ.. అక్కడే ఆందోళనకు దిగారు. ఎవరూ స్పందించకపోవడంతో రోడ్డుపై బైఠాయించారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఇరువర్గాలకు సర్దిచేప్పే ప్రయత్నం చేశారు. అయినా తెలుగు భక్తులు వెనక్కి తగ్గకపోవడంతో చెదరగొట్టేందుకు యత్నించారు. అయితే క్రమంగా అయ్యప్పల సంఖ్య పెరిగిపోతుండటంతో నచ్చజెప్పి అక్కడి నుంచి పంపించారు.

# యువతిపై రౌడీ షీటర్ అత్యాచారం




**ఏలూరు జిల్లా, డిసెంబర్ 05:** నగరంలో అర్ధరాత్రివేళ అమానుషం జరిగింది. ఓ యువతిపై ఇద్దరు రౌడీ షీటర్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై బాధిత కుటుంబసభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని తెలుస్తోంది. అయితే.. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో హడావుడిగా కేసు నమోదు చేసినట్టు సమాచారం. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన అసలు వివరాలివీ..ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ఓ యువతి ఏలూరులో తన స్నేహితురాలి వద్ద ఉంటోంది. ఈ నెల 2న అర్ధరాత్రి వేళ.. ఇద్దరు రౌడీ షీటర్లు మద్యం సేవించి వారి ఇంటికి వెళ్లారు. తలుపులు, కిటీకీలు బాదుతూ ఇబ్బందులకు గురిచేశారు. ఇంతలో ఎన్టీఆర్ జిల్లాకు చెందిన యువతి తలుపులు తీయగా.. ఆమెను కొట్టుకుంటూ సమీపంలోని సచివాలయ భవనంలోకి ఈడ్చుకెళ్లాడో రౌడీషీటర్. అనంతరం లైంగికంగా వేధించి అత్యాచారానికి పాల్పడినట్టు తెలుస్తోంది. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తామని బెదిరించి అక్కడ్నుంచి వెళ్లిపోయారా రౌడీ షీటర్లు. ఆ తర్వాత మళ్లీ కాసేపటికే వచ్చి ఇద్దరు యువతులనూ ఇష్టానుసారంగా బెల్టుతో కొట్టి బెదిరించారు.ఈ ఘటనపై బాధిత యువతులిద్దరూ స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు ఇచ్చేందుకు ప్రయత్నించారు. అయితే.. అక్కడి సిబ్బంది ఎవరూ పట్టించుకోలేదని వారు ఆరోపించారు. ఇంతలో ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో.. కేసు నమోదు చేసినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం బాధిత యువతిని ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందజేస్తున్నట్టు సమాచారం.

# నిబంధనలకు 'నీళ్లు నీటి నాణ్యత గాలికి




**కాకినాడ, డిసెంబర్ 05:** స్వఛ్ఛమైన నీటినే తాగాలి. దీనికి తగినట్టే ప్రస్తుతం జనం మినరల్ బాటపట్టారు. ఎంత ఖరీదైనా సరే.. ఆ నీటినే కొనుక్కుని మరీ తాగుతున్నారు. అయితే.. మనం తీసుకునే ఈ నీరు నాణ్యమైనదేనా? అనే ఆలోచన చాలా మందికి ఉండటం లేదు. ఆర్వో వాటర్ ప్లాంట్ అని కనిపిస్తే చాలు.. అక్కడి నుంచే నీటిని కొనుగోలు చేసి తీసుకెళుతున్నారు. మరోవైపు నీటి వ్యాపారం బాగుండటంతో వీధికొకటి చొప్పున మినరల్ వాటర్ ప్లాంట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నా యి. కాకినాడ జిల్లాలో ఇటీవల కాలంలో తాగు నీటి శుద్ధి ప్లాంట్ల సంఖ్య విపరీతంగా పెరిగింది. 20 లీటర్ల బాటిల్ నీటిని పట్టుకోవాలంటే రూ.10 నుంచి మొదలు ఇష్టానుసారంగా వసూలు చేస్తున్నారు.కాకినాడ జిల్లాలోని ప్రతి గ్రామంలోనూ వాటర్ ప్లాంట్లు పుట్టగొడుగుల్లా విస్తరించాయి. వాస్తవానికి మినరల్ వాటర్ ప్లాంట్ల ఏర్పాటుకు గ్రామ పంచాయతీ, పురపాలక సంస్థ నుంచి నోఅబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకుని విద్యుత్ శాఖ కనెక్షన్ పొందాలి. ట్రేడ్ లైసెన్స్ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్(బీఐఎస్), ఆహార కల్తీ నిరోధక, భూగరజేల, ఇతర శాఖల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. కానీ, ఇవన్నీ ఎవరూ పట్టించుకోవడం లేదు. జలనాణ్యతను పరిశీలించే పరికరాలు, రసాయనాలు, మైక్రో బయాలజిస్టు లేదా కెమిస్టులు ప్లాంటులో పనిచేయాలి. స్టీల్ డ్రమ్ములు, అంతర్గత పైప్‌లైన్, ఏసీలు ఉపయోగించాలి. యంత్రాలకు వాడే ఫిల్టర్‌లను నెలకోసారి శుభ్రం చేయాలి. ప్రతి రోజూ టీడీఎస్ పరికరం ద్వారా నీటి సాంద్రతను పరిశీలించి నమోదు చేయాలి. కానీ, ఇవన్నీ ఎక్కడా జరగడం లేదు. అనుమతులూ తీసుకోవడం లేదు.అన్ని అనుమతులతో ప్లాంట్ ఏర్పాటుకు దాదాపు రూ.50 లక్షలపైనే ఖర్చవుతుందని అంచనా. తూతూ మంత్రంగా ప్లాంట్లు ఏర్పాటు చేసి మినరల్ వాటర్ అంటూ ప్రజల ప్రాణాలతో జలగాటం ఆడుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేమి ప్లాంట్లు నిర్వాహకులకు కలిసొస్తోంది. కొందరు ప్లాంట్ల నిర్వాహకులు వాటర్ క్యాన్లనూ సరిగా శుభ్రం చేయడం లేదు. మూడు నెలలు దాటితే ఆల్కలైన్ ఏర్పడి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్యులు చెబుతున్నా.. ఏళ్ల తరబడి పాతవాటినే వినియోగిస్తున్నారు. మూడు నెలలకోసారి మార్చాలనే నిబంధన ఎక్కడా అమలు కావడం లేదు. కాకినాడలో ఇటీవల పలు ఆర్వో ప్లాంట్లను నగర పాలక ఇంజినీరింగ్ అధికారులు తనిఖీ చేశారు. నీటి శాంపిళ్లను సేకరించి విశాఖకు పంపించగా.. ప్లాంట్ల నిర్వహణ సరిగ్గా లేదని తేలింది.





# విజయం ఇక లాంఛనమే...!

- ఏటూరు నాగారం ప్రజల గుండెల్లో వికసించిన గులాబీల పరిమళం ...
- ములుగు జిల్లా కు గుండె కాయ లాంటి స్థానం ఏటూరు నాగారం...
- ఉంగరం గుర్తుకు పెద్ద ఎత్తున ఓట్లు పడనున్నవి.
- వారి కుటుంబానికి గతం నుండే ప్రజాసేవ ట్యాగ్ లైన్ కాకుల మర్రి శ్రీలతకు కానుంది లైఫ్ లైన్‌లి
- భర్త అడుగుజాడల్లోనే నడుస్తున్న శ్రీలత, ఆమెకు పెద్ద ఎత్తున ప్రజా ఆశీర్వాదం...
- అడుగడుగునా జన నీరాజనం...



**చర్చ, ములుగుజిల్లా బ్యూరో డిసెంబర్ 4: (ఏటూరు నాగారం)**

ములుగు జిల్లాఏటూరు నాగారం మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికలు ఏకపక్షంగా సాగుతాయి అని స్థానికంగా చర్చ జరుగుతుంది. ఈ నేపథ్యంలో స్థానిక ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ నుంచి ఆ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు సతీమణి కాకుల మర్రి శ్రీలత ప్రజల అభీష్టం మేరకు సర్పంచ్ అభ్యర్థి గా నిలిచారు. మూడు దశాబ్దాల నుండి కాకుల మర్రి కుటుంబానికి ఏటూరునాగారం ప్రజలకు విడదీయలేని అనుబంధం ఉందని, ప్రజాసేవకే కాకులమర్రి కుటుంబం కట్టుబడి ఉందని కుటుంబానికి పెద్ద ఎత్తున మద్దతు ఉందని తెలుస్తోంది. గ్రామంలోని అన్ని వర్గాల, అన్ని కులాల వారితో సాన్నిహిత్యమైన అనుబంధం పెన వేసుకుని ఉందని అన్ని వర్గాల ప్రజలకు కాకులమర్రి కుటుంబం సుపరిచితులే ప్రజల మద్దతు కూడా వారికే ఉందని తెలుస్తుంది.

**ఏటూరు నాగారం రెవెన్యూ డివిజన్ గనుక ఈ ఎన్నికలు ప్రత్యేకమే**

ములుగు జిల్లాలో రెవెన్యూ డివిజన్ ఏటూరు నాగారం గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ చొరవతోనే రెవెన్యూ డివిజన్ గా ఏర్పడిందనీ,అయితే ప్రస్తుతం ఆ క్రెడిట్ అంతా బిఆర్ఎస్ అభ్యర్థి కాకులమర్రి శ్రీలత కు

శ్రీలత సర్పంచ్ గా ఏటూర్ నాగారం అభివృద్ధి ఏ విధంగా జరుగుతుందో మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపిస్తామంటూ ప్రజలకు వాగ్దానమిస్తున్నారు. ఏది ఏమైనా ఏటూరు నాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత గెలుపు తధ్యంగా కనిపిస్తోంది. అధికార కాంగ్రెస్ పార్టీ లక్ష్మణ్ బాబు వంటి స్థానిక చరిష్మా కలిగిన నాయకున్ని ఎదుర్కోవాలంటే పెద్ద సవాలు గానే ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**భర్త అడుగుజాడల్లోనే ప్రజాసేవలో శ్రీలత**







మూడు తరాలు గా గ్రామంలో పలు పదవులకు వన్నెతెచ్చిన ఘన చరిత్ర ప్రజా ఆశీర్వాదం వారి వెన్నంటే ఉన్నాయని, అంతేకాకుండా, ప్రజలతో మమేకమై కాకులమర్రి కుటుంబం నడుచుకున్న తీరు ప్రజలు ఎవ్వరు మర్చిపోరు అని ఏటూరు నాగారం లో స్థానికంగా చర్చ సాగుతోంది.ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు కేవలం ప్రజల అభీష్ట మేరకే తన సతీమణిని ఏటూరు నాగారం గ్రామ సర్పంచిగా నిలబడ్డారని, మహిళ కు అందులో ప్రదానం గా జనరల్ అవకాశం ఉన్నందున బరిలో ఉంచినట్టు తెలిపారు. అయితే స్థానికంగా వారి కలిసొచ్చే అవకాశం కనిపిస్తుంది.రెవెన్యూ డివిజన్ అభివృద్ధి దాంతోపాటు గ్రామాభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ అభ్యర్థిపై నమ్మకం ఉంచి తనని గెలిపించే దిశగా ప్రజలు ఆలోచన చేస్తే రెవెన్యూ డివిజన్ గా ప్రకటించిన బిఆర్ఎస్ కు మరియు క్షేత్రస్థాయిలలో స్తానిక ప్రజలకు ఇది కలిసి వచ్చే అంశం. అయితే ప్రజలంతా గులాబీ జెండా వైపే చూస్తున్నారని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు తన ప్రసంగాలలో తెలియజేస్తున్నారు. ఏటూరు నాగారం ప్రజలు ఈసారి అవకాశం ఇచ్చి టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ని "ఉంగరం" గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే ఆయన సతీమణి

తన భర్త బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులుగా వ్యవహరిస్తు ప్రజాసేవ చేస్తున్న ఈ తరుణంలో శ్రీలత కూడా ఆమె భర్త అడుగుజాడల్లోనే నడుస్తూ తన సొంత గ్రామ ప్రజలకు తన వంతుగా సేవ చేయాలని దృఢ నిశ్చయంతో రాజకీయరంగ ప్రవేశం చేశారు. సొంత పనులన్నింటినీ పక్కనపెట్టి ప్రజాసేవ కోసం నడుము కట్టారు. నేను మీ ఊరి బిడ్డనే ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తానని, మా కుటుంబం పట్ల ఉన్న మీ నమ్మకాన్ని నిలబెడతానని వాగ్దానం చేస్తున్నారు.

**ప్రజా సేవలో కాకుల మర్రి కుటుంబం ఉమ్మడి**

**రాష్ట్రంలో వివిధ హోదాల్లో సేవలు**

కాకులమర్రి లక్ష్మణ్ బాబు పెదనాన్న అయిన కాకుల మర్రి విజయ రామారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట డీ జి పీ గా సి బీ ఐ డైరెక్టర్, గా మరియు రావణా శాఖ మంత్రిగా వివిధ హోదాల్లో సేవలందించారు. అప్పటినుండే గ్రామంలో పలు అభివృద్ధి సేవా కార్యక్రమాలు చేశారు.

**గెలుపు లాంఛనమే**

గ్రామం లో మొత్తం పన్నెండు వేల పైచిలుకు ఓటర్లు ఉన్నారు. వారిలో 80 శాతం మంది ప్రజలు స్థానిక ఎలక్షన్లలో కాకుల మర్రి కుటుంబానికి మద్దతు ఇస్తారని బలంగా నమ్ముతున్నారు లక్ష్మణ్ బాబు దంపతులు. ప్రజలు ఆశీర్వదించి అత్యంత భారీ మెజారిటీతో గెలిపిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

రానున్న రోజుల్లో ఎటునాగారం అభివృద్ధి చేయాలంటే అది మాతోనే సాధ్యం అంటూ ప్రజలంతా ప్రస్తుత రాజకీయాలను నిశితంగా గమనిస్తున్నారని, అభివృద్ధి చేసే "ఉంగరం "గుర్తు ను నమ్ముతున్నారని, ఎటునాగారం ప్రజలంతా తమ వైపే ఉన్నారంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీవారి హుండీ విషయంలో జగన్ క్షమాపణ చెప్పాలి

**నెల్లూరు, డిసెంబరు5 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ అహంకారంతో మాట్లాడితే ఏ దేవుడు కూడా క్షమించరనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడినందుకు జగన్ వెంటనే క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు. ఇవాళ(శుక్రవారం) నెల్లూరు వేదికగా మీడియాతో మాట్లాడారు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.తిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ అంటే అంత లోకువగా ఉందా అని ఫైర్ అయ్యారు. పరకామణి చోరీ కేసు విషయంలో అహకారంతో జగన్ మాట్లాడిన తీరును హిందూ సమాజం క్షమించదని వార్నింగ్ ఇచ్చారు.టీటీడీ హుండీ చోరీ చేస్తే తప్పేంటని అంటావా...? అని ఫైర్ అయ్యారు. పవిత్రమైన శ్రీవారి హుండీలో చేయి పెట్టినా తప్పు లేదన్నట్లుగా మాట్లాడుతావా...? అని మండిపడ్డారు.శ్రీవారినే నిలువు దోపిడీ చేశావు.'వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న తర్వాత కోరికలు తీరిన భక్తులు తమ నగలను శ్రీవారికి సమర్పించుకుంటారని..




కానీ నువ్వు శ్రీవారినే నిలువు దోపిడీ చేసిన రకం. సీఎంగా ఉన్నప్పుడు శ్రీవారి విషయంలో నువ్వు అనేక పాపాలు చేశావు. ఆ పాపాలే శాపాలై నిన్ను 11 సీట్లకు పరిమితం చేసింది. అయినా ఇంకా విమర్శిస్తునే ఉన్నావు. శ్రీవారి హుండీ నుంచి రూపాయి తీసినా పాపమే... అలాంటింది పరకామణి చోరీ... ఏదో చిన్న చోరీ అంటావా..? నీకు ఎంత ధైర్యం. ఒకటి గుర్తుంచుకో.. నువ్వు చేసిన పాపాలకు ఎక్కడ దాకున్నా మీ దేవుడు కూడా అసహ్యించుకుంటారు. భగవంతుడి విషయంలో అహంకారపూరితంగా మాట్లాడిన నిన్ను మీ దేవుడు కూడా క్షమించరు. శ్రీవారి హుండీ విషయంలో జగన్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి. వైసీపీలోని హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు కూడా మరో మతాన్ని విమర్శిస్తే సమర్థించరు' అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు.

# 400 ఇండిగో విమానాలు రద్దు ఎయిర్‌పోర్టుల్లో ప్యాసింజర్ల పడిగాపులు కేంద్రంపై రాహుల్ విమర్శలు




**దిల్లీ :** దేశంలోని అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో సేవల్లో కొన్నిరోజులుగా తీవ్రమైన అంతరాయం ఏర్పడుతోంది. నాలుగు రోజులుగా కొనసాగుతున్న సంక్షోభం వల్ల దేశవ్యాప్తంగా వందలాది విమానాలు రద్దు అవ్వడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని విమానాశ్రయాల్లో పరిస్థితి నియంత్రణలో లేకపోవడంతో ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఎక్కడ చూసినా లగేజీ- ఆందోళనలో ప్రయాణికులుదిల్లీ విమానాశ్రయంలో వేలాది బ్యాగులు టెర్మినల్‌లో పేరుకుపోయాయి. 12-14 గంటల పాటు ప్రయాణికులు నీరు, భోజనం కూడా అందక తీవ్ర అసహనానికి గురయ్యారు. "12 గంటల నుంచి ఎదురు చూస్తున్నాం. ఒక్కసారి ఒక గంట, మరోసారి రెండు గంటలు అని చెబుతున్నారు. పెళ్లికి వెళ్లాలి, లగేజీ లేదు, సమాచారం లేదు. ఇది మానసిక యాతనే" అని ఒక ప్రయాణికుడు ఆవేదన వ్యక్తం చేశాడు. హైదరాబాద్, చెన్నై, గోవా విమానాశ్ర యాల్లో కూడా పరిస్థితి భిన్నంగా ఏం లేదు. అక్కడ కూడా కొందరు ప్రయాణికులు ఆగ్రహంతో అరుస్తూ, నినాదాలు చేస్తూ సిబ్బందిని ప్రశ్నిస్తూ కనిపించారు. కొంతమంది ఎయిర్‌లైన్స్ కౌంటర్లను చుట్టుముట్టి వివరాలు అడిగారు. గోవా ఎయిర్‌పోర్టులో పోలీసులు ప్రయాణికులను శాంతింపజేయాల్సి వచ్చింది. రాజకీయ నాయకులు ఇలా!ఇండిగో విమాన రద్దులు, ఆలస్యాల నేపథ్యంలో రాజకీయ నేతలు కూడా స్పందించారు. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇది ప్రభుత్వపు మోనోపాలి మోడల్ ఫలితమని వ్యాఖ్యానించారు. న్యాయమైన పోటీ లేకపోవడం వల్లనే ఇటువంటి గందరగోళం జరుగుతోందని ఆయన విమర్శించారు. రాజ్యసభలో శివసేన (ఉద్ధవ్ ఠాక్రే వర్గం) ఎంపీ ప్రియాంకా చతుర్వేది నిబంధన 180 కింద నోటీసు ఇవ్వడంతో పాటు పౌర విమానయాన మంత్రిత్వశాఖ స్పందించాలని డిమాండ్ చేశారు. వేలాది ప్రయాణికుల భద్రత, సౌకర్యం ప్రమాదంలో పడటం అత్యంత ప్రాధాన్యమైన అంశమని పేర్కొన్నారు.వివిధ విమానాశ్రయాల్లో ఇండిగో శుక్రవారం నాడు 400కి పైగా విమానాలను రద్దు చేసింది. దిల్లీ విమానాశ్రయంలో బయలుదేరే, రాకపోకలతో సహా 220 కి పైగా విమానాలు రద్దు అయ్యాయి. ముంబయిలో 118 విమానాలు, బెంగళూరులో 100, హైదరాబాద్?లో 75, కోల్‌కతాలో 35, చెన్నైలో 26, గోవాలో 11 ఇండిగో విమానాలను రద్దు చేసింది. విశాఖపట్నం విమానాశ్రయంలో 49 డిపార్చర్లు, 43 అరైవల్స్ రద్దు కాగా, పుణె విమానాశ్రయం 16 అరైవల్స్, 16 డిపార్చర్లు రద్దు చేసినట్లు ప్రకటించింది. పుణెలో పార్కింగ్ బేలు ఇండిగో విమానాలతో నిండిపోవడంతో ఇతర ఎయిర్‌లైన్స్ విమానాలకూ ఇబ్బంది ఎదురైంది. సంక్షోభానికి కారణాలు ఏమిటి?ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్ () నూతన దశ అమలులో వచ్చిన మార్పులు, క్రూ ప్లానింగ్‌లో లోపాలు, శీతాకాలం కారణంగా ఆపరేషనల్ పరిమితులు, సిబ్బంది కొరత డీజీసీఏ సమీక్షలో ప్రధాన కారణాలుగా తేలాయి. ఈ నేపథ్యంలో ఇండిగో ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్ () నిబంధనల నుంచి ఎయిర్‌బస్ ఏ320 విమానాలకు మినహాయింపు కల్పించాలని డీజీసీఏను కోరింది. డీజీసీఏ ఇంకా నిర్ణయం ప్రకటించలేదు. ఇండిగో స్పందనవిమానాల ఆలస్యం, రద్దుపై ఇప్పటికే ఇండిగో సంస్థ స్పందించింది. వచ్చే ఏడాది ఫిబ్రవరికి 10 నాటికి ఇండిగో విమానాలన్నీ సాధారణ స్థాయికి చేరుకోలేవని అధికారులు చెబుతున్నారు. ఈనెల 8 నుంచి విమానాలను తగ్గించనున్నట్లు వెల్లడించారు. ఈ అసౌకర్యానికి గానూ ప్రయాణికులకు ఎయిర్‌లైన్ క్షమాపణలు తెలియజేశారు.

# వికసిత్ భారత్‌కు అవసరమైన ప్రతీ సహకారం అందిస్తాం



**న్యూ ఢిల్లీ :**భారత్- రష్యా స్నేహసంబంధాలకు చారిత్రక నేపథ్యం ఉందని రష్యా అధ్యక్షుడు పుతిన్? పేర్కొన్నారు. ద్వైపాక్షిక భేటీలో ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై మోదీ, తాను చర్చించామని చెప్పారు. భారత్?కు నిరంతరాయంగా ఇంధన సరఫరా చేస్తామని పుతిన్ హామీ ఇచ్చారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో భాగంగా ఆయిల్, గ్యాస్ బొగ్గు అన్నింటినీ సరఫరా చేస్తామని వెల్లడించారు. వికసిత్ భారత్?కు అవసరమైన ప్రతీ సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. భారత ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చల అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో పుతిన్ ప్రసంగించారు."ఇంధన రంగంలో కూడా విజయవంతమైన భాగస్వామ్యం ఉంది. భారత ఇంధన రంగం అభివృద్ధికి ఆయిల్, గ్యాస్, బొగ్గుతో సహా అవసరమయ్యే అన్నింటిని సరఫరా చేయడానికి మేము భారత్‌తో వ్యాపార భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నాం. వేగంగా ఎకానమీ వృద్ధి చెందుతున్న భారత్‌కు అంతరాయం లేకుండా ఇంధన సరఫరాను కొనసాగించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. మేము అతిపెద్ద భారత అణు విద్యుత్ కేంద్రాన్ని నిర్మించే ప్రాజెక్టుపై పని చేస్తున్నాం. ఇప్పటికే ఆరు రియాక్టర్లలో మూడింటిని ఇంధన నెట్‌వర్క్‌కు అనుసంధానించాం. మీతో సంతోషంగా ఒకటి పంచుకోవాలని కోరుకుంటున్నాను. ద్వైపాక్షిక చెల్లింపుల కోసం భారత్, రష్యా క్రమంగా జాతీయ కరెన్సీలను ఉపయోగించే దిశగా కదులుతున్నాయి. వాణిజ్య చెల్లింపులలో దీని వాటా ఇప్పటికే 96 శాతం ఉంది.'పుతిన్, రష్యా అధ్యక్షుడుద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి కట్టుబడి ఉన్నాంఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి కట్టుబడి ఉన్నామని, రెండు దేశాల వాణిజ్యం 64 బిలియన్ డాలర్ల నుంచి వంద బిలియన్ డాలర్లకు పెరగాలని ఆకాంక్షించారు. ఇరుదేశాల ఉమ్మడి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. చమురు, సహజవాయువు, బొగ్గు సరఫరాకు ఒప్పందాలు చేసుకున్నామని, వైద్య, వ్యవసాయ రంగాల్లో కలిసి ముందుకెళ్తామని వివరించారు."మోదీతో నిర్మాణాత్మక చర్చలు జరిగాయి. ముఖ్యంగా ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించాం. భారత్‌తో కీలక ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి కట్టుబడి ఉన్నాం. ఇరుదేశాల వాణిజ్యం 64 బిలియన్ డాలర్ల నుంచి వంద బిలియన్ డాలర్లకు పెరగాలి. ఇరుదేశాల ఉమ్మడి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు కట్టుబడి ఉన్నాం. ఇరుదేశాల మధ్య రవాణా అనుసంధానం పెంచడం మా లక్ష్యం. అంతర్జాతీయ ఉత్తర, దక్షిణ రవాణా కారిడార్‌ను ఏర్పాటు చేస్తాం. భారత్‌లో అతిపెద్ద న్యూక్లియర్ ప్లాంట్ ఏర్పాటుకు సహకరిస్తాం. చమురు, సహజవాయువు, బొగ్గు సరఫరాకు ఒప్పందాలు చేసుకున్నాం. వైద్య, వ్యవసాయ రంగాల్లో కలిసి ముందుకెళ్తాం. పరిశ్రమల స్థాపన, ఆధునిక యంత్రాల తయారీలో సహకారం అందిస్తాం. రష్యాలో భారతీయ భాషల చిత్రాలను ప్రోత్సహిస్తాం. అణువిద్యుత్ సహా పలు రంగాల్లో కీలక ఒప్పందాలు చేసుకున్నాం. రెండు దేశాల మధ్య వ్యూహాత్మక రక్షణ, వాణిజ్య ఒప్పందాలు జరిగాయి." అని పుతిన్? అన్నారు.

# వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లోకి బిహార్ సీఎం నీతీశ్




**బిహార్ :** ముఖ్యమంత్రి, జేడీయూ అధినేత నీతీశ్ కుమార్ 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' చోటు సంపాదించారు. ఏకంగా 10సార్లు బిహార్ సీఎం కావడంతో ఆయనకు 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో స్థానం లభించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ బ్రిటన్ రాజధాని లండన్‌లోని 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' సంస్థ ప్రధాన కార్యాలయం నుంచి సీఎం నీతీశ్‌కు ఒక ప్రశంసా పత్రం అందింది. నీతీశ్ కుమార్ బిహార్ ముఖ్యమంత్రిగా పదోసారి ప్రమాణ స్వీకారం చేయడం ద్వారా చారిత్రక రికార్డును సృష్టించారని తెలిపింది. భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో 1947 నుంచి 2025 వరకు ఒక రాష్ట్రానికి పదిసార్లు ముఖ్యమంత్రిగా సేవలు అందించిన తొలి నేత నీతీశ్ కుమార్ అని ప్రశంసా పత్రంలో పేర్కొంది. ఈ విజయం బిహార్‌తో పాటు యావత్ భారతదేశానికే గర్వకారణమని కొనియాడింది.నీతీశ్‌ది అత్యంత అరుదైన, విశేషమైన విజయం"నీతీశ్ కుమార్ రికార్డు భారత ప్రజాస్వామ్య స్థిరత్వం, ఆయన బలమైన నాయకత్వం, ప్రజల పట్ల ఉన్న అంకితభావానికి ప్రతీక. ఒక రాష్ట్రానికి పదిసార్లు సీఎం అయ్యే అవకాశం దక్కడం ఏ ప్రజాస్వామిక వ్యవస్థలోనైనా అత్యంత అరుదైన, విశేషమైన విజయం. ఈ విజయం మరెంతో మందికి వ్యక్తిగత ప్రేరణ అందిస్తోంది. పరిపాలనా స్థిరత్వం, అభివృద్ధి, సామాజిక సంక్షేమం పట్ల నీతీశ్‌కు ఉన్న నిబద్ధతను బిహార్ ప్రజలు బలంగా నమ్ముతున్నారు. ఆయన పాలనా విధానాలు, దూరదృష్టిపై ప్రజలు నిస్సంకోచంగా ఆమోద ముద్ర వేస్తున్నారు. నీతీశ్‌ది ఒక ఆదర్శప్రాయమైన విజయం. ఇది జాతీయ, అంతర్జాతీయ స్థాయి రాజకీయ చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిపోతుంది. అందుకే నీతీశ్ కుమార్ పేరును అధికారికంగా 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో చేర్చాం. ఆయనకు అధికారిక ధృవీకరణ పత్రం కూడా అందిస్తాం" అని ప్రశంసా పత్రంలో 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' సంస్థ ప్రస్తావించింది.అంతర్జాతీయ స్థాయికి నీతీశ్ విజయం : సంజయ్ ఝా, జేడీయూ"నీతీశ్ కుమార్ పేరు 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లోకి ఎక్కడం చాలా సంతోషాన్ని కలిగించే అంశం. నీతీశ్‌కు ఈ గౌరవం దక్కడం యావత్ బిహార్ రాష్ట్రానికి గర్వకారణం. అత్యధికంగా 10సార్లు బిహార్ సీఎం అయినందుకు నీతీశ్‌కు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు దక్కింది. నిజంగానే ఇది అరుదైన విజయం. సీఎంగా ఇన్ని ఛాన్స్‌లు ఇప్పటిదాకా ఎవరికీ రాలేదు. సీఎం నీతీశ్‌ను అభినందిస్తూ 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' నుంచి ప్రశంసా పత్రం వచ్చింది. నీతీశ్ సాధించిన రాజకీయ విజయం ఇప్పుడు అంతర్జాతీయ స్థాయి చర్చనీయాంశంగా మారింది. బిహార్ వికాసం కోసం నీతీశ్ చేస్తున్న నిరంతర కృషి మరోసారి ప్రపంచానికి తెలిసింది" అని పేర్కొంటూ జేడీయూ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ ఝా 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు.

# నచ్చిన వాచీలు పెట్టుకుంటాం శాంటోస్ డి కార్టియర్ వాచ్‌పై డీకే క్లారిటీ



**బెంగళూరు:** కరాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఒకే రకమైన ఖరీదైన వాచీలు ధరించడం చర్చనీయాంశమవుతోంది. డీకే ధరించిన శాంటోస్ డి కార్టియర్ వాచ్‌ను లెక్కల్లో చూపించలేదంటూ శాసన మండలిలో విపక్ష నేత చదలవాడి నారాయణ స్వామి ఇటీవల వ్యాఖ్యానించడం తాజా చర్చకు కారణమైంది. అయితే ఈ ఆరోపణలను డీకే శివకుమార్ శుక్రవారంనాడు ఖండించారు. తన ఆస్తులన్నీ పారదర్శకంగా ఉన్నాయని చెప్పారు. బాధ్యత కలిగిన నారాయణస్వామి వంటి వ్యక్తులు ఇలాంటి నిరాధార ఆరోపణలు చేయడం తగదని అన్నారు.తన వద్ద రూ.9 లక్షలు విలువచేసే రోలెక్స్, రూ.23.9 లక్షలు, రూ.12.06 లక్షలు విలువ చేసే రెండు కార్టియర్ వాచ్‌లు ఉన్నట్టు లోకాయుక్తకు తాను అఫిడవిట్ సమర్పించానని డీకే తెలిపారు. ఆ డాక్యుమెంట్ కాపీని కూడా ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో షేర్ చేశారు.'మిస్టర్ నారాయణ స్వామి... ఇదిగో నేను లోకాయుక్తకు సమర్పించిన అఫిడవిట్. మీలాంటి బాధ్యతల కలిగిన వ్యక్తి ముందువెనుకలు చూసుకోకుండా మాట్లాడటం తగదు. ఇందు వల్ల మీకు పెరిగే గౌరవం ఏమీ ఉండదు. నేను పారదర్శకంగా ఉండే వ్యక్తిని. నిజమే చెబుతాను, ఏదీ దాటిపెట్టే ప్రసక్తే లేదు' అని డీకే పేర్కొన్నారు. నచ్చిన వాచ్‌లు ధరించే హక్కు తనకు, ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు ఉందని స్పష్టం చేశారు.దీనికి ముందు నారాయణ స్వామి మాట్లాడుతూ, సీఎం, డీప్యూటీ సీఎం ఒకరకమైన వాచ్‌లు ధరించడం బాగానే ఉందని, అయితే ఆయన (డీకే) అబద్ధం చెప్పడం ఎందుకని ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ అఫిడవిట్‌లో రోలెక్స్ వాచ్ (రూ.9 లక్షలు), హబ్లాట్ వాచ్ (రూ.23.9 లక్షలు) ఉన్నట్టు ఆయన పేర్కొన్నారని, కానీ సిద్ధరామయ్య, శివకుమార్‌లు కార్టియర్ వాచ్‌లు ధరించారని అన్నారు. 'మీరెక్కడ కార్టియర్ గురించి డిక్లేర్ చేశారు? అది దొంగిలించిన ఆస్తా, కొన్న ఆస్తా' అని ప్రశ్నించారు. కాగా, గతంలో సిద్ధరామయ్య మొదటిసారి సీఎంగా ఉన్నసమయంలో 'హబ్లాట్ వాచ్' వివాదం తలెత్తడంతో దాన్ని స్టేట్ ప్రాపర్టీగా పేర్కొంటూ అసెంబ్లీ సెక్రటేరియట్‌కు ఆయన అందజేశారు.

# లివిన్ రిలేషన్‌పై రాజస్థాన్ హైకోర్టు సంచలన వ్యాఖ్యలు





**జైపూర్:** రాజస్థాన్ హైకోర్టు లివిన్ రిలేషన్‌షిప్‌పై సంచలన వ్యాఖ్యలు చేసింది. యుక్త వయసు వచ్చిన ఇద్దరు వ్యక్తులు సహజీవనం చేయవచ్చు అని కోర్టు అభిప్రాయపడింది. ఒకవేళ ఆ ఇద్దరికీ పెళ్లి ఈడు రాకున్నా.. లివిన్ రిలేషన్‌లో కొనసాగవచ్చు అని కోర్టు వెల్లడించింది. పెళ్లి వయసు నెపంతో రాజ్యాంగ హక్కుల్ని కొట్టిపారేయలేమని కోర్టు పేర్కొన్నది. జస్టిస్ అనూప్ ధండ్ తన తీర్పులో ఈ వ్యాఖ్యలు చేశారు. 18 ఏళ్ల మహిళ, 19 ఏళ్ల అబ్బాయి.. తాజాగా రాజస్థాన్ హైకోర్టులో పిటీషన్ వేశారు. పరస్పర అంగీకారంతోనే ఇద్దరం రిలేషన్‌లో ఉన్నామని ఆ జంట కోర్టుకు చెప్పింది. 2025, అక్టోబర్ 27వ తేదీన సహజీవనం చేస్తామని ఓ ఒప్పందం కూడా కుదుర్చుకున్న విషయాన్ని ఆ జంట వెల్లడించింది.అయితే అమ్మాయికి చెందన కుటుంబం ఆ లివిన్ రిలేషన్‌ను వ్యతిరేకిస్తున్నది. తమను చంపేస్తామని అమ్మాయి ఫ్యామిలీ బెదిరిస్తున్నట్లు ఆ జంట పిటీషన్‌లో పేర్కొన్నది. పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదును ఎవరూ పట్టించుకోవడం లేదని కూడా ఆ జంట తమ పిటీషన్‌లో ఆరోపించింది. ఆ పిటీషన్‌ను వ్యతిరేకిస్తూ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వివేక్ చౌదరీ వాదించారు. అబ్బాయికి 21 ఏళ్లు నిండలేదని, ఇంకా అతనికి పెళ్లి వయసు రాలేదని కోర్టుకు తెలిపారు. సహజీవనం కొనసాగించేందుకు అతనికి పర్మిషన్ ఇవ్వవద్దు అని కోర్టుకు వెల్లడించారురు.కానీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనను కోర్టు కొట్టివేసింది. పెళ్లి వయసు రాలేదని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 21, స్వేచ్ఛా హక్కును హరించలేమని కోర్టు పేర్కొన్నది. భారతీయ చట్టాల ప్రకారం లివిన్ రిలేషన్‌ను నిషేధించలేమని, నేరంగా చూడలేమని కోర్టు చెప్పింది. పిటీషన్‌లో ఉన్న అంశాలను పరిశీలించాలని బిల్వారా, జోద్‌పూర్ పోలీసుల్ని జస్టిస్ ధండ్ ఆదేశించారు. యువ జంటకు రక్షణ కల్పించాలని కోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది.

# దేవస్థానం సంపద దేవునిదే సుప్రీం సంచలన తీర్పు



**న్యూ ఢిల్లీ :**దేవస్థానాలకు సంబంధించిన సంపదపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సంచలన తీర్పు నిచ్చింది. దేవస్థానం సంపద దేవునిదేనని స్పష్టం చేసింది. దేవస్థానం డబ్బును సహకార బ్యాంకుల మనుగడకు ఉపయోగించరాదని తేల్చి చెప్పింది. దేవస్థానం డిపాజిట్లను తిరిగి ఇవ్వాలన్న కేరళ హైకోర్టు ఆదేశాలను కేరళ సహకార బ్యాంకులు సుప్రీంకోర్టులో సవాలు చేశాయి. దీనిపై సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం తాజాగా విచారణ చేపట్టింది. కేరళ హైకోర్టు తీర్పులో తప్పేమీ లేదని సుప్రీంకోర్టు తెలిపింది.విచారణ సందరరేగా జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ.. 'సహకార బ్యాంకుల్ని కాపాడటం కోసం గుడి డబ్బుల్ని వాడతారా? దేవుడి డబ్బుల్ని కేవలం గుడి ప్రయోజనాల కోసం మాత్రమే వాడాలి. అది ఆదాయ మార్గం కాకూడదు. సహకార బ్యాంకుల్ని కాపాడే మార్గం అస్సలు కాకూడుదు. సహకార బ్యాంకులు ప్రజల నమ్మకాన్ని పొందాలి. కస్టమర్లను ఆకర్షించలేకపోవటం..అన్నది సహకార బ్యాంకుల సమస్య' అని అన్నారు.

# మమ్మల్ని క్షమించండి.. డిసెంబర్ 10 నుంచి యథావిధిగా సర్వీస్‌లు



**ఢిల్లీ :** ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభం ఇప్పట్లో సమసిపోయేలా లేదు. వందల సంఖ్యలో సర్వీస్‌ల రద్దుతో ప్రయాణికులు అగచాట్లు పడుతున్న వేళ.. కేంద్రప్రభుత్వం అత్యున్నత స్థాయి విచారణకు ఆదేశించింది. ముంబై, ఢిల్లీ విమానాశ్రయాల్లో భారీగా ప్రయాణికులు నిరీక్షిస్తున్న అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి. ఓవైపు నష్టాలు.. మరోవైపు ప్యాసింజర్స్ కష్టాలపై శుక్రవారం ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బెర్స్కీలక ప్రకటన చేశారు. ఊహించని అంతరాయానికి తమను క్షమించాలని కోరిన ఆయన.. శుక్రవారం ఒక్కరోజే వెయ్యికిపైగా విమానాలు రద్దు చేశామని వీడియో మెసేజ్ విడుదల చేశారు.'కొన్ని రోజులుగా విమాన సర్వీస్‌ల విషయంలో అంతరాయాలు చూస్తున్నాం. అప్పటి నుంచి ఈ పరిస్థితి మరింత జఠిలంగా మారింది. డిసెంబర్ 5, శుక్రవారం మాత్రం సర్వీస్‌లపై తీవ్ర ప్రభావం పడింది. ఈ ఒక్కరోజే 1000కి పైగా విమానాలను రద్దు చేశాం. ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందుకు నా తరఫున, మా సంస్థ ఇండిగో తరఫున మీఅందరికీ క్షమాపణలు తెలియజేస్తున్నా. సర్వీస్‌లు ఆలస్యంగా నడవడం, పలు విమానాలు రద్దు కావడంతో చాలామంది కష్టాలు పడుతున్నారు. ఇండిగోలో సాధారణ పరిస్థితులు నెలకొనడానికి కనీసం పది రోజులు పట్టేలా ఉంది. డిసెంబర్ 10-15 వరకూ సర్వీస్‌లు యథావిధిగా నడిచే అవకాశముంది' అని పీటర్స్ పేర్కొన్నారు.

# శ్రీలంక ను కుదిపేసిన దిత్వా .. 486 మంది మృతి

**శ్రీలంక :** దిత్వా తుఫాన్ ద్వీప దేశం శ్రీలంకను కుదిపేసింది. తుఫాను బీభత్సానికి కుండపోత వర్షాలు కురిశాయి. దీంతో ఎక్కడికక్కడ వరదలు () సంభవించాయి. ఇళ్లు కూలిపోయాయి. కొండచరియలు విరిగిపడ్డాయి. అనేక పట్టణాలు పూర్తిగా నీట మునిగాయి. వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు.శ్రీలంక విపత్తు నిర్వహణ కేంద్రం వెల్లడించిన వివరాల ప్రకారం.. 20 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. రోడ్లు, వంతెనలు కొట్టుకుపోవడంతో జనజీవనం స్తంభించింది. దిత్వా తుఫాను బీభత్సానికి భారీగా ఆస్తి ప్రాణ నష్టం సంభవించింది. నవంబర్ 16 నుంచి ఇప్పటి వరకూ 486 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 341 మంది ఆచూకీ గల్లంతయింది. ఈ సంక్షోభ సమయంలో భారత దేశం శ్రీలంకకు అండగా నిలుస్తోంది. 'ఆపరేషన్ సాగర్ బంధు' పేరుతో మానవతా సాయాన్ని అందజేస్తోంది. జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్‌డీఆర్ఎఫ్), భారత వాయు సేన ప్రజల ప్రాణాలను కాపాడుతున్నాయి.

# పాకిస్థాన్ రక్షణ దళాల తొలి చీఫ్‌గా అసిమ్ మునీర్ నియామకం



**ఇస్లామాబాద్:** ఫీల్డ్ మార్షల్ సయ్యద్ అసిమ్ మునీర్ మరింత శక్తివంతంగా తయారయ్యారు. రక్షణ దళాలకు తొలి చీఫ్‌గా ఆయన్ను నియమిస్తూ పాకిస్థాన్ అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారి ఆదేశాలు జారీ చేశారు. అయిదేళ్ల పాటు అసిమ్ మునీర్ .. సీడీఎఫ్(చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్)గా కొనసాగనున్నారు. చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్ పదవి కోసం మునీర్ పేరును పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రతిపాదించారు. అయితే ఆ ప్రతిపాదనకు ఆమోదం దక్కినట్లు పాక్ అధ్యక్ష కార్యాలయం తన ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేసింది.చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్ పాత్రను ఇటీవల పాకిస్థాన్ క్రియేట్ చేసింది. రాజ్యాంగంలో 27వ సవరణ ద్వారా గత నెలల ఈ పాత్రను ఏర్పాటు చేసింది. మిలిటరీ కమాండ్‌ను కేంద్రీకృతం చేసేందుకు పాక్ సర్కారు ఈ నిర?యం తీసుకున్నది. అసిమ్ మునీర్‌కు మరిన్ని అధికారాలు ఇవ్వాలని షెహబాజ్ సర్కారు కొన్నాళ్లుగా ప్రయత్నిస్తున్నది. వాస్తవానికి నవంబర్ 29వ తేదీన ఆర్మీ చీఫ్‌గా మునీర్ మూడేళ్ల కాలపరిమితి ముగిసింది. జహీర్ అహ్మద్ బాబర్ సిద్ధు సర్వీసును కూడా మరో రెండేళ్లకు పొడిగించారు. పాక్ సైనిక బలగాల ఆఫీసర్లు ఇద్దరికీ అసిప్ అలీ జర్దారి బెస్ట్ విషెస్ చెప్పారు.

# ఓట్ల రాజకీయంలో కుదేలవుతున్న ఆర్థిక వ్యవస్థ !

సమాజాం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలను ప్రభుత్వాలు అస్సలు పట్టించుకోవడం లేదు. ఏదైనా ఘోరం జరినప్పుడు సంతాపం తెలియచేయడం.. తరవాత మర్చిపోవడం షరమామూలుగా మారింది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో పాలనలో కొత్తదనం కనిపించడంలేదు. భవిష్యత్ నిర్మాణం దిశగా వారి ఆలోచనలు లేవు. అధికారం ఉందికదాని ప్రజాధానం వృధాగా ఖర్చు చేస్తున్నారు. లక్షల కోట్లు అప్పులు చేసి కుప్పలు పెడుతున్నారు. కెసిఆర్, జగన్ బాటలోనే రేవంత్, చంద్రబాబు నాయుడుల పాలన సాగుతోంది. ఉట్టి కెగరలేనమ్మ ఆకాశానికి ఎగిరిందన్న రీతిలో పాలకుల తీరు ఉంది. తెలంగాణలో స్థానిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఇక్కడ గ్రామాల్లో ప్రధానంగా కోతల బెడద విపరీతంగా ఉంది. గత సిఎం కెసిఆర్ కోతులు వాపస్ పోవాలె అని నినాదం ఇచ్చారు. అది అక్కడికే ఆగిపోయింది. కోతులుకూడా కెసిఆర్‌వి కోతలే అనుకున్నాయేమో గ్రామాలు వదలడం లేదు. గ్రామాలు మొదలుకుని పట్టణాల వరకు వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. మొన్నటికి మొన్న వీధి కుక్కల బారిన పడి ఓ మూగబాలుడు ఆస్పత్రి పాలయ్యాడు. వీటిని నిరోధించే కార్యక్రమం చేపట్టడం లేదు. కోతుల కారణంగా తెలంగాణ పల్లెల్లో జనజీవనం తీవ్ర ప్రభావం చూపుతోంది. పంటలు నాశనం అవుతున్నాయి. ఇళ్లన్నీ ధ్వంసం అవుతున్నాయి. ప్రజలపై పడి రక్కుతున్నాయి. దీంతో ప్రతి ఇల్లూ ఓ జైలులాగా తయారయ్యింది. ఇంటికి గేట్లు పెట్టుకుని ప్రజలు తాళాలు వేసుకుంటున్నారు. తినడానికి గతిలేని వారు కూడా ఇంటికో గేటు పెట్టుకోవడం తప్పనిసరి

అయ్యింది. తాజాగా ఈ విషయాన్ని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి లోక్‌సభలో ప్రస్తావించారు. తెలంగాణతో పాటు దేశం యావత్తూ సమస్య ఉందన్నారు. దీనిపై జాతీయ విధానం తీసుకోవాలని, కోతుల నిర్మూలన చర్యలు తీసుకోవాలని కోరారు. కానీ ఆయన అధికారపార్టీ ఎంపి అయినా చెవిటివాడి ముందు శంఖం పూరించినట్లే. దీనిపై స్పందిస్తారని అనుకోవడానికి లేదు. ఎందుకంటే పార్లమెంట్ ఆవరణలోకి కుక్కతో వచ్చారని కాంగ్రెస్ ఎంపి రేణుకాచౌదరిపై అధికార పార్టీ ఎంపి జగదాంబికాపాల్ రచ్చ చేశారు. ఇలాంటివి చేయడం సులభమే కానీ..వీధి కుక్కల బెడదను తప్పించే ప్రయత్నం మాత్రం చేయరు. ఇక ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత బస్సు పేరుతో వందలకోట్లు తగలేస్తున్నారు. ఉచిత బస్సు బదులు టిక్కెట్ల రేట్లు తగ్గించి, రోడ్లు వేసి, బస్ సర్వీసులను పెంచితే ప్రజలందరికీ ఉపయోగం. ఇవన్నీ ఎందుకు చర్చించాల్సి వస్తోందంటే సామాజిక సమస్యలపై ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యంగా ఉంటున్నాయి. గ్రామాల్లో కోతులు నిర్మూలించే వారికే ఓటు వేస్తామని పలు గ్రామాల్లో ప్రకటనలు చేస్తున్నారు. పోస్టర్లు అంటిస్తున్నారు. ఇది ప్రభుత్వానికి సిగ్గుచేటు. దీనిగురించి ఆలోచించాలి. ఇదొక్కటే కాదు..ఉచితాలపై ఆలోచించాలి. సమాజాన్ని నిర్వీర్యం చేస్తున్న ఉచిత పథకాలపై ఆలోచన చేయాలి. లేకుంటే దేశం అధోగతి పాలు కాగలదు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో పోటీపడి అమలు చేసే ఉచిత పథకాల వల్ల అభివృద్ధి కుంటు పడుతుందని గుర్తించాలి. అప్పులు చేసి ఉచిత పథకాలను అమలు చేయడం మంచిది కాదని వీరు గుర్తించడం లేదు. ఉచిత బియ్యం, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి. ఇవే కాకుండా దండగమారి ఖర్చులు కూడా తగ్గించాలి. హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాల ఖర్చులు కూడా వేలకోట్లల్లో ఉంటున్నాయి. రాజకీయ నాయకులు తమ పర్యటనలు, వ్యక్తిగత ఖర్చులు చూస్తే గుండె గుభేల్ మంటోంది. మాజీ



సిఎం కెసిఆర్ ఐటి రిటర్న్ కూడా ప్రభుత్వ డబ్బులతోనే వెళ్లదీసారు. అసెంబ్లీకి రాకున్నా జగన్,కెసిఆర్ లక్షల్లో జీతాలు పొందుతున్నారు. నిజానికి ఇవన్నీ తగ్గించు కోవాల్సిందే. ప్రజలనుకూడా ఉచిత పథకాలతో సోమరిపోతులను తయారుచేయడం తప్ప మరోటి కాదు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అభివృద్ధికి సూచిక కానేకాదు. ఈ పథకాన్ని అమలుచేయాలని మహిళలెవరూ కోరలేదు. దీనిని గొప్పగా ప్రకటించుకుని ఇన్ని వందల కోట్లు ఆర్టీసికి కట్టామని చెప్పు కోవడం సిగ్గుచేటు. అర్హులైన పేదవారి అభివృద్ధికి ప్రభుత్వాలు నిర్మాణాత్మకమైన సహాయ సహకారాలు అందించడంలో తప్పులేదు. అయితే ప్రజలను సోమరిపోతులుగా మార్చే ఉచిత పథకాలు ప్రగతిని దెబ్బతీస్తాయి. ఉచిత పథకాల వల్ల అనర్హులు సైతం వాటిని పొందడం ఎలా అని చూస్తున్నారు. తప్పుడు మార్గాలు అవలంబించి తమ పేర్లు పథకాల్లో ఉండేలా పైరవీలు చేస్తున్నారు. మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం పథకం వల్ల ఒరింగేదమి లేదు. ఆ డబ్బులను రోడ్లు బాగు చేయడానికి, బస్ టిక్కెట్ రేట్లను తగ్గించి, సర్వీసులను పెంచడానికి ఉపయోగిస్తే బాగుండేది.చార్జీ చెల్లించి ప్రయాణం చేయలేని వృద్దులు, వికలాంగులు, విద్యార్థులు, మహిళలకు ఈ సౌకర్యం కల్పిస్తే అభ్యంతరం ఉండదు. కానీ అందరినీ ఒకే గాటన కట్టి అమలు చేయడం సరికాదు. ప్రభుత్వ ఉద్యోగులైన స్త్రీలు, ఆర్థికంగా ఉన్న స్త్రీలు ఈ పథకాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ఒక రకంగా చెప్పాలంటే ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అనవసర ప్రయాణాలు పెరిగాయి.

దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంత నష్టం కలిగినా ఫరవాలేదు, మా పార్టీ ఎన్నికల్లో గెలవాలనే దుర్నీతిని రాజకీయ పార్టీలు అనుసరించి, ఉచిత పథకాలను అమలు చేస్తున్నాయి. వృద్ధాప్య పింఛన్లు, వికలాంగుల పింఛన్ల విషయంలో అనేక అవకతవకలు బయటపడు తున్నాయి. వాస్తవిక వయసును తగ్గించి, బోగస్ ఆధార కార్డులు పొంది, వృద్ధాప్య పింఛన్లు పొందుతున్న కేసులు ఎన్నో ఉన్నాయి. అంగవైకల్యం లేకపోయినా, డాక్టర్లను మేనేజ్ చేసి అనేకమంది వికలాంగుల పింఛన్లు పొందుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇక రేషన్ కార్డులు, బియ్యం జనాభాను మించి అమలు అవుతున్నాయి. రేషన్ కార్డుల ద్వారా పంపిణీ చేసే బియ్యం మాఫీయాలకు ఆదాయ వనరుగా మారింది. ఏపిలో పోర్టు నుంచి టన్నులకొద్దీ బియ్యం తరలినట్లు ప్రభుత్వమే గుర్తించింది. ప్రభుత్వం కిలో బియ్యానికి 42 రూపాయలు ఖర్చు చేస్తోంది. రేషన్ బియ్యం తినడానికి ఇష్టపడని ప్రజలు కేజీ 12 రూపాయల వంతున బయట అమ్ముకుంటున్నారు. వేల కోట్ల రూపాయలు ప్రజాధనం ఇలా వృథా అయిపోతోంది. ఈ విషయంలో పత్రికలు గానీ, రాజకీయ నాయకులు గానీ, ప్రభుత్వ అధికారులు గానీ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గానీ, జాతీయవాద సంస్థల నాయకులు గానీ చర్చించడం లేదు. ఎక్కడ తమ ఓట్లు పోతాయో అన్న భయం వారిని వెన్నాడుతోంది. అందుకే విపక్షంలో ఉన్నవారు సైతం ఉచిత పథకాలు మరిన్ని అమలుకు పట్టుబడుతున్నారు. ఉచిత పథకాలకు ఖర్చు చేసే ధనాన్ని మౌలిక సదుపాయాల కల్పనకు ఖర్చు చేస్తే రాష్ట్రాలు బాగుపడతాయి. విద్య,వైద్యరంగాలకు ఖర్చు చేయాలి. రోడ్లు అభివృద్ధి చేయాలి. కొతులు, కుక్కులను తరిమేందుకు ఉపయోగించాలి. దోమల నివారణకు ఉపయోగించాలి. చెత్త వేయకుండా నిరోధించాలి.

# గురువును దైవంగా భావించే సంస్కృతి మనది

**మనపై ఉపాధ్యాయుల ప్రభావమే ఎక్కువ**

**చదువుకు మీడియం అడ్డంకి కాదు**

**చిలకలూరిపేట పేరెంట్స్ మీట్‌లో పవన్ కళ్యాణ్**




**పల్నాడు,డిసెంబర్5:** గురువును దైవంగా భావించే అరుదైన సంస్కృతి మనదని, తల్లిదండ్రుల కంటే ఉపాధ్యాయులే మనల్ని ఎక్కువగా ప్రభావితం చేస్తారని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. చదువు చాలా బలమైన ఆయుధమని, లక్ష మెదళ్లను కదిలించే శక్తి విద్యకు మాత్రమే సాధ్యమని అన్నారు. ఏ మాధ్యమంలో చదివామనేది ముఖ్యం కాదని.. విభిన్న అంశాలపై పట్టు సాధించడం ముఖ్యమని సూచించారు. అబ్దుల్ కలాం వంటి వారు తమిళ మాద్యమంలో చదివి మిసైల్ మ్యాన్‌గా, రాష్ట్రపతిగా ఎదిగారని గుర్తుచేశారు. చిలకలూరిపేట ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశంలో పవన్ కళ్యాణ్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి సమావేశాలు నిర్వహించాలన్న మంత్రి లోకేష్ ఆలోచన అద్భుతమని డిప్యూటీ సీఎం ప్రసంసించారు. మైలవరపు కృష్ణ తేజ తాతగారు గుండయ్య పేరుతో కూడలి ఉండటం ఆయన సేవా నిరతిని గుర్తు చేసిందన్నారు. అప్పట్లో పెద్దలు పాఠశాలలకు స్థలాలు ఇచ్చేవారని, కానీ ఇప్పుడు కొందరు స్థలాలు లాక్కుంటున్నారని అగ్రహాం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్ పలు కీలక విషయాల గురించి మాట్లాడారు. పిఠాపురంలో విద్యార్థుల మధ్య చిన్న గొడవను కులాలకు అంటగట్టారని మండిపడ్డారు. కేరళలో తల్లిదండ్రుల సంఘాలు చాలా బలంగా ఉంటాయని, క్రియాశీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి సమావేశాల కారణంగా పిల్లల బలాబలాలు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. తల్లికి వందనం కార్యక్రమం 67 లక్షల మందికి అందించినట్లు తెలిపారు. పిల్లలు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ చాలా అద్భుతంగా ఉందని, వారు తయారు చేసిన పరికరాలు నైపుణ్యాన్ని తెలియజేస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. స్కూల్ క్రీడా మైదానం సరిపోవడం లేదని విద్యార్థులు తన దృష్టికి తెచ్చారని, క్రీడా మైదానం సమకూర్చే విషయం విద్యాశాఖ ఉన్నతాధికారులు పరిశీలించాలని అన్నారు. గ్రంధాలయంలో పిల్లల సంఖ్యకు సరిపడా పుస్తకాలు లేవని, తన వైపు నుంచి పూర్తి స్థాయి గ్రంథాలయం ఏర్పాటు చేసి పుస్తకాలు అందిస్తానని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. పిల్లల ఆలోచనలు మెరుగు పర్చటానికి లైబ్రరీ ఎంతో అవసరమని, ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంధాలయాల ఏర్పాటుకు జనసేన నేతలు, కార్యకర్తలు చేయూత అందించాలని కోరారు. పాఠశాలలో పది కంప్యూటర్లు మాత్రమే ఉన్నాయని, తన వైపు నుంచి 25 కంప్యూటర్లు పంపిస్తానని స్పష్టం చేశారు. బాలికలకు ఆత్మరక్షణ విద్య చాలా ముఖ్యమన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో పౌషకాహారం చాలా అవసరమని వివరించారు. చిన్నప్పుడు సోషల్ టీచర్ చెప్పిన అంశాలు తనన్ను ఇప్పుడు బలంగా నిలబెట్టాయన్నారు. విద్యార్థులను భవిష్యత్తు కోసం తయారు చేసే బాధ్యత ఉపాధ్యాయులదేనని పేర్కొన్నారు.మన జీవితాలను మార్చిన శాస్త్రవేత్తలను గుర్తు పెట్టుకుని గౌరవించటం తన తల్లి నుంచి నేర్చుకున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థిలోనూ నిగూఢమైన శక్తి ఉంటుందని వ్యాఖ్యానించారు. బూతులు మాట్లాడే రాజకీయ నాయకులను పట్టించుకోవద్దని, సినిమా కూడా చిన్న వినోదం మాత్రమేనని అన్నారు. మీ ఆలోచనలు, ప్రవర్తన మన దేశ భవిష్యత్తుని నిర్ణయిస్తాయన్నారు. స్థలాలు లాక్కునే వారి వల్లే పిల్లలకు క్రీడా మైదానాలు దొరకటం లేదని, స్కూల్ గ్రౌండ్ ఏర్పాటు విషయం అధికారులు త్వరగా ఆలోచించాలని సూచించారు. ఈ క్రమంలోనే, మాదకద్రవ్యాలతో తీవ్ర అనర్థం జరుగుతుందని, యువత అటు వైపు అస్సలు చూడొద్దని కోరారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు సమాజాన్ని నాశనం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు పోలీసులు దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు. గుంటూరు శేషేంద్ర శర్మ విద్యార్థుల భవిష్యత్తుపై రాసిన మాటలు స్ఫూర్తినిచ్చాయన్నారు. మనం సంపాదించినవి పోవచ్చు.. కానీ చదువు, జ్ఞానం ఎప్పటికి పోవని, వాటిని ఎవరూ దొంగిలించలేరని పేర్కొన్నారు. స్వయం వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన పాఠాలు చెబితే ఎందరో సమర్థులు తయారవుతారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.

# టాటా ట్రస్టు నుంచి భారీగా ఎన్నికల విరాళాలు..

## ఒక్క పైసా అందుకోని టీడీపీ, జనసేన!

గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రముఖ దేశీయ అతిపెద్ద వ్యాపార సంస్థల సమూహమైన టాటా గ్రూపు పెద్ద ఎత్తున విరాళాలు అందజేయడం చర్చనీయాంశం అవుతోంది. ఎన్నికలకు ముందు అధికార బీజేపీతోపాటు ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీకి కూడా టాటా గ్రూపు విరాళాల అందజేసింది. అదేవిధంగా వివిధ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలకు నిధులు సమకూర్చిన టాటా గ్రూపులోని ప్రొగ్రెసివ్ ఎలక్టోరల్ ట్రస్టు కొన్ని ముఖ్యమైన పార్టీలను విస్మరించడంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. టాటా గ్రూప్ తన వ్యాపారాల ప్రయోజనాలను




దృష్టిలో ఉంచుకోవడంతోపాటు ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాజకీయ పార్టీలకు ఎన్నికల విరాళాలు సమకూర్చుతుంటుంది. దేశంలోని ఇతర పెద్ద కార్పొరేట్ సంస్థల మాదిరిగానే టాటా గ్రూప్ కూడా విరాళాలు ఇస్తున్నట్లు చెబుతున్నారు. అయితే దేశంలోని మొత్తం పది పార్టీలకు విరాళాలు ఇచ్చిన టాటా గ్రూపునకు చెందిన పీఈటీ అత్యధికంగా కేంద్ర ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న బీజేపీకి రూ.757 కోట్లు అందజేయడమే చర్చనీయాంశం అవుతోంది. మొత్తం పది పార్టీలకు కలిపి రూ.914 కోట్లు విరాళంగా ఇవ్వగా, అందులో 83 శాతం నిధులను బీజేపీకే కేటాయించడంపై పెద్ద చర్చ జరుగుతోంది. పీఈటీ నుంచి ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీకి కేవంల రూ.77.3 కోట్లు మాత్రమే అందింది. ఇది బీజేపీకి అందిన విరాళంలో కేవలం 10 శాతం కూడా లేకపోవడం గమనార్హం. రెండు ప్రధాన జాతీయ పార్టీలతోపాటు తృణమూల్ కాంగ్రెస్, వైసీపీ, శివసేన, బీజేడీ, బీఆర్ఎస్, ఎల్జేపీ, జేడీయూ, డీఎంకే పార్టీలకు పీఈటీ నుంచి రూ.10 కోట్లు చొప్పున విరాళాలు అందాయి.

# శ్రీలంకను కుదిపేసిన దిత్వా తుఫాన్

**ఇప్పటి వరకూ 486 మంది మృత్యువాత**


**సుమారు 341 మంది ఆచూకీ గల్లంతు**



**కొలంబో,డిసెంబర్5:** దిత్వా తుఫాన్ ద్వీప దేశం శ్రీలంకను భారీగా కుదిపేసింది. తుఫాను బీభత్సానికి కుండపోత వర్షాలు కురిశాయి. దీంతో ఎక్కడికక్కడ వరదలు సంభవించాయి. ఇళ్లు కూలిపోయాయి. కొండచరియలు విరిగిపడ్డాయి. అనేక పట్టణాలు పూర్తిగా నీట మునిగాయి. వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. శ్రీలంక విపత్తు నిర్వహణ కేంద్రం వెల్లడించిన వివరాల ప్రకారం.. 20 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. రోడ్లు, వంతెనలు కొట్టుకుపోవడంతో జనజీవనం స్తంభించింది. దిత్వా తుఫాను బీభత్సానికి భారీగా ఆస్తి ప్రాణ నష్టం సంభవించింది. నవంబర్ 16 నుంచి ఇప్పటి వరకూ 486 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 341 మంది ఆచూకీ గల్లంతయింది. ఈ సంక్షోభ సమయంలో భారత దేశం శ్రీలంకకు అండగా నిలుస్తోంది. 'ఆపరేషన్ సాగర్ బంధు' పేరుతో మానవతా సాయాన్ని అందజేస్తోంది. జాతీయ విపత్తు స్పందన దళం , భారత వాయు సేన ప్రజల ప్రాణాలను కాపాడుతున్నాయి.

# బాలకృష్ణ అభిమానులకు నిరాశ

## అఖండ-2 వాయిదా వేసిన నిర్మాణ సంస్థ



**హైదరాబాద్,డిసెంబర్5:** బాలకృష్ణ – బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో రూపొందిన తాజా చిత్రం 'అఖండ 2' వాయిదా పడింది. ఈ సినిమా విడుదలపై కొన్ని గంటలుగా సందిగ్ధత నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం సమస్యల్లో చిక్కుకున్నట్లు వార్తలొచ్చాయి. గురువారం రాత్రి ప్లాన్ చేసిన ప్రీమియర్స్‌ను చిత్ర బృందం రద్దు చేయడంతో.. ఆ వార్తలకు బలం చేకూరింది. తాజాగా చిత్ర విడుదలను వాయిదా వేస్తున్నట్లు నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారం ఈనెల 5న థియేటర్లలో ఈ చిత్రం విడుదల కావాల్సిఉంది. ఈ మేరకు 14 రీల్స్ ప్లస్ సంస్థ ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. 'అనివార్య కారణాల వల్ల 'అఖండ 2' షెడ్యూల్ ప్రకారం విడుదల కావడం లేదు. ఈ విషయం పట్ల చింతిస్తున్నాం. ఈ క్షణం మాకు చాలా బాధాకరమైనది. ప్రతి అభిమాని, సినీ ప్రేమికుడికి ఇది కలిగించే నిరాశను మేము అర్థం చేసుకుంటాము. ఈ విషయాన్ని వీలైనంత త్వరగా పరిష్కరించడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తున్నాము. ఈ నిర్ణయం పట్ల కలిగిన అసౌకర్యానికి మా హృదయపూర్వక క్షమాపణలు.

# స్వల్పంగా పెరిగిన బంగారం ధరలు

**న్యూఢిల్లీ,డిసెంబర్5:** మగువలకు బంగారం ధరలు మళ్లీ షాకిచ్చాయి. నిన్న స్వల్పంగా తగ్గిన ధరలు.. శుక్రవారంమళ్లీ పెరిగిపోయాయి. రోజుకోలాగా బంగారం ధరలు హెచ్చు తగ్గులు అవుతున్నాయి. శుక్రవారం తులం గోల్డ్‌పై రూ.270 పెరగగా.. సిల్వర్ ధర మాత్రం దిగొచ్చింది. ఏకంగా రూ.4,000 తగ్గింది.బులియన్ మార్కెట్‌లో ఈరోజు 24 క్యారెట్ల 10 గ్రాముల ధరపై రూ.270 పెరిగి రూ.1,29,930 దగ్గర ట్రేడ్ అవుతుండగా.. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల ధరపై రూ.250 పెరిగి రూ.1,19,100 దగ్గర అమ్ముడవుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.210 పెరిగి రూ.97, 450 దగ్గర ట్రేడ్ అవుతోంది.వెండి ధర మాత్రం ఈరోజు భారీ ఉపశమనం కలిగింది.

చర్చ
తెలుగు దిన పత్రిక
శనివారం, డిసెంబర్ 06, 2025




# వైజాగ్ గడ్డపై టీమిండియా రికార్డులివే



భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరుగుతున్న మూడు వన్డేల సిరీస్ ఉత్కంఠభరితమైన దశకు చేరుకుంది. 1-1తో సిరీస్ సమం కావడంతో, డిసెంబర్ 6, 2025న విశాఖపట్నంలోని డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఏసీఏ-వీడీసీఏ క్రికెట్ స్టేడియంలో జరగనున్న చివరి మ్యాచ్ నిర్ణయాత్మకం కానుంది.విశాఖలో టీమిండియా రికార్డు. విశాఖపట్నం మైదానం భారత జట్టుకు ఎప్పుడూ కలిసొచ్చే వేదికగా నిలిచింది. ఇక్కడ టీమిండియా రికార్డులు చాలా బలంగా ఉన్నాయి.మొత్తం మ్యాచ్‌లు: ఇప్పటివరకు భారత్ ఈ మైదానంలో 10 వన్డే మ్యాచ్‌లు ఆడింది.ఓట ములు: కేవలం 2 మ్యాచ్‌లలో మాత్రమే ఓడిపోయింది.టై: ఒక మ్యాచ్ టైగా ముగిసింది.ఈ మైదానంలో భారత్ విజయాల శాతం 70% కంటే ఎక్కువగా ఉంది. అయితే, ఇక్కడ భారత్ చివరగా 2019లో వన్డే విజయా న్ని రుచిచూసింది. ఆ తర్వాత 2023లో జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఓటమి పాలైంది. ఇప్పుడు 6 ఏళ్ల తర్వాత మళ్లీ ఇక్కడ గెలిచి సిరీస్ కైవసం చేసుకోవాలని టీమిండియా పట్టుదలగా ఉంది.దక్షిణాఫ్రికా పరిస్థితి: మరోవైపు, దక్షిణాఫ్రికా జట్టుకు ఈ మైదానం పూర్తిగా కొత్త. ప్రోటీస్ జట్టు ఇప్పటివరకు ఈ వేదికపై ఒక్క వన్డే మ్యాచ్ కూడా ఆడలేదు. గతంలో ఇక్కడ ఒక టెస్టు (2019), ఒక టి20 (2022) ఆడినా, రెండింటిలోనూ ఓటమిపాలైంది.దీంతో వైజాగ్ గడ్డపై దక్షిణాఫ్రికా రికార్డు శూన్యం. 10 ఏళ్ల తర్వాత భారత్‌లో వన్డే సిరీస్ గెలవాలన్న వారి కల నెరవేరాలంటే ఇక్కడ చరిత్ర సృష్టించాల్సిందే.తుది జట్లు (అంచనా): భారత్: కె.ఎల్. రాహుల్ (కెప్టెన్/వికెట్ కీపర్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, ప్రసీద్ధ్ కృష్ణ, రిషబ్ పంత్, నితీష్ కుమార్ రెడ్డి, ధ్రువ్ జురేల్, తిలక్ వర్మ, హర్షిత్ రాణా, అర్షదీప్ సింగ్.దక్షిణాఫ్రికా: ఐడెన్ మార్క్రమ్, ర్యాన్ రికెల్టన్, టెంబా బావుమా (కెప్టెన్), క్వింటన్ డి కాక్ (వికెట్ కీపర్), మాథ్యూ బ్రీట్జ్కే, టోనీ డి జోర్జి, డెవాల్డ్ బ్రెవిస్, మార్కో జాన్సన్, కార్బిన్ బాష్, ప్రెనెల్లన్ సుబ్రియన్, ఆండ్రీ బెర్గర్, ఓట్నీల్ బార్ట్‌మన్, కేశవ్ మహారాజ్, లుంగి న్గిడి, రూబిన్ హర్మాన్.సిరీస్ డిసైడర్ కావడంతో ఈ మ్యాచ్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. సొంతగడ్డపై భారత్ తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తుందా లేదా దక్షిణాఫ్రికా చరిత్ర తిరగరాస్తుందా అనేది వేచి చూడాలి.

# మరో 16 శతకాల దూరంలో విరాట్



దక్షిణాఫ్రికాపై రెండు వన్డేలలో వరుసగా రెండు సెంచరీలు బాదిన విరాట్ కోహ్లీ మళ్లీ తన పూర్వపు రోజుల్ని గుర్తు చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఈ స్టార్ బ్యాటర్‌కు సంబంధించి దేశ క్రికెట్‌లో పెద్ద చర్చ నడుస్తోంది. అది..విరాట్ శతకాల 'సెంచరీ' చేస్తాడా అని! 37 ఏళ్ల కోహ్లీ సఫారీలపై రెండు శతకాలను (135, 102) కూడా మంచి స్ట్రయిక్ రేట్‌తో సాధించాడు. ఇటీవలి కాలంలో అతడి స్ట్రయిక్ రేట్‌పై విమర్శలు వ్యక్తమవుతున్న తరుణంలో..వాటిని తిప్పికొడుతూ వేగంగా పరుగులు చేశాడు. దక్షిణాఫ్రికాపై రెండో వన్డేలో సెంచరీ..విరాట్ కెరీర్‌లో 84వది. తాజా ఫామ్ 2016-17లో కోహ్లీ అద్భుత ప్రదర్శన రోజులను జ్ఞప్తికి తెస్తోంది. దీంతో అన్ని ఫార్మాట్లలో కలిపి సచిన్ చేసిన వంద శతకాల రికార్డును అతడు చేరుకోవడం సాధ్యం కావచ్చేమోనన్న చర్చ జరుగుతోంది. వన్డే వరల్డ్ కప్ 2027 అక్టోబరు-నవంబరులో దక్షిణాఫ్రికాలో జరగనుంది. ఇదే ఫిట్‌నెసను కాపాడుకుంటూ, క్రమం తప్పకుండా జట్టుకు ఎంపికైతే కనుక మెగా టోర్నీకి ముందు కోహ్లీకి మరో 25 వన్డేలు ఆడే అవకాశం లభిస్తుంది.ఆ దిశగాఅడుగులువన్డే ప్రపంచ కప్ నాటికీ ఇదే ఫామ్‌ను కొనసాగించాలనే పట్టుదలతో విరాట్ ఉన్నాడు. దాంతో విజయ్ హజారే ట్రోఫీ వన్డే టోర్నమెంట్‌లో ఆడాలని అతడు నిర్ణయించుకున్నాడు. ఈ నిర్ణయాన్ని క్రికెట్ పండితులు స్వాగతిస్తున్నారు. బెంగళూరులో జరిగే మూడు మ్యాచ్‌ల్లో ఢిల్లీకి కోహ్లీ ఆడనున్నట్టు సమాచారం.ఆత్మవిశ్వాసం రెండింతలు.ఇటీవలి కాలంలో పెద్దగా ఫామ్‌లో లేని విరాట్‌కు..సఫారీలపై చేసిన రెండు సెంచరీలు అతడిలో ఆత్మవిశ్వాసాన్ని ఇనుమడింపజేశాయి. కోహ్లీ గత రికార్డులను పరిశీలిస్తే ప్రతి 5-6 అంతర్జాతీయ ఇన్నింగ్స్‌లో ఒక శతకం సాధించాడు. కొన్ని సంవత్సరాల్లో అయితే ఆ రికార్డు మరింత మెరుగ్గా ఉండడం విశేషం. కానీ వయస్సు, కొన్ని అంతర్జాతీయ మ్యాచ్‌లే ఆడడం వల్ల కొంతకాలంగా అతడి శతకాల నిష్పత్తి తగ్గింది. పైగా టెస్టులు, టీ20లనుంచి ఇప్పటికే రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇక్కడి నుంచి..ప్రతి 4, కొట్టే రేట్‌ను కనుక విరాట్ కొనసాగిస్తే..12-16 శతకాలు సాధించేందుకు కనీసం 50-60 మ్యాచ్‌లు అవసరమవుతాయి..కానీ 2027 వన్డే వరల్డ్ కప్‌తో కలిపి కోహ్లీ కొంచెం అటూఇటూగా 36 మ్యాచ్‌లు మాత్రమే ఆడే చా న్సుంది. ఈ కోణంలో చూస్తే కోహ్లీ 2027 నాటికి వంద శతకాలు చేసే చాన్సులు దాదాపు కనిపించడం లేదు. అయితే పైన పేర్కొన్న మ్యాచ్‌ల కన్నా ఎక్కువ ఆడడంతోపాటు అత్యధిక సెంచరీల రేటు కలిగిన 2016-17 నాటి ఫామ్‌ను అందుకొంటే కోహ్లీ శతకాల 'సెంచరీ'కి చేరువ అయ్యే అవకాశాలు లేకపోలేదు. కానీ వన్డే వరల్డ్‌కప్ తర్వాత కోహ్లీ రిటైరవడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది.

# 12ఏళ్ల నిరీక్షణకు తెర- ఆసీస్ గడ్డపై రూట్ సెంచరీ- యాషెస్ రెండో టెస్టు



2025 యాషెస్ సిరీస్‌లో ఆస్ట్రేలియా- ఇంగ్లాండ్ మధ్య రెండో టెస్టులో తొలి రోజు ఆట ముగిసింది. ఇది డే/ నైట్ టెస్టు. బ్రిస్బేన్ లోని గబ్బా మైదానం వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్?లో తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 325- 9 స్కోర్?తో ఉంది. క్రీజులో జో రూట్ (135 పరుగులు), జోఫ్రా ఆర్చర్ (32 పరుగులు) ఉన్నారు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్ 6 వికెట్లతో చెలరేగాడు. ఇక మిచెల్ నజీర్, స్కాట్ బొలాండ్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. వాళ్లిద్దరే హైలైట్!తొలి ఇన్నింగ్స్‌లో ఇటు రూట్ బ్యాటింగ్, అటు ఆసీస్ పేసర్ మిచెల్ స్టార్క్ బౌలింగే హైలైట్. గబ్బా మైదానంలో పేస్‌తో స్టార్క్ బెంబేలెత్తించాడు. ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్లను ఔట్ చేసి పతనాన్ని శాసించాడు. అయితే స్టార్క్ బౌలింగ్?కు ఇంగ్లాండ్ బ్యాటర్లు ఒక్కొక్కరుగా దాసోహం అయిపోతే, జో రూట్ మాత్రం నిలబడ్డాడు. సూపర్ బ్యాటింగ్ స్కిల్స్?తో ఆకట్టుకున్నాడు. ఈ క్రమంలోనే తన టెస్టు కెరీర్?లో తొలిసారి ఆస్ట్రేలియా గడ్డపై తొలిసారి సెంచరీ సాధించాడు. రూట్ 181 బంతుల్లో 100 పరుగుల మార్క్ అందుకున్నాడు.12ఏళ్ల నిరీణక్షణకు తెరకాగా, ఆస్ట్రేలియా గడ్డపై రూట్? ఇప్పటిదాకా నాలుగు యాషెస్ సిరీస్?లు ఆడాడు. ఈ నాలుగింటిలో అతడు ఈ మ్యాచ్?కు ముందుదాకా ఆసీస్ గడ్డపై సెంచరీ చేయకపోవడం గమనార్హం. తాజా సెంచరీనే రూట్‌లో ఆస్ట్రేలియా గడ్డపై తొలి సెంచరీ. అక్కడ శతకం నమోదు చేసేందుకు రూట్ 30 ఇన్నింగ్స్?లు తీసుకున్నాడు. అలాగే రూట్? కెరీర్?లో ఇది 40వ టెస్టు సెంచరీ కావడం విశేషం.

# ల్ఐసీ నుంచి దిమ్మతిరిగే రెండు కొత్త ప్లాన్స్




కేంద్ర ప్రభుత్వ బీమా సంస్థ అయిన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాగురించి మనందరికీ తెలిసిందే. ఎప్పటినుంచో దేశ ప్రజల నోళ్లల్లో నానుతున్న ఈ సంస్థ.. ఎన్నో సేవింగ్స్ ప్లాన్‌ను తీసుకొస్తోంది. ప్రైవేట్ బీమా సంస్థలకు పోటీగా ఎప్పటికప్పుడు కొత్త కొత్త ప్లాన్లను ప్రవేశపెడుతోంది. ఇది కేంద్ర ప్రభుత్వ సంస్థ కాబట్టి.. ప్రజల్లో నమ్మకం ఎక్కువగా ఉండటం వల్ల ఎల్ఐసీలో పాలసీలు తీసుకునేవారు కోట్లల్లో ఉంటారు. మనం వివిధ పాలసీల ద్వారా ఇన్వెస్ట్ చేసే డబ్బులకు భద్రత ఉండటం, అధిక రాబడి కూడా వస్తుండటంతో ఎల్ఐసీలో పాలసీలు తీసుకునేవారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. తాజాగా ఎల్ఐసీ మరో రెండు ప్లాన్స్‌ను లాంచ్ చేసింది.ప్రొటెక్షన్ ప్లస్, బీమా కవచ్ పేరుతో ఎల్ఐసీ తాజాగా మరో రెండు ఇన్స్యూరెన్స్ ప్లాన్స్‌ను ప్రారంభించింది. ప్రొటెక్షన్ ప్లాస్ అనేది సేవింగ్స్ ప్లాన్ కేటగిరీలో ఉండగా.. బీమా కవచ్ అనేది రిస్క్ ప్రొటెక్షన్ ప్లాన్ కేటగిరీలో ఉంది. ఈ ప్లాన్ల పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

ఎల్ఐసీ ప్రొటెక్షన్ ప్లస్

-18 నుంచి 65 ఏళ్ల వయస్సు వారు అర్హులు

-గరిష్టంగా ఎంతైనా పెట్టుబడి పట్టవచ్చు


-యాక్సిడెంటల్ డెత్ బెనిఫిట్ రైడర్ సదుపాయం ఉంది

-పాలసీ తీసుకున్నవారికి మధ్యలో ఏమైనా అయితే బేసిక్ సమ్ అష్యూర్డ్ అమౌంట్‌తో పాటు బేస్ ప్రీమియం ఫండ్ వాల్యూ చెల్లిస్తారు.-మీరు ఎంచుకునే పాలసీ వ్యవధిని బట్టి ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది

-10,15,20,25 ఏళ్ల కాల వ్యవధి ఉంటుంది. ఇక 5,7,10,15 ఏళ్ల ప్రీమియం చెల్లింపు కాలాన్ని ఎంచుకోవచ్చు.

-పాలసీ తీసుకున్న ఐదేళ్ల తర్వాత మీరు పాక్షికంగా నగదును తీసుకునే అవకాశం ఉందిబీమా కవచ్ ప్లాన్ వివరాలు-18 నుంచి 65 ఏళ్ల మధ్య వయస్సు ఉన్నవారు అర్హులు-మినిమం రూ.2 లక్షలతో బీమా మొదలవుతుంది. గరిష్టంగా ఎంతైనా తీసుకోవచ్చు-ప్రీమియం ఒకేసారి లేదా 5,10,15 ఏళ్లు చెల్లించవచ్చు-కనిష్ట మెచ్యూరిటీ వయస్సు 28 ఏళ్ళుగా ఉండగా గరిష్ట వయస్సు 100 ఏళ్లుగా ఉంది.-ప్రమాదవశాత్తూ మరణిస్తే కుటుంబానికి ఆర్థిక భద్రతగా ఈ ప్లాన్ ఉంటుంది


# దేశ ప్రజలకు ఆర్బీఐ అదిరిపోయే గుడ్‌న్యూస్ ఈఎంఐలు కట్టేవారికి పండుగే




దేశ ప్రజలకు ఆర్బీఐ గుడ్‌న్యూస్ తెలిపింది. అందరూ ఊహించినట్లుగానే రెపో రేటును మరోసారి తగ్గించింది. ఇప్పటివరకు 5.5 శాతంగా ఉండగా.. శుక్రవారం దానిని 5.25 శాతానికి తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. అంటే 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఇక స్టాడింగ్ డిపాజిట్ ఫెలిసిటీని రేటును 5 శాతానికి పరిమితం చేయగా.. మార్జినల్ స్టాడింగ్ ఫెలిసిటీ రేటును 5.5 శాతంగా కొనసాగించింది. ఈ సంవత్సరంలో రెపో రేటును తగ్గించడం ఇది నాలుగోసారి. ఈ సంవత్సరంలో ఇప్పటివరకు మొత్తం 125 బేసిస్ పాయింట్లను తగ్గించింది. దీని వల్ల ఈఎంఐ చెల్లించేవారికి మరింతగా తగ్గనుంది. డిసెంబర్ 3 నుంచి ప్రారంభమైన ఆర్‌బీఐ మానిటరింగ్ కమిటీ సమావేశాలు నేటితో ముగిశాయి. ఈ మీటింగ్‌లో చర్చించిన అనంతరం రెపో రేటు తగ్గింపును ప్రకటించారు. రెపో రేటు తగ్గింపు తక్షణమే అమల్లో రానుందని ఆర్బీఐ వెల్లడించింది. ద్రవ్యోల్బణం తగ్గడం, జీడీపీ వృద్ధి కొనసాగుతున్న క్రమంలో ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకుంది. ఆర్థిక కార్యకలాపాలు మరింత మెరుగుపడటానికి ఆర్బీఐ తాజా డెసిషన్ ఉపయోగపడనుంది. రెపో రేటు తగ్గింపు వెనక కారణాన్ని ఆర్బీఐ తెలిపింది. ద్రవ్యోల్బణం అంచనా బాగా మెరుగుపడిందని, మునుపటి అంచనాల కంటే తక్కువగా ఉండే అవకాశం ఉందని గుర్తించామని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు.వచ్చే ఏడాది ప్రారంభంలో ద్రవ్యోల్బణం 4 శాతం లేదా అంతకంటే తక్కువగా ఉంటాయని సంజయ్ మల్హోత్రా తెలిపారు . విలువైన లోహాల ధరల పెరుగుదల వల్ల ద్రవ్యోల్బణంలో కొంత భాగం పెరుగుతోందని అంచనా వేశారు. ద్రవ్యోల్బణం అనేక సంవత్సరాల కనిష్ట స్థాయికి పడిపోయిందని, ఆర్థిక వృద్ధి ఆశ్చర్యకరంగా పెరగడంతో ఈ నిర్ణయం నిర్ణయం తీసుకున్నామన్నారు. ద్రవ్యోల్బణాన్ని లక్ష్యంలో ఉంచుతూ రుణ పరిస్థితులు మద్దతుగా ఉండేలా చూసుకోవడం తమ లక్ష్యమన్నారు.ఈఎంఐలు కట్టేవారికి లాభంరెపో రేటు ప్రభావం బ్యాంకుల నుంచి తీసుకునే లోన్లపై ప్రభావితం చూపుతుంది. రెపో రేటు తగ్గింపు వల్ల ఈఎంఐలపై చెల్లించే వడ్డీ అనేది తగ్గుతుంది. దీని వల్ల మీరు చెల్లించాల్సిన ఈఎంఐ తగ్గుతుంది. ఇక రెపో రేటును తగ్గించినప్పుడు బ్యాంకులు కూడా వివిధ రుణాలపై వడ్డీ రేటును తగ్గించాల్సి ఉంటుది. దీని వల్ల కొత్తగా లోన్ తీసుకునేవారికి కూడా వడ్డీ రేట్లు తగ్గుతాయి. ఏ విధంగా చూసుకున్న ఇది ప్రజలకు శుభవార్తగా చెప్పవచ్చు

# రూ.కోటి సంపాదించాలని అనుకుంటున్నాం



డబ్బు సంపాదించాలనే కల, కోరిక ఎవరికుండదు చెప్పండి. కానీ, సరైన సమయంలో సరైన మార్గంలో పెట్టుబడి పెడితే.. ఆ తర్వాత డబ్బే డబ్బుని సంపాదిస్తుంది. ప్రస్తుత కాలంలో మంచి రాబడి ఇ?చ్చే పెట్టుబడి పథకం గురించి మాట్లాడుకుంటే.. మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడం ఉత్తమ మార్గం. ముఖ్యంగా %యాక్షా% (సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్) దీనిని ఆర్థిక నిపుణులు దీర్ఘకాలికంగా పెద్ద మూలధనాన్ని నిర్మించడానికి ఉత్తమ మార్గంగా భావిస్తారు. %యాక్షా% ప్రత్యేకత ఏమిటంటే మీరు ప్రతి నెలా ఒక స్థిర మొత్తాన్ని పెట్టుబడి పెడతారు, ఇది రూపాయి ఖర్చు సగటు నుండి ప్రయోజనం పొందుతుంది. దీర్ఘకాలిక రాబడిని మెరుగుపరుస్తుంది.ఇప్పుడు మీ లక్ష్యం రాబోయే 10 సంవత్సరాలలో రూ.1 కోటి మూలధనాన్ని నిర్మించడం అయితే, మీరు నెలవారీ %యాక్షా%లో ఎంత పెట్టుబడి పెట్టాలో తెలుసుకోవడం ముఖ్యం. ఈ మొత్తం మీ మ్యూచువల్ ఫండ్ వార్షిక రాబడిపై ఆధారపడి ఉంటుంది. రాబడి ఎంత ఎక్కువగా ఉంటే, నెలవారీ %యాక్షా% మొత్తం అంత తక్కువగా ఉంటుంది.మీ పెట్టుబడి 9 శాతం, 13 శాతం మధ్య వార్షిక రాబడిని ఇస్తే, %యాక్షా% మొత్తం మారుతుంది. 9 శాతం రాబడితో మీరు నెలకు సుమారు రూ.51,676 పెట్టుబడి పెట్టాలి, ఫలితంగా 10 సంవత్సరాలలో సుమారు రూ.62 లక్షల మొత్తం పెట్టుబడి పెట్టవచ్చు, మీ లక్ష్యాన్ని సాధించవచ్చు. 10 శాతం రాబడితో నెలవారీ %యాక్షా% ద్వారా రూ.48,817తో అదే లక్ష్యాన్ని సాధించవచ్చు. ఫలితంగా మొత్తం రూ.58.58 లక్షల పెట్టుబడి వస్తుంది.మీ మ్యూచువల్ ఫండ్స్ 11 శాతం వార్షిక రాబడిని ఇస్తే, మీ %యాక్షా% మొత్తం రూ.46,083కి తగ్గుతుంది. ఫలితంగా 10 సంవత్సరాలలో మొత్తం రూ.55.30 లక్షల పెట్టుబడి వస్తుంది. అదేవిధంగా 12 శాతం రాబడితో మీరు నెలకు రూ.43,471 పెట్టుబడి పెట్టాలి, ఫలితంగా మొత్తం రూ.52.17 లక్షల పెట్టుబడి వస్తుంది. ఉత్తమ సందర్భంలో మీరు 13 శాతం రాబడిని సంపాదిస్తే, మీరు కేవలం రూ.42,320 నెలవారీ %యాక్షా%తో 10 సంవత్సరాలలో రూ.కోటి కార్పస్‌ను నిర్మించుకోవచ్చు.

# అవతార్-3లో వారణాసి స్పెషల్ వీడియో

'వారణాసి' సినిమాను దర్శకధీరుడు రాజమౌళి భారీ స్థాయిలో తెరకెక్కించనున్న విషయం తెలిసిందే. వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందని తెలిసినప్పటినుంచే ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి ఏర్పడింది. తాజాగా దీనికి సంబంధించిన ఓ ఆసక్తికర విషయం హాలీవుడ్‌లోనూ వైరల్ అవుతోంది. అవతార్ 3 సినిమాలోను 'వారణాసి' సర్‌ప్రైజ్ ఉండనున్నట్లు హాలీవుడ్ మీడియా పేర్కొంది. దీంతో ఈ న్యూస్ సోషల్ మీడియాలో షేర్ అవుతోంది.'అవతార్' డైరెక్టర్ జేమ్స్ కామెరూన్ అంటే రాజమౌళికి ఎంత అభిమానమో తెలిసిన విషయమే. సందర్భం వచ్చినప్పుడల్లా జక్కన్న ఆయన గురించి చెబుతూనే ఉంటారు. ఇప్పుడు జేమ్స్ కామెరూన్ దర్శకత్వం వహించిన 'అవతార్ 3' సినిమాలో రాజమౌళి 'వారణాసి' సర్‌ప్రైజ్ ప్లాన్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. డిసెంబర్ 19న 'అవతార్ 3' ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాలోనే 'వారణాసి'కి సంబంధించిన ప్రత్యేక వీడియోను ప్రదర్శించే ఆలోచన చేస్తున్నట్లు హాలీవుడ్ మీడియా పేర్కొంది. ప్రస్తుతం 'వారణాసి' సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇందులో మహేశ్ రుద్ర పాత్రలో నటిస్తున్నారు. విలన్ పాత్ర కుంభగా పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించనున్నారు. ప్రియాంకా చోప్రా.. మందాకినిగా సందడి చేయనున్నారు. ఇప్పటికే విడుదలైన వీరి లుక్స్‌కూ విశేష స్పందన దక్కింది.



# సైక్ సిద్దార్థ నుంచి సాంగ్ విడుదల




శ్రీనందు హీరోగా నటిస్తూ.. స్వయంగా నిర్మిస్తోన్న చిత్రం 'సైక్ సిద్దార్థ' వరుణ్ రెడ్డి దర్శకత్వంలో రూపొందుతోంది. యామిని భాస్కర్ కథానాయిక. డిసెంబర్ 12న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఇందులోని లవ్‌సాంగ్‌ను విడుదల చేశారు. 'ధుమ్ తకుమ్..' అంటూ సాగే ఈ పాటకు కాశర్ల శ్యామ్ లిరిక్స్ రాయగా.. జెస్సీ గిఫ్ట్ ఆలపించారు.

# ఆర్థిక లావాదేవీలపై అనవసర వార్తల తగదు

### త్వరలోనే అఖండ-2 విడుదల ఉంటుదన్న దగ్గుబాటి



నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో భారీ అంచనాల మధ్య రూపొందిన తాజా చిత్రం 'అఖండ 2' విడుదల వాయిదా పడటం టాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. వాస్తవానికి ఈ చిత్రం డిసెంబర్ 5న విడుదల కావాల్సి ఉండగా.. కొన్ని ఆర్థికపరమైన ఇబ్బందుల కారణంగా వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈ వివాదంపై తాజాగా టాలీవుడ్ అగ్ర నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ అయిన సురేష్ బాబు స్పందించారు. 'అఖండ 2' వాయిదాకు గల అసలు కారణాలను బయటపెట్టకుండా అనవసరపు ఊహాగానాలకు తెరదించారు. సైక్ సిద్దార్థ సినిమా కార్యక్రమంలో పాల్గొన్న సురేష్ బాబు 'అఖండ 2' ఇష్యూ గురించి ప్రస్తావిస్తూ.. నేను కూడా ఆ సమస్య గురించి మాట్లాడాటానికే వెళ్లాను. త్వరలోనే 'అఖండ 2' సమస్య పరిష్కారమవుతుంది. అఖండ 2 కి సంబంధించి అన్నీ ఆర్థికపరమైన ఇబ్బందులే అవి బయటకు వెల్లడించకూడదు అని అన్నారు. అలాగే సినిమాకు సంబంధించిన ఆర్థిక వ్యవహారాల గురించి ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు రాస్తున్నారు. ఇది దురదృష్టకరం. ప్రతిఒక్కరూ 'అఖండ 2' రిలీజ్ కాకపోవడానికి ఏవేవో కారణాలు చెబుతున్నారు. అన్ని కోట్లు చెల్లించాలట అని రాస్తున్నారు. అవి అన్నీ అనవసరపు ప్రస్తావనలు అని సురేష్ బాబు స్పష్టం చేశారు. ఆడియన్స్ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా అని ఎదురు చూస్తున్నారు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారమై సినిమా విడుదలవుతుంది. అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# పుష్ప-2 విడుదలకు ఏడాది

### ఎమోషనల్ పోస్ట్ చేసిన అల్లు అర్జున్ -విమల్ థియేటర్‌లో పుష్ప-2 టిక్కెట్ల రగడ

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప: ది రూల్' గతేడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బ్లాక్ బస్టర్‌ను అందుకోవడమే కాకుండా రూ.1800 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం విడుదలై నేటికి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మూవీని గుర్తుచేసుకుంటూ అల్లు అర్జున్ సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 'పుష్ప' ఫ్రాంచైజీ తన జీవితంలో ఒక మరువలేని ప్రయాణంగా మిగిలిందని అల్లు అర్జున్ పేర్కొన్నారు.'పుష్ప' మా జీవితంలో ఐదేళ్ల పాటు సాగిన మరువలేని ప్రయాణంగా నిలిచింది. ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి లభించిన అపారమైన ప్రేమ, శక్తి, మా కళను మరింత లోతుగా అధ్యయనం చేయడానికి అవసరమైన ధైర్యాన్ని అందించింది. ఈ చిత్రాన్ని ఒక అద్భుతంగా మార్చినందుకు ఈ దేశంలోని ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్కరికీ మేము ఎల్లప్పుడూ కృతజ్ఞులమై ఉంటాము. నా కళాకారులందరితో, సాంకేతిక నిపుణులతో, మొత్తం యూనిట్‌తో, నిర్మాతలు, పంపిణీదారులు మరియు ముఖ్యంగా మా కెప్టెన్ సుకుమార్ గారితో కలిసి ఈ ప్రయాణంలో నడవడం నాకు దక్కిన గొప్ప గౌరవం. ఈ ప్రయాణంలో భాగమైన మీ ప్రతి ఒక్కరికీ నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మరోసారి, హృదయం నిండా కృతజ్ఞతతో ధన్యవాదాలు అంటూ అల్లు అర్జున్ రాసుకోచ్చాడు. ఇదిలావుంటే బాలానగర్ విమల్ థియేటర్‌లో పుష్ప 2 టికెట్ల రగడ కొనసాగింది. పుష్ప 2 రిలీజ్‌కు ఏడాది పూర్తయిన సందర్భంగా విమల్ థియేటర్‌లో పుష్ప 2 సినిమా వేశారు. ఈ నేపథ్యంలో పలువురు అభిమానులకు టికెట్స్ అందలేదు దీంతో ఫ్యాన్స్ ఆగ్రహానికి గురయ్యారు. టికెట్స్ లేకపోవడంతో ఆగ్రహంతో రెండు వర్గాలకు చెందిన ఫ్యాన్స్ పొట్టుపొట్టు కొట్టుకున్నారు. ఈ ఘర్షణకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# తేరే ఇష్క్ మే తెలుగు ట్రైలర్ విడుదల



కోలీవుడ్ స్టార్ ధనుష్, బాలీవుడ్ హీరోయిన్ కృతి సనన్ జంటగా నటించిన రొమాంటిక్ డ్రామా 'తేరే ఇష్క్ మే'. ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అందుకుంది. అయితే ఇదే సినిమాను తెలుగులో అమరకావ్యం పేరుతో విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా మూవీ నుంచి తెలుగు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ సినిమాకు ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వం వహించగా.. ఏఆర్ రెహమాన్ సంగీతం అందించారు. ఆనంద్ ఎల్ రాయ్, ధనుష్ కాంబినేషన్‌లో 'రాంఝణా', 'అత్రంగి రే' తర్వాత మూడో చిత్రంగా ఈ సినిమా తెరకెక్కింది.

# ప్రతీ ఏటా జపాన్‌కు వస్తా...

### అభిమానులకు ప్రభాస్ హామీ



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ జపాన్‌లో సందడి చేశారు. ఎస్ఎస్ రాజమౌళి అద్భుత సృష్టి 'బాహుబలి' రెండు భాగాలను కలిపి 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో అక్కడ ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ నెల 12న ఈ సినిమా జపాన్‌లో విడుదల కానున్న నేపథ్యంలో ఈ స్పెషల్ స్క్రీనింగ్ కోసం ఆ దేశానికి వెళ్లిన ప్రభాస్, అక్కడి అభిమానులతో ప్రత్యేకంగా ముచ్చటించారు. తన వినయంతో, ఆప్యాయతతో అందరి మనసులు గెలుచుకున్నారు.

ఈ సందర్భంగా అభిమానులను ఉద్దేశించి ప్రభాస్ మాట్లాడారు. "మీ ప్రేమకు ధన్యవాదాలు. బాహుబలి తర్వాత రాజమౌళి, శోభు, లక్ష్మి అందరూ మీ గురించి చాలా గొప్పగా చెప్పారు. మీరు చాలా మంచి అభిమానులని, ఎమోషనల్ పీపుల్ అని అనేవారు. గడిచిన 10 ఏళ్లుగా జపాన్ గురించి వింటూనే ఉన్నాను. ఎట్టకేలకు మిమ్మల్ని చూశాను. థ్యాంక్యూ" అని అన్నారు.

"జపాన్‌కు వచ్చి మిమ్మల్ని వ్యక్తిగతంగా కలవాలనేది నా కల. అది ఇప్పుడు నెరవేరింది. లక్ష్మి గారిలాగే నేను కూడా ప్రతీ ఏటా ఇక్కడికి వచ్చి మిమ్మల్ని కలుస్తానని ఆశిస్తున్నాను" అని అభిమానులతో డార్లింగ్ అన్నారు. 'బాహుబలి: ది బిగినింగ్', 'బాహుబలి 2: ది కన్‌క్లూజన్' చిత్రాలను కలిపి ఒకే భాగంగా ఈ స్పెషల్ ఎడిషన్‌ను రూపొందించారు. ప్రభాస్ రాకతో భారతీయ సినిమాకు, జపాన్ ప్రేక్షకులకు మధ్య బంధం మరింత బలపడింది.

# చిన్నప్పుడు దేవుడితో గొడవపడేదాన్నని

### - భాగ్యశ్రీ

యంగ్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే తన వ్యక్తిగత విశ్వాసాలు, దైవచింతనకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన విషయాన్ని అభిమానులతో పంచుకున్నారు. చిన్నతనంలో తనకు ఏదైనా కష్టం వస్తే దేవుడినే తన తండ్రిగా భావించి ఆయనతో పోట్లాడేదాన్నని, కానీ ఇప్పుడు ఆ దేవుడి నిర్ణయాలనే పూర్తిగా విశ్వసిస్తున్నానని తెలిపారు. శుక్రవారం నాడు ఓ ఆలయంలో ప్రశాంతంగా ఉన్న వీడియోను తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో పోస్ట్ చేస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు."నాకు గుర్తుంది.. చిన్నప్పుడు జీవితంలో ఎలాంటి కష్టం వచ్చినా నేను చేసే మొదటి పని దేవుడితో గొడవపడటమే. ఆయనే నా తండ్రి అన్నట్లు ప్రతీసారి ప్రశ్నించేదాన్ని. కానీ ఇప్పుడు నేను ఓ దశకు చేరుకున్నాను. నాకేది మంచిదో ఆయనకు కచ్చితంగా తెలుసని ఇప్పుడు నేను నమ్ముతున్నాను" అని తన పోస్టులో ఆమె రాసుకొచ్చారు. ప్రస్తుతం ఆమె కెరీర్ పరంగా మంచి విజయాలు అందుకుంటున్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.ఇటీవల భాగ్యశ్రీ నటించిన 'కాంత', 'ఆంధ్రా కింగ్ తాలూకా' చిత్రాల్లో ఆమె నటనకు విమర్శకుల నుంచి, ప్రేక్షకుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో వచ్చిన పీరియడ్ డ్రామా 'కాంత'లో ఆమె పోషించిన కుమారి పాత్రకు విశేషమైన స్పందన లభించింది. ఈ సినిమా విజయంపై ఆమె మాట్లాడుతూ, కష్టపడితే కచ్చితంగా మంచి ఫలితాలు వస్తాయని తాను నమ్ముతున్నట్లు తెలిపారు.నటుడు రానా దగ్గుబాటిని తన గురువుగా అభివర్ణిస్తూ, "మొదటి రోజు నుంచి నాకు మద్దతుగా నిలిచిన రానాకు ధన్యవాదాలు. మీరు నిజమైన స్నేహితుడు, మంచి వ్యక్తి. ఈ ప్రయాణంలో మీరు నా గురువుగా ఉండటం నా అదృష్టం. మీ మార్గదర్శకత్వం లేకపోతే నేను ఇది చేయగలిగేదాన్ని కాదు" అని తెలిపారు.




Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com